


**"పురాణము - అవగాహన "**

**కలియుగంలో పురాణ శ్రవణం కంటే మించిన ధర్మము, పుణ్యము లేవని వ్యాసభగవానుడు చెప్పాడు. కనీసం రోజులో కొంత సమయం అయినా తప్పక పురాణములు విందాం, తెలుసుకుందాం! భగవంతునుకి దగ్గర అవుదాం! వాల్మీకి నారదుని ప్రశ్నించడం వల్ల రామాయణాన్ని, పరీక్షిత్తు శుకుడ్ని ప్రశ్నించడం వల్ల భాగవతాన్ని పొందాము. ఈ ప్రశ్నలవల్ల ఎవరైనా స్ఫూర్తి చెందుతారన్న సదుద్దేశ్యముతో పురాణము - అవగాహన అనే కార్యక్రమం ప్రణవ పీఠము నిర్వహిస్తున్నది.**

1. మహా భారతము వ్యాసభగవానుడు చెబుతుండగా గణపతి ఎన్ని రోజులలో పూర్తిచేశారు?

18 రోజులు

2. మహా భారతము గణపతి ఏ నదీతీరాన వ్రాశారు? ఆ ప్రాంతం పేరు ఏమిటి?

సరస్వతీ నది, మానా

3. పాండవులు నారద మహర్షి సలహా మేరకు రాజసూయ యాగం చేశారు. ఆ యాగ పరిసమాప్తి అయ్యాక భీష్ముని కోరిక మేరకు శ్రీకృష్ణునికి అగ్రపూజ చేశారు. మరి రెండవ అగ్రపూజ ఎవరికి చేశారు?

శ్రీ ఆంజనేయ స్వామికి (పరాశర సంహిత)

4. వశిష్టుని శాపము చేత అష్టవసువులు గంగామాత, శంతనమహారాజులకు భూలోకంలో జన్మించారు. అందులో భీష్మునిగా జన్మించిన వసువు పేరు ఏమిటి?

ప్రభాసుడు (మహాభారతం)

5. అర్జునుడికి గాండీవము ను ఎవరు ఇచ్చారు? ఎప్పుడు?

అగ్ని దేవుడు, ఖాండవ వనదహనం.

6. పరమ ధర్మాత్ములు భీష్మ, ద్రోణులు. భీష్ముడు ఎవరు కురు సింహాసనం అధిరోహిస్తే వారికి రక్షగా ఉంటానని ప్రతిజ్ఞ చేసాడు. అందువల్ల పాండవులతో కలవలేదు. మరి ద్రోణునుకి పాండవులు అన్నా ముఖ్యంగా అర్జునుడన్నా ఎంతో ప్రీతి. మరి యుద్ధంలో పాండవులతో ఎందుకు కలవలేదు?

ద్రుపదుడు పాండవుల పక్షం ఉండడం వల్ల

7. శివ పూజకు రెండు రకాల పూలు తప్పితే ఏవైనా సమర్పించవచ్చు అని శివపురాణం చెబుతుంది. ఆ రెండు పూల పేర్లు ఏమిటి?

చంపకం( సంపెంగ), కేతకం( మొగలి)

8. ఆ రెండు పుష్పాలని ఎవరు శపించారు?

చంపకం- సంపెంగ పువ్వుని నారద మహర్షి

కేతకము- మొగలి పువ్వుని శివుడు

9. శివునికి సంపెంగ, మొగలి పువ్వులు పనికి రావని ఎందుకు శపించారు?

మొగలి పువ్వు - అసత్యం పలకడం వల్ల సంపంగి పువ్వు- అహంకారం, గర్వం ఉండడం వల్ల( ఆ పువ్వు వల్ల శివునికే సుగంధం వస్తుందని నారదుని దగ్గర పలకడం వల్ల ఆ శాపం పొందింది). అంటే మహాత్ములకు దగ్గర అయి వారికి సేవ చేసేప్పుడు ఏ మాత్రం గర్వ పడకుండా మరింత జాగ్రత్తగా ఉండాలని సంపెంగ పువ్వు ద్వారా తెలుస్తుంది.

10. ఆ రెండు పువ్వులు తమ తప్పు తెలుసుకొని శివుడిని భక్తితో ప్రార్థించాయి. అత్యంత కరుణామయుడైన శివుడు జాలిపడి ఆ రెండు పుష్పాలకు ఇచ్చిన వరం ఏమిటి?

ప్రత్యక్షముగా శివలింగానికి కాకుండా శివలింగం ఉన్న పీఠానికి లేదా ప్రభావళికి అలంకరిస్తే మరింత పుణ్యం అని శివుడు వరం ఇచ్చాడు

11. సంజీవని ఔషధాలకోసం హనుమంతుడు హిమాలయ పర్వత శ్రేణిలో ఉన్న ఒక పర్వతాన్ని తీసుకొచ్చాడు. ఆ పర్వతం పేరు ఏమిటి?

ద్రోణ పర్వతం

12. నందీశ్వరుని తండ్రి పేరు ఏమిటీ?

శిలాదుడు

13. శనైశ్చర స్వామికి ఎదురుగా నిలబడి నమస్కరించరాదని ఎవరు శపించారు?

జ్యేష్ఠా దేవి

14. సూర్యభగవానునికి సంజ్ఞ దేవి,ఛాయా దేవి అని ఇద్దరు భార్యలు. వారికి కలిగిన సంతానం ఎంతమంది? వారి పేర్లు?

సూర్య సంతానమును స్మరిస్తే ఆరోగ్యం బాగుంటుందని శాస్త్ర వచనము.

వైవస్వతుడు, యమధర్మరాజు, యమున, సావర్ణి, తపతి,శనైశ్చరుడు, అశ్వినీ దేవతలు, రేవంతుడు

15. శాస్త్రప్రకారం పుట్టిన రోజు జరుపుకోవడానికి తిథి ముఖ్యమా లేక నక్షత్రము ముఖ్యమా?

తిథి ప్రకారం చేసుకోవాలని బృహస్పతి స్మృతి. అందుకే దేవతలు పుట్టిన తిథి ప్రకారం పండగలు జరుపుతాము. కానీ కొన్ని సంప్రదాయాల వారు వారి ఆచారం ప్రకారం నక్షత్రం ప్రకారం చేస్తారు.

16. సప్త చిరంజీవులని నిత్యం స్మరిస్తే అపమృత్యువు ఉండదని, తప్పక వారిని పుట్టిన రోజు తలచుకోవాలంటారు? వారు ఎవరు?

అశ్వత్థామ, బలిర్వ్యాసో హనుమాంశ్చ

విభీషణ! కృప: పరుశురామశ్చ సప్తైతే చిరంజీవిన:

సప్తైతాన్ సంస్మరాన్నిత్యం మార్కండేయ యథాష్టమం

జీవేద్వర్ష శతం ప్రాజ్ఞ: అపమృత్యు వివర్జితం:

17. ఉపనయనం అయిన వామన మూర్తికి మొదట భిక్ష ఎవరు పెట్టారు? భిక్షాపాత్రను ఎవరు ఇచ్చారు?

జగన్మాత పార్వతి

కుబేరుడు

18. వామనునికి త్రివిక్రముడు అని ఎందుకు పేరు వచ్చింది.?

3 అడుగులతో భూ, స్వర్గ, పాతాళలోకములను జయించాడని ఒక అర్థము.

19. అంజనా దేవి తల్లితండ్రులు ఎవరు?

అహల్యా మాత, గౌతమ మహర్షి

20. అంజనా దేవి ఎక్కడ తపస్సు చేయగా హనుమంతుడు జన్మించాడు?.

వెంకటాచల పర్వత శ్రేణి లోని అంజనాద్రి లో అంజనా దేవి తపస్సు చేయగా హనుమంతుడు జన్మించాడు

21. శ్రీరామలక్ష్మణులు ఎవరి ఆశ్రమంలో భక్త శబరికి దర్శనమిచ్చారు?

శ్రీ రామలక్ష్మణులు మతంగమహాఋషి ఆశ్రమంలో భక్తశబరికి దర్శనమిచ్చారు .

22. ఈ క్రింద ఉన్న దేవతా మూర్తులలో ఎవరికి 3 నేత్రాలు ఉంటాయి?

అ)శివుడు ఆ)పార్వతి ఇ)ఆంజనేయస్వామి ఈ) నరసింహ స్వామి.

పైన ఇచ్చిన అన్ని దేవతా మూర్తులకి 3 నేత్రాలు ఉంటాయి

23. దుర్యోధనుడు ధర్మరాజును సరదాగా జూదంకు ఆహ్వానించాడు. మనుస్మృతి ప్రకారం తనతో సమానమైన రాజు జూదానికి లేదా యుద్ధానికి పిలిస్తే వెళ్ళాలి. ఇది తెలిసిన ధర్మరాజు జూదానికి వెళ్లి శకుని వేసిన పాచికలతో ఓడడం జరిగింది. శకుని చెప్పినట్లు ఆ పాచికలు ఎందుకు విన్నాయి?

శకుని అఘోర తంత్ర విద్యలలో నైపుణ్యం పొందడం ద్వారా కొన్ని దుష్టశక్తులను పొందాడు,ఆ దుష్ట శక్తుల సహాయంతో పాచికలు తను చెప్పినట్లు విన్నాయి.

24. సత్య హరిశ్చంద్ర మహారాజు భూలోకములో ఉన్న రాజ్యాలను అన్నింటినీ జయించి ఏ రాజ్యాన్ని రాజధానిగా చేసి పాలించాడు?

అయోధ్య

25. కుబేరుని తండ్రి పేరు ఏమిటి?

విశ్రవసుడు

26.జనక మహారాజు కుల పురోహితుడు మరియు సీతారాముల కళ్యాణం ఎవరు జరిపించారు?

శతానందుడు( గౌతమ మహర్షి, అహల్యా మాత పుత్రుడు )

27. శ్రీ మహావిష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రుడైన గరుత్మంతుడి కోరిక మేరకు వచ్చిన పురాణం " గరుడ పురాణం ", ఇందులో 19000 శ్లోకాలు రెండు ఖాండములుగా ఉంటాయి. మరణించిన వారి ఇంటిలో వైదికకార్యములో భాగములో గరుడ పురాణంలోని ఏ ఖాండమును తప్పక పారాయణం జరపాలి అని శాస్త్రము?

ప్రేత ఖాండము ను పారాయణము చేస్తే, వారికి సద్గతులు కలుగుతాయి అని శాస్త్రము

28. భూలోకం లో ఉన్న వారికి పగలు,రాత్రి కలిస్తే ఒక రోజు అంటారు, దేవతలకు ఉత్తరాయణం దక్షిణాయణం కలిపితే ఒక రోజు(అంటే ఒక సంవత్సరం). మరి పితృదేవతలకు ఒక రోజు అంటే ?

పితృ దేవతలకు శుక్ల పక్షము, కృష్ణ పక్షము కలిస్తే ఒక రోజు (30 రోజులు)

29. పూర్వం ఒక ప్రజాపతి పితృ దేవతలను ప్రసన్నం చేసుకోడానికి ఒక స్తోత్రం తో వారిని స్తుతించాడు. ప్రసున్నులైన పితృదేవతలు ఎవరైతే ఈ స్తోత్రం నిత్యం లేదా పర్వదినాలలో మరియు తప్పక శ్రాద్ధ సమయంలో పఠిస్తే వారి వంశంకు పితృదోషాలు తొలగుతాయి అని వరం ఇచ్చారు. ఈ పితృదేవతా స్తుతి ని రచించిన ప్రజాపతి ఎవరు?

( మార్కండేయ పురాణము) రుచి

30. దేవ కార్యాలకు, పండుగలకు సూర్యోదయం లో ఉన్న తిథి ముఖ్యము అంటారు. మరి పితృ కార్యాలకు ఏ సమయమును పరిగణనలోకి తీసుకోవాలని శాస్త్రం ?

మధ్యాహ్నం 12 గం|| ఉన్న తిథి ముఖ్యము

31. దర్భ అడుగున బ్రహ్మ, మధ్య నారాయణుడు, తుది యందు శివుడు ఉందురు. ఇంత పవిత్రత దర్భకు ఎందుకు వచ్చింది? దర్భ ఎలా ఉత్పన్నమైనది?

శ్రీమహావిష్ణువు రోమముల నుండి దర్భ ఉత్పన్నమైనది. అందుకే దర్భకు అంత పవిత్రత.

32.పితృకార్యాలు జరిగే ప్రదేశంలో నువ్వులను చల్లితే అక్కడికి దైత్యులు, దానవులు, అసురులు రారని శాస్త్రం. అంత పవిత్రత కలిగిన నువ్వులు ఎక్కడ నుండి ఉత్పన్నమైనవి?

శ్రీ మహావిష్ణువు యొక్క స్వేధ జలం నుండి నువ్వులు ఉత్పన్నమైనవి.

33. మరణం ఆసన్నమైన వారికి దుర్గతి కలగకుండా హరిసన్నిధానమునకు తీసుకెళ్లడానికి ముఖ్యంగా ఏవి తోడ్పడుతాయని శాస్త్రం??

తులసి, హరి నామము, గురుభక్తి

34. మరణం ఆసన్నమైనవారి ఎదుట ఏదానం ఇస్తే వారికి స్వర్గపు వాకిలి తెరవబడును?

గంగాజలంతో ఉన్న పాత్ర, గొడుగుచెప్పుల జంట, సాలగ్రామముతో కూడిన స్వయం పాకము.

35. ముఖ్యముగా ఏ కూరగాయలు మరియు పదార్థాలు శ్రాద్ధ భోజనానికి నిషిద్ధము?

దోసకాయ, ఆనపకాయ, అలసంది, ఉల్లి, వెల్లుల్లి, ఇంగువ మొ

36. మరణించిన వారికి ప్రతి సం॥ శ్రాద్ధము తప్పక నిర్వహించాలి. ఆ శ్రాద్ధము పెట్టునప్పుడు ఎవరు ఉంటే ఆ శ్రాద్ధం ఎక్కువ ఫలితాన్ని ఇస్తుందని, పితృదేవతలు సంతోషిస్తారని శాస్త్రం?

కూతురి కొడుకు

37. శ్రాద్ధ భోజనానికి వేటితో వండితే పితృదేవతలు మరింత సంతోషిస్తారు.

పితృదేవతలకి ఆవ పిండి తో చేసిన వంటలు, నువ్వులు తో వంటలు, గోధుమలతో చేసిన అప్పాలు, పెసర, మినప పప్పు తో వంటలు వండడం లేదా ఇవి దానాలు చేయడం వల్ల పితృదేవతలు తృప్తి పడతారు.

38. పితృ కార్యక్రమాలు జరిగే చోట ఏవి అస్సలు ఉండకూడదని శాస్త్రము?

కోడి,పంది, కుక్క, రజస్వల, నపుంసకుడు, మైల ఉన్నవారు లేదా నాస్తికులు, శ్రాద్ధం పెట్టే సమయం రాకూడదు. ఒక

వేళ వారు వస్తే పితృదేవతలు ఆగ్రహిస్తారు.

39. ఎన్ని దేవతా పూజలు చేసినా లేదా కోరికల కోసం దీక్షలు వహించినా లేదా దేవతా ప్రీత్యర్థం హోమము, అభిషేకాలు చేసినా కొందరి ఇంటిలో అశాంతి పిల్లల వల్ల అభద్రత ఎందుకు వస్తుంటాయి?

ఆ ఇంటిలో పితృ దేవతా ఆరాధన సరిగ్గా జరగక పోవడం వల్ల

40. పితృదేవతలకు తద్దినం లేదా శ్రాద్ధము పెట్టడం వంటివి చేయడం ద్వారా వారు అనుగ్రహిస్తారు. ఎప్పుడైనా శ్రాద్ధం పెట్టే ఇంటిలో మైల రావడం లేదా ఇంటి గృహిణి ఇంటిలో రాకుండడం వంటి అనివార్య కారణము చేత చేయాల్సిన తిథి లో తద్దినం పెట్టకపోతే ఎప్పుడు పెట్టాలి?

తరవాతి నెలలో వచ్చే అదే తిథి నాడు తప్పక పెట్టాలి

41. పితృ కార్యాలలో వేటితో చేసిన పాత్రలను, పళ్ళాలను, వస్తువులను వాడినా లేదా దానం చేసినా మంచిదని శాస్త్రం?

వెండి తో చేసిన పాత్రలను వాడడం, దానం చేయడం మంచిది.

42. పితృకార్యాలను ఎంతో భక్తితో, శ్రద్ధతో చేస్తారు. ఈ కార్యక్రమం చేసేప్పుడు కొన్ని పనులు అస్సలు చేయరాదు. అవి ఏమిటి?

ఆ పూట కోపం అస్సలు పనికి రాదు. కార్యక్రమం చేసే బ్రహ్మ గారిని విసుక్కోవడం లేదా త్వరగా ముగించమని చెప్పడం చేయరాదు. ఆ పూట కోపం అస్సలు పనికి రాదు.

43.మరణించిన వారి అస్థికలు, చితా భస్మము నదులలో మరియు ముఖ్యంగా కాశీ లో కలపడం వల్ల వారికి స్వర్గం ప్రాప్తిస్తుందని ధర్మ శాస్త్రము. అయితే వాటిని ఎన్ని భాగాలుగా చేయాలి? ఎక్కడ కలపాలి?

ముఖ్యంగా అస్థికలను 3 భాగాలుగా చేయాలి .

మొదటి భాగాన్ని 11 రోజులలో మనకు దగ్గర ఉన్న నదిలో కలపాలి. రెండవ భాగాన్ని కాశీ గంగలో కలపాలి. మూడవ భాగాన్ని ప్రయాగలో సంగమం లో కలపాలి. ఇలా చేస్తే మరణించిన వారికి గురు రుణం,

దేవ రుణం,పితృ రుణం తీరి వారికి స్వర్గం ప్రాప్తిస్తుందని శాస్త్రం.

44. శ్రాద్ధం ఎప్పుడు ఎప్పుడు పెట్టచ్చు?

శ్రాద్ధం అంటే కేవలం సం॥ కి ఒకసారి వచ్చే సంవత్సరికాలు మాత్రమే కాదు. ఈ క్రింది సందర్భాల్లో పితృ తర్పణాలు విడిచినా శ్రాద్ధం గా చెప్పబడుతుంది. గ్రహణం విడిచిన తర్వాత, ప్రతి నెలలో వచ్చు సంక్రమణ, వ్యతీపాత యోగం, జన్మ నక్షత్రము నాడు, మొదటి సారి ఏదైనా క్షేత్ర దర్శనం చేసుకొన్నప్పుడు, పీడ కలలు వచ్చినప్పుడు లేదా గ్రహాల అనుగ్రహం లేనప్పుడు మొ॥ సందర్భాల్లో చనిపోయిన తల్లిదండ్రులని తలచుకొని తర్పణాలు ఇవ్వడం కూడా శ్రాద్ధం గా చెప్పబడుతుంది.

45.పితృకార్యాలు చేసేప్పుడు ముఖ్యంగా వేటిని స్వీకరించరాదు?

మజ్జిగ, రాగి జావ

46.పితృదేవలను ఉద్దేశించి బ్రాహ్మణులకు స్వయంపాకం(కూరగాయలు, వంట సామగ్రి మొ॥) దానము చేస్తారు.

స్వయంపాకానికి ఏవి ఇవ్వరాదు?

వంకాయ, కాకరకాయ, ఉల్లి, వెల్లుల్లి, ఆనపకాయ, అలసందలు, దోసకాయ మొ॥ ఇవ్వరాదు

ఏవి ఇవ్వచ్చు

కందగడ్డ, చామగడ్డ, తోటకూర, బెల్లం,చింతపండు, ఎండుమిరప, ఆవాలు, ఆవు నెయ్యి, గుమ్మడికాయ, అరటికాయ, పాలు, పెరుగు, నల్ల మినప పప్పు, పెసరపప్పు, అల్లం మొ॥

47. పితృ కార్యాలకు ముగ్గురు లేదా ఇద్దరు భోక్తలను ఆహ్వానించాలి. ఇద్దరు భోక్తలుగా ఉన్నప్పుడు ఏ దేవతలు భోక్తల స్థానములో కూర్చుని భోజనం చేస్తారు?

ఒకరు విశ్వే దేవతల స్థానంలో, ఇంకొకరు పితృదేవతల స్థానంలో కూర్చుని భోజనం చేస్తారు. అందుకే భోక్తలను చాలా జాగ్రత్తగా గౌరవించాలి. వారిని విసుక్కోవడం వంటివి చేయరాదు

48. సూర్యోదయానికి ముందే ప్రతి ఇంటి గడప ముందు రంగవల్లీ(ముగ్గు) ఉంటే ఆ ఇంటికి లక్ష్మీ అనుగ్రహం ఉంటుందని మరియు ముగ్గు వేయడం ద్వారా దేవతలని ఇంటికి ఆహ్వానించినట్లు అని పెద్దల మాట. మరి కొన్ని ప్రత్యేక దినములలో ఇంటి ముందు ముగ్గు వేయకూడదు అంటారు. ఎప్పుడు?

పితృదేవతలను ఆహ్వానించే రోజు అనగా శ్రాద్ధ కర్మలు నిర్వహించే రోజు మాత్రం ఇంటి ముందు ముగ్గు వేయరాదు

49. దేవపితృకార్యాలలో అగ్ని ఆరాధన చాలా గొప్పది. అందుకే స్నానము చేయకుండా పొయ్యిని వెలిగించారాదని అది అపచారం అని అంటారు. ఈ అగ్ని దేవునికి రెండు ముఖాలు ఉంటాయి. ఒక ముఖంతో హవ్యాన్ని,ఇంకొక ముఖంతో కవ్యాన్ని స్వీకరిస్తాడు. దేవతలను ఉద్దేశించి చేసే హోమంలో అగ్ని దేవునికి హవ్యాన్ని స్వాహా దేవి ద్వారా అందిస్తారు.మరి పితృకార్యాలలో కవ్యాన్ని ఏ దేవత ద్వారా అందిస్తారు?

స్వధా దేవి

50.శ్రాద్ధముకు వండే వంట చాలా జాగ్రత్తగా మడితో చేయాలి. భోక్తలకు నివేదన కాకుండా మనం రుచి చూడడం, వండిన పదార్థాలలో వెంట్రుకలు వంటివి ఉండకుండా చూడడం, భోక్తలు భోజనం చేస్తుండగా తుమ్మడం వంటివి చేయరాదు. ఎంత జాగ్రత్తగా చేసినా ఏదో ఒక దోషం లేకుండా చేయడం కష్టం. ఇలా తెలియనవి ఏవైనా దోషాలు తొలగాలంటే భోక్తలు భోజనం చేసే విస్తర లో ఒక దళం ఉంచితే ఆ దోషాలు మనకు అంటవు. ఆ దళం ఏమిటి?

తులసీ దళం

51.భోక్తలుగా ఎవరిని ఆహ్వానించాలి? ఎవరు వస్తే గొప్ప ఫలితం వస్తుంది. భోక్తలుగా వచ్చేవారికి గల నియమాలు ఏమిటి?

ఒకే ఇంటి పేరు ఉన్న వాడు భోక్తగా పిలువరాదు. సగోత్రికులని పిలువవచ్చు.ఒక్క యోగి లేదా పురాణజ్ఞుడు,పండితుడు భోక్తగా వస్తే అక్షయ ఫలితం వస్తుంది.

52.దేవతలు కూడా పితృదేవతలని పూజిస్తారు. అందుకే పితృకార్యాలు నిర్లక్ష్యం చేయకుండా శ్రద్ధగా చేసేవారి కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉంటారని శాస్త్రం. మామూలుగా చనిపోయిన తిథి నాడు, సంక్రమణ కాలం, అమావాస్య మరియు ఏదైనా క్షేత్రాలలో లేదా ఇంటిలో పిండ ప్రధానము నిర్వహించడం మన ఆచారం. చనిపోయిన వారి తిథి తెలియక పోయినా లేదా మనకు ఇష్టమైన వారికి నరక విముక్తి పొంది ఉత్తమలోకాలు పొందాలన్నా ఏ తిథి అత్యంత ముఖ్యము? ఏ రోజు వీరి అందరిని తలచుకొని యధాశక్తి పిండ ప్రధానం లేదా దక్షిణతో కూడిన స్వయంపాకం ఇస్తారు?

భాద్రపద కృష్ణ పక్షం, అమావాస్య( మహాలయ అమావాస్య)

53.అమ్మవారికి పంచమీ పంచభూతేశీ పంచ సంఖ్యోపచారిణీ అని లలితా సహస్రం లోని నామములు. పంచ సంఖ్య ఉపచారిణీ అంటే అమ్మకు ఇష్టమైన 5 ఉపచారములు ఇష్టంగా స్వీకరిస్తుంది అని అర్థం. అవి ఏమిటి?

ధూపం , గంధం , దీపం, నైవేద్యం , పుష్పము

54. పంచ ఉపచారములలో ఏ ఉపచారం చేస్తే ఎటువంటి ఫలితం వస్తుంది?

ధూపం - ఐశ్వర్యం

గంధం - పాప వినాశనం, పుణ్యప్రాప్తి

దీపం - జ్ఞానం

నైవేద్యం అన్నానికి లోటు ఉండదు.

పుష్పము - తెలివితేటలు

55. నారదుని వీణ పేరు మహతి, తుంబురుని వీణ పేరు కళావతి మరి సరస్వతీ దేవి వీణ పేరు ఏమిటి?

సరస్వతీ వీణ పేరు కచ్ఛపి

56.శ్రీ లలితా అమ్మవారు చెఱుకు విల్లు మరియు 5 రకాల పుష్పబాణాలు ధరిస్తుంది. 5 రకాల పుష్ప బాణాలు ఏమిటి?

1.తామర పువ్వు(అరవిందం)2.అశోకం 3.చూతం(మామిడి) 4.నవ మల్లిక( కుందం)

5.నల్ల కలువ( నీలోత్పలము)

57. అమ్మవారి చేతిలో చెఱకువిల్లు ధరిస్తుంది.దాని ప్రాముఖ్యము ఏమిటి? దాని సంస్కృత నామం ఏమిటి?

చెఱకు విల్లు అమ్మవారి మనస్సుకు ప్రతీక.అపాదమస్తకం మధురంగా ఉంటుంది.

సంస్కృత నామం పుండ్రేక్షువు

58. అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన మూడు తిథులు ఏమిటి? ఏ తిథులలో అమ్మవారి ఉపాసన ఎక్కువగా చేయడం ద్వారా శీఘ్రంగా అమ్మవారి అనుగ్రహం పొందగలము?

( మార్కండేయ పురాణము ) అష్టమి,నవమి,చతుర్ధశి

59.అమ్మవారి నివాసస్థానము మణిద్వీపం ఈ మణిద్వీప వర్ణన గురించి విన్నా, పారాయణము చేసినా అమ్మవారి అనుగ్రహం

కలుగుతుంది. ఏ శుభకార్యం తలపెట్టినా మణిద్వీపము పారాయణము చేయడం మన ఆచారం. ఆ మణిద్వీపం లో అమ్మవారు ఉన్న గృహం పేరు ఏమిటి??

మణిద్వీపంలో అమ్మవారు చింతామణి గృహం లో నివసిస్తారు

60. సప్తమాతృకలు పేర్లు ఏమిటి?

బ్రాహ్మి ,మాహేశ్వరి, కౌమారీ, వైష్ణవి, వారాహి, చాముండ, మాహేన్ద్రి

61. లలితా సహస్ర నామాలకు ఒక ప్రత్యేకత ఉన్నది. స్తోత్ర ఛందస్సు పూర్తి చేయడానికి ఎక్కడైనా తు, చ (తు లేదా చ- అంటే మరియు అని అర్థం) అక్షరాలను చేర్చవచ్చు. ఉదా|| విష్ణుసహస్రనామం("భూతాత్మా పరమాత్మ చ ") అనుష్టుప్ ఛందస్సు లో కొన్ని చోట్ల (తు,చ) లను వాడారు. కానీ లలితాసహస్రం లో (తు, చ) ఎక్కడా ఉపయోగించకుండా వశిన్యాది వాగ్దేవతలు రచించారు. ఈ వాగ్దేవతలు ఎంతమంది?

8 మంది వాగ్దేవతలు

62. వాగ్దేవతలను నిత్యం స్మరించుకోవడం ఎంతో శుభప్రదం. తెలివితేటలు పెరుగుతాయి. అంతటి గొప్ప వాగ్దేవతల పేర్లు ఏమిటి?

1. అరుణాదేవి 2. కామేశ్వరి దేవి 3. కౌళినిదేవి 4. జయిని దేవి

5. మోదిని దేవి 6. వశిని దేవి 7. విమలా దేవి 8. సర్వేశ్వరి దేవి

63.పరమ శివుడు నాట్యం చేస్తే దానిని తాండవం అంటారు. మరి అమ్మవారు నాట్యం చేస్తే ఏమంటారు?

లాస్యం

64. శ్రీరామచంద్రునిచే ఋష్యమూక  పర్వతం పై శరన్నవరాత్రుల పూజ చేయించిన మహర్షి ఎవరు?
నారద మహర్షి
65. జగదంబ కూర్చునే ఆసనం ను పంచ బ్రహ్మాసనం అంటారు. ఆ పంచ బ్రహ్మల పేర్లు ఏమిటి?
బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు, ఈశ్వరుడు, సదాశివుడు

66.ఈ క్రింది పటం లో అమ్మవారు శివుడ్ని కాళికా రూపంలో తనకాలితో తన్ని యుద్ధం చేస్తున్నది? దీని వెనుక గల కథనం ఏమిటి? ఆయన నిజంగా శివుడేనా ?



అమ్మవారు రాక్షస సంహారం చేయడానికి శివుడ్ని దూతగా పంపుతుంది. ఆ సమయంలో కామరూపుడు అనే రాక్షసుడు శివుని
రూపంలో అమ్మవారి దగ్గరికి వెళుతాడు. అది గమనించిన అమ్మవారు కాళీ రూపంలో తన కాలి క్రింద వేసి తొక్కి శివ వేషంలో
ఉన్న కామరూపిడిని సంహరిస్తుంది.(శ్రీ దేవీభాగవతము)
67.సరస్వతీ కవచం వాల్మీకి మహర్షి 5 లక్షల సార్లు జపించి రామాయణం వ్రాయగలిగాడు. యాజ్ఞవల్క్యుడు గురు శాపం నుండి బయటపడగలిగాడు. ఈ సరస్వతీ కవచాన్ని ఎవరు అందించారు?
జగద్గురువు అయిన శ్రీకృష్ణుడు సరస్వతీ మాతను అర్చించి శ్రీ సరస్వతీ కవచం మనకు అందించారు. (శ్రీ

దేవీభాగవతము)

68. పూర్వం ఒక నాగరాజు మరణించిన మదాలస ను బ్రతికించ డానికి శివుని మెప్పించే ప్రయత్నం చేస్తాడు. శివుడు సంగీత ప్రియుడు కనుక గొప్ప సంగీత విద్య కోసం సరస్వతీ దేవిని ఉపాసించి సరస్వతీ స్తవం చేసాడు. ఈ స్తోత్రం ఒక్కసారి చదివినా ఉత్తమ గతులు వస్తాయని,సంవత్సరం పాటు చదివితే కాశీలో మరణించే యోగం కలుగుతుంది అని ఫలశ్రుతి. అంత గొప్ప స్తోత్రం మనకు అందించిన నాగరాజు ఎవరు?

కంబళుడు, అశ్వతరుడు అనే నాగజాతి వారు శివునికి కుండలాలుగా ఉంటారు. వారిలో

అశ్వతరుడు సరస్వతీ మాతను ప్రత్యక్షం చేసుకొని సరస్వతీ స్తవం చేశాడు.(మార్కండేయపురాణం)

69.జనమేజయుడు తన తండ్రి(పరీక్షిత్ మహారాజు) కి మోక్ష ప్రాప్తికి ఏ యాగం చేయమని వ్యాసుడు చెప్పాడు?

అంబాయాగం

70. శమీ (జమ్మి చెట్టు) వృక్షం సాక్షాత్ పార్వతీ దేవి గా మనం ఆరాధిస్తాం. పాండవులు, శ్రీరాముడు కూడా శమీ పూజ చేశారని పురాణ వాక్యం. ముఖ్యంగా విజయదశమి రోజు తప్పక శమీ పూజ చేయాలని చేసిన వారికి తప్పక శుభ ఫలితాలు కలుగుతాయని శాస్త్రం. శమీ పూజ చేసేటప్పుడు ఏ శ్లోకం తప్పక చదవాలి?

1. శమీ శమయతే పాపం శమీ శత్రువినాశినీ
   అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియదర్శినీ
2. శమీ శమయతే పాపం శమీ లోహితకంటకా
   ధారిణ్యర్జునబాణానాం రామస్య ప్రియవాదినీ

71. శుక మహర్షి వ్యాస భగవానుని కోరిక మేరకు పితృ దేవతల పుత్రికను వివాహం చేసుకొన్నాడు. ఆవిడ పేరు ఏమిటి?

పితృదేవతల పుత్రిక " పీవరీ " . యోగి, బ్రహ్మజ్ఞాని అయిన శుక మహర్షి పీవరి ని వివాహం చేసుకొన్నాడు

72. సూర్య పుత్రులు అయిన అశ్వినీ దేవతలు దేవ వైద్యులు. కానీ యాగ హవిస్సుకు అనర్హులుగా ఉండేవారు. సుకన్యాచ్యవనులు అమ్మవారి ప్రీత్యర్థం ఒక యాగం తలపెట్టి ఇంద్రునితో పోరాడి అశ్వినీదేవతలకు యాగ హవిస్సులో భాగంకలిపిస్తారు. ఆ యాగము పేరు ఏమిటి?

చ్యవనుడు అమ్మవారి ప్రీత్యర్థం అంబాయాగం చేసాడు.

73. కుబేరుడు తన పూర్వజన్మలో గుణనిధిగా ఒక పండితునికి జన్మించి తల్లిదండ్రుల గారాభం చేత చెడు వ్యసనాలకు లోనయి కాశీ పట్టణం లో శివరాత్రి రోజు మరణించాడు. శివరాత్రి నాడు పైగా శివాలయంలో దీపం పెట్టి మరీ మరణించాడు. కాశీ లో మరణిస్తే శాశ్వత కైవల్యం రావాలి కదా! మరి గుణనిధి తరువాతి జన్మలో కుబేరునిగా ఎలా అయ్యాడు?

కాశీ పట్టణం లోని పంచ క్రోసులలో మరణిస్తే మాత్రమే మోక్షం వస్తుంది . గుణనిధి మరణించిన ప్రదేశం పంచ క్రోసులలో లేదు

74. కాశీలో నివాసము ఉండాలంటే కాశీక్షేత్రలోని దేవతల అనుగ్రహం ఉండాలి. లోపాముద్ర అగస్త్యులు కాశీవిశ్వనాథుడన్నా, కాశీ పట్టణం అన్నా ఎంతో ఇష్టం అందుకే కాశీలో ఆశ్రమం ఏర్పాటు చేసుకున్నారు. కానీ దేవతల కోరిక మేర వింధ్య పర్వత గర్వం అణచడానికి కాశీ విడిచిపెట్టాల్సి వచ్చింది. కాశీలో అగస్త్యుడు నివాసం ఉండలేక పోవడానికి గల అసలు కారణం ఏమిటి?

కాశీ క్షేత్ర పాలకులు, పోషకలు, రక్షకుల అనుగ్రహం ఉంటే మాత్రమే కాశీలో ఉండగలం. అగస్త్యుడు దండపాణి ని పూజించని కారణంగానే కాశీని విడిచిపెట్టాల్సి వచింది

76. హరిశ్చంద్రుని భార్య చంద్రమతీ దేవి. ఆవిడ తండ్రి ఎవరు?

సత్యహరిశ్చంద్రుని భార్య చంద్రమతీ దేవి శిబి చక్రవర్తి కూతురు.

77. హరిశ్చంద్రుని పుత్రుని పేరు ఏమిటి?

రోహితుడు(లోహితుడు)

77. నదీ స్నానం, నదీ తీరంలో ఉన్న ఆలయాలలో చేసే జపము, తపము, పుణ్యకార్యాలు రెట్టింపు ఫలితాన్ని ఇస్తాయి. నదులలో స్నానము ఏ సమయంలో చేయరాదని కఠోర నియమము?

నదీ స్నానం అర్ధరాత్రి (రాత్రి 10 నుండి తెల్లవారుజాము 3 వరకు)చేయరాదని కఠోర నియమం. పుష్కర సమయం లో ఈ నియమం ఉండదు.

78.భక్తి, విశ్వాసము తో నదులలో స్నానం చేయడం వల్ల పాపాలు తొలగుతాయని శాస్త్రం. మరి నదులలో మానవులు విడిచిన పాపములు నదులకు ఎలా తొలగుతాయి?

కుక్కుట మహర్షి పరమ గురుభక్తితో నిత్యము గురు పాద సేవ చేస్తుంటాడు. బ్రహ్మ ఆజ్ఞ మేర నదీ దేవతలు అర్ధరాత్రి స్త్రీ రూపం ధరించి కుక్కుట మహర్షిదగ్గర కు వెళ్లి ఆశ్రమం శుభ్రం చేసి, ముగ్గులు వేయడం, కుక్కుటుని పాదాలు కడిగి ఆ నీరు తీర్థంగా తీసుకోవడం ద్వారా ఆ నదులు పాపాలు తొలగుతాయి. ఎంతటి పాపాత్ముల పాపాలైన గురుభక్తి ఉన్న వారి పాదాలు కడగడం ద్వారా తొలగుతాయని శాస్త్రం.

79. వాల్మీకి విరచిత శ్రీమద్రామాయణము ఆది కావ్యం అని ప్రసిద్ధి. రామాయణము ఎన్ని కాండలుగా ఉంటుంది? అవి ఏవి? మొత్తం ఎన్ని వేల శ్లోకాలు ఉంటాయి?

శ్రీ రామాయణంలో 7 కాండలు :

బాలకాండము

అయోధ్యాకాండము

అరణ్యకాండము

కిష్కింధకాండము

సుందరకాండము

యుద్ధకాండము

ఉత్తరకాండము

వాల్మీకి రామాయణం మొత్తం 24,000 శ్లోకాలలో ఉంటుంది.

80. వ్యాస కృత శ్రీమద్భాగవతము ఎన్ని స్కంధాలు గా ఉంటుంది? మొత్తం ఎన్ని వేల శ్లోకాలు? శ్రీకృష్ణుని లీలలు ఏ ఘట్టం లో ఉంటాయి?

భాగవతం 18,000 శ్లోకాలు

12 స్కంధాలతో ఉంటుంది.

10 వ స్కంధము లో కృష్ణలీలాలు ఉంటాయి.

81. శ్రీమద్రామాయణం అందించిన ఆది కవి వాల్మీకి మహర్షి ఆశ్వయుజ పౌర్ణమి నాడు జన్మించాడు. పురాణజ్ఞానంలేని కొందరు వాల్మీకిని బోయకులంలో పుట్టినవాడుగా ప్రచారం చేస్తున్నారు. అసలు వాల్మీకి ఎవరి పుత్రుడు?

భృగు వంశం.వరుణ దేవుని పుత్రులైన ప్రచేతస గణాలకు జన్మించాడు వాల్మీకి. తండ్రిపేరు సుమతి. అడవిలో కొందరి దొంగల ముఠావారి స్నేహం వల్ల కిరాతకుడిగా మారాడు.

82. వాల్మీకి అసలు పేరు ఏమిటి? ఆయనకు మంత్రోపదేశం చేసిన గురువు ఎవరు?

అగ్ని శర్మ. నారద మహర్షి

83. పరమ పవిత్రమైన శ్రీమద్రామాయణం వాల్మీకి ఎక్కడ రచించారు? ఆ ఆశ్రమం ఎక్కడ ఉన్నది?

వాల్మీకి ఆశ్రమం తమసా నది (బిట్టూరు -లక్నో) తీరంలో ఉంది. అక్కడే ఆయన రామాయణం రాశారు .

85.వాల్మీకి ఆశ్రమంలో లవకుశులు జన్మించారు. లవకుశలలోఎవరు పెద్దవారు?

కుశుడు పెద్ద, లవుడు చిన్నవాడు. కవలలో ముందు బయటకు వచ్చిన వాడు చిన్నవాడు, వెనుకల ఉన్నవాడు పెద్దవాడు .

85. మనం ప్రస్తుతం ఉన్న మన్వంతరం పేరు ఏమిటి? ఏ కల్పములో ఉన్నాము?

వైవస్వత మన్వంతరం, శ్వేత వరాహ కల్పము

86. ఎన్ని మన్వంతరాలు ఉన్నాయి?

14 మన్వంతరాలు

87. మనం ప్రస్తుతం ఆరాధించే రాముడు, కృష్ణుడు ఎన్నో త్రేతాయుగం, ఎన్నో ద్వాపరయుగంలోని వారు ?

శ్రీరాముడు 24 వ త్రేతాయుగం

శ్రీకృష్ణుడు 28 వ ద్వాపరయుగం

88. మనం శ్వేతవరాహ కల్పములో ఎన్నో కలియగం లో ఉన్నాము?

28 వ కలియుగంలో ఉన్నాము

89. 14 మన్వంతరాలను 14 మంది మనువులు పరిపాలిస్తారు. మనువుల చరిత్ర వినని మానవ జీవితం వ్యర్థం అని అంటారు. అంతటి గొప్ప మనువుల చరిత్ర ఏ పురాణము లో విస్తృతంగా ఉంటుంది?

వ్యాస కృత అష్టాదశ పురాణాలలో ఒకటి అయిన మార్కండేయ పురాణం లోని కొంత భాగంలో మనువుల చరిత్ర మరియు అంత గొప్ప పదవి రావడానికి వారు చేసిన పుణ్య కథల గురించి ఉంటుంది.

90. మనువులు పేర్లని తెలుచుకున్నా, వారి జీవిత కథలు విన్నా ఎంతో పుణ్యం. 14 మనువుల పేర్లు ఏమిటి?

14 మనువుల పేర్లు

1. స్వాయంభువు 2.స్వారోచిష మనువు 3. ఉత్తమ మనువు 4. తామసుడు 5.రైవతుడు

6.చాక్షుసుడు 7. వైవస్వత మనువు 8.సావర్ణి (సూర్య సావర్ణి) 9. దక్ష సావర్ణి 10. బ్రహ్మ సావర్ణి

11. ధర్మ సావర్ణి 12.రుద్ర సావర్ణి 13. దేవ సావర్ణి 14. ఇంద్ర సావర్ణి

91. ఏ పూజాకార్యక్రమంలో అయినా సంకల్పం తప్పక చెప్పుకోవాలని అంటారు. సంకల్పంలో ద్వితీయ ప్రరార్ధే, శ్వేత వరాహ కల్పే, వైవస్వత మన్వంతరే..........అని తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణము...మొll అన్నీ చెబుతారు. ఇందులో ద్వితీయ ప్రరార్ధే అంటే అర్థం ఏమిటి?

బ్రహ్మదేవుని ఆయుష్షు 100 సంll. ఇందులో మొదటి 50 సంll ప్రధమ ప్రరార్ధే అని మిగిలిన 50 సంll ను ద్వితీయ ప్రరార్ధేఅంటారు. ప్రస్తుతం బ్రహ్మ వయస్సు 51 సంll. అందుకని సంకల్పంలో
ద్వితీయ ప్రరార్ధే అని చెబుతారు.

బ్రహ్మదేవుని ఆయుష్షు

కలియుగం — 4,32,000(మానవ సంll)

ద్వాపర యుగం- 2x4,32,000(కలియుగం)=8,64,000

త్రేతాయుగం - 3x4,32,000=12,96,000

కృతయుగం - 4x4,32,000 =17,28,000

కలియుగం+ద్వాపర యుగం+త్రేతాయుగం+కృతయుగం = 43,20,000 మానవ సంవత్సరాలుx1000 = బ్రహ్మకు ఒక పగలు; రాత్రి=43,20,000x1000

బ్రహ్మ ఆయుష్షు = 1000x2x43,20,000(పగలు+రాత్రి)×360(సం)x100 సంll

(ఆయుష్షు)=★★★★★★

92. భూలోకములో 360 రోజులయితే మనకు ఒక సంవత్సరం అదే దేవతలకు ఒక రోజు. అంటే భూలోకంలో 360 సంll అయితే దేవతలకు ఒక సంవత్సరం. అయితే 14 మనువులలో ఒక్కొక్క మనువు ఎన్ని సంవత్సరాలకు ఒకసారి మారుతారు?

71 దివ్య యుగాలు(43,20,000 సంll)

93. శ్రీమద్భాగవతము లో గజేంద్ర మోక్షము ఘట్టం భక్తి శ్రద్ధలతో విన్నవారికి తప్పక స్వర్గ ప్రాప్తి అని ఫలశ్రుతి. ఈ గజేంద్రుని రక్షించిన విష్ణువు అవతారం పేరు శ్రీహరి. ఈ గజేంద్ర మోక్ష ఘట్టము ఏ మన్వంతరం లో జరిగింది.?

4 వ మనువు కాలం అనగా తామస మన్వంతరం లో గజేంద్రమోక్ష ఘట్టము జరిగింది. ఈ మనువుకాలములో విష్ణువు పేరు శ్రీహరి. హరిమేధుడు, హరిణి అనే పుణ్యదంపతులకు జన్మించాడు. గజేంద్రుని అనుగ్రహించిన శ్రీహరి అత్యంత కరుణామయుడు. అందుకే ఉదయం లేవగానే శ్రీహరి నామము, గజేంద్రమోక్ష ఘట్ట స్మరణము చేసినవారికి సర్వశుభాలు కలుగుతాయి. (శ్రీమద్భాగవతం)

94. ప్రహ్లాద వరద నరసింహ స్వామి ఏ కాలమునకు చెందిన వారు?

స్వాయంభువ మనువు కాలంలో శ్రీ నరసింహ స్వామి వారు అవతరించారు.

95. ముహూర్త కాలం అంటారు. ముహూర్తం అనగా ఎన్ని నిమిషాలు?

ముహూర్తం అనగా 48 నిమిషాలు గా పరిగణిస్తాం.

2 గడియలు అనగా 48 ని॥ లని ఒక ముహూర్తం అంటారు అని శుక్రుడు చెప్పారు.

24 ని॥ ఒక గడియ అంటారు. దీనినే ముహూర్త కాలం అంటారని బృహస్పతి చెప్పారు.

96. పెద్దలకు 60 సం॥ నిండితే ఉగ్రరథ శాంతి, 70 సం॥ నిండితే భీమరథ శాంతి, 80 సం॥ నిండితే సహస్ర చంద్ర దర్శనం అని తప్పక చేయడం మన ఆచారము. వీటిని చేయడం కుటుంబానికి మంచిది. ఈ 60 సం॥ నిండిన వారికి చేసే ఉగ్రరథ శాంతికి ఇంకొక పేరు ఈ క్రింది వాటిలో ఏది? రెండిటింకి ఏమన్నా తేడా ఉన్నదా?

1. షష్ఠిపూర్తి 2. షష్టిపూర్తి. ?

60 సం॥ నిండితే షష్టిపూర్తి చేస్తారు. షష్ఠి అనగా 6. షష్టి అనగా 60.

97. భగవంతుని చేరడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. అందులో ముఖ్యంగా 9 మార్గాల గురించి *నవవిధ భక్తి* మార్గాలుగా పురాణాలు చెబుతున్నాయి. ఆ తొమ్మిది ఏమిటి?

నవ విధ భక్తి మార్గాలు.

1.శ్రవణం 2.కీర్తనం 3.స్మరణం 4.పాద సేవనం 5.అర్చనం 6.వందనం 7.దాస్యం 8.సఖ్యం 9.ఆత్మ నివేదనం.

98. నవ విధి భక్తి మార్గాలలో ఎవరెవర్ని మనం ఆదర్శంగా తీసుకొంటాం?

1.పరీక్షిత్ మహారాజు....శ్రవణ భక్తి. 2.శుకుడు...కీర్తనం. 3.ప్రహ్లాదుడు...స్మరణం. 4.లక్ష్మీ దేవి...పాద సేవనం.

5.పృథు చక్రవర్తి....అర్చనం. 6.అక్రూరుడు...వందనం. 7.హనుమంతుడు...దాస్యం. 8.అర్జునుడు....సఖ్యం. 9.బలి చక్రవర్తి...ఆత్మ నివేదనం.

99. శ్రీమద్భాగవతము ప్రకారం శ్రీమహావిష్ణువు ఎన్ని అవతారాలు ఎత్తాడు?

22 అవతారాలు

100. శ్రీమహావిష్ణువు అవతారాలలో 10 అవతారాలు ప్రాముఖ్యం చెందాయి. వాటిని దశ అవతారాలు అంటారు. అవి ఏవి?

శ్రీమహావిష్ణువు అవతారాలలో వీటిని దశ అవతారాలని పిలుస్తారు.
మత్స్య:,కూర్మ:,వరాహ:చ,నారసింహ:చ, వామన:,రామ:[పరశురామ],రామ:చ[శ్రీరామ], కృష్ణశ్చ, బుద్ధ: కల్కి: ఏవచ  మత్స్య, కూర్మ, వరాహ, వామన, నరసింహ, పరశురామ, రామ, కృష్ణ, బుద్ధ, కల్కి

101. పరాశర మహర్షి, సత్యవతికి వ్యాస భగవానుడు జన్మించాడు.  వ్యాసుడు కూడా శ్రీమహావిష్ణువు అవతారంలో ఒకరు. 22 అవతారాలలో వ్యాసుడు ఎన్నో అవతారం?
శ్రీమహావిష్ణువు 22 అవతారాలలో 17 వ అవతారం శ్రీ వ్యాస భగవానుడు

102. పరాశర మహర్షి ఎవరి పుత్రుడు?
శక్తి మహర్షి పుత్రుడు *పరాశర మహర్షి.

103 "వ్యాసం వశిష్ఠ నప్తారం శక్తే: పౌత్రమ కల్మషం
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిం"
ఇందులో వశిష్ఠ నప్తారం మరియు శుకతాతం అంటే అర్థం ఏమిటి?
వ్యాసుడు వశిష్ఠ మహర్షికి ముని మనవడు(నప్తారం -ముని మనవడు). శక్తి మహర్షి కి మనవడు(పౌత్రుడు-మనవడు) పరాశర మహర్షికి కొడుకు(పుత్రుడు), శుకునికి తండ్రి(సంస్కృతం లో తాత అంటే తండ్రి అని అర్థం)

104.  పురాణ జ్ఞానము లేని అజ్ఞానులు రామునికన్నా సీతాదేవి పెద్ద అని ప్రచారం చేస్తుంటారు. అసలు వాల్మీకి రామాయణము ప్రకారం సీతా దేవి కంటే రాముడు ఎన్ని సంవత్సరాలు పెద్ద?
సీతాదేవి కంటే శ్రీ రాముడు 7 సంవత్సరములు పెద్ద.

105. దశరథ మహారాజు సంతానం ఎంతమంది? వరుస క్రమంలో పేర్లు ఏమిటి?
దశరధ మహరాజుకు ఒక కూతురు శాంత మరియు నలుగురు పుత్రులు. వరుసగా:- శ్రీరాముడు, భరతుడు, లక్ష్మణుడు, శత్రుఘ్నుడు

106. దశరథ మహారాజు కు పుత్రకామేష్ఠి చేసిన ఋషి ఎవరు?
దశరధునకు పుత్రకామేష్టియాగం  చేయించిన ఋషి - ఋష్యశృంగుడు, వారి తండ్రి విభాండక మహర్షి

107. దీపము వెలిగించడలో కొన్ని నియమాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైన 3 నియమాలు ఏమిటి?
1. మొదట ప్రమిదలో ఆవు నెయ్యి లేదా నూనె పోసిన తరువాతనే వొత్తులు వేయాలని కఠోర నియమము. ప్రమీదలో ఒట్టి వొత్తులు వేసి నూనె పోయరాదు.
2. 3 వొత్తులు ఉండాలి
3. వెండి, ఇత్తడి వంటి లోహపు ప్రమిదలు ఒట్టి నేల మీద పెట్టునప్పుడు ప్రమిద కింద ఏదైనా ఆకు లేదా పళ్లెం పెట్టాలి.

108. కార్తిక పురాణ శ్రవణం లేదా పఠనం గొప్ప పుణ్యప్రదము. ఈ కార్తిక పురాణ మాహాత్మ్యం గురించి అష్టాదశ పురాణాల్లో ఏ పురాణాలలో విశదముగా ఉంటుంది ? దీనిని ఎవరు ఎవరికి చెప్పారు?
స్కాంద పురాణము ,పద్మపురాణాల్లో కార్తికమాస వైశిష్ట్యం ఉంటుంది.దీనిని సూత మహర్షి సౌనకునికి చెప్పాడు.స్కాందపురాణంలో వశిష్ఠుడు జనకునికి చెప్పాడు. పద్మపురాణంలో కృష్ణుడు సత్యభామ కు చెప్పాడు

109. కార్తిక మాసం లో శుక్ల కృష్ణ పక్షాలలోని కొన్ని తిథులని విష్ణు పంచకం మరి కొన్ని తిథులని శివ పంచకం అంటారు. ఏ తిథులను విష్ణు లేదా శివ పంచకం అంటారు?
కార్తిక మాసము శుక్లపక్ష ఏకాదశి నుంచి పౌర్ణమి వరకు ఉన్న తిథులను విష్ణుపంచకం మరియు కార్తిక మాసం కృష్ణపక్ష ఏకాదశి నుంచి అమావాస్య వరకు ఉన్న తిథులను 'శివపంచకం' అంటారు) .

110. ఆ తిథులలో ఏమి చేస్తే శాశ్వత శివ సాయుజ్యం లేదా విష్ణు సాయుజ్యం పొందుతాం అని కార్తిక పురాణం చెబుతున్నది?
శివపంచకం లో బిల్వ దళం పైన దీపపు కుందిని ఉంచి ఆవు నెయ్యితో దీపాన్ని వెలిగించి దానం చేసిన వారు బ్రతికున్నంత కాలం సకల ఐశ్వర్యాలు పొంది శరీరం విడిచాక శివ సాయుజ్యం పొందుతారు. ( * విష్ణు పంచకం లో తులసి దళాలు ఉంచి దీప దానం) నదీ స్నానం తర్వాత చేసే దీప దానము వల్ల శివ లేదా విష్ణు గణాలుగా భక్తులు మారుతారు.

111. బిల్వపత్రం త్రిమూర్తుల స్వరూపం. బిల్వ పత్రం లోని 3 దళాలలో త్రిమూర్తులు ఏ స్థానంలో ఎవరు ఉంటారు ?
బిల్వము త్రిమూర్తి స్వరూపం. మధ్యలో శివుడు ఎడమవైపు విష్ణువు కుడివైపు బ్రహ్మ ఉంటారు

112. శ్రీకృష్ణుడు సత్యభామ కలసి యుద్ధానికి వెళ్లి నరకాసుని సంహరించారు. అసలు నరకాసునుని

వధించినది ఎవరు?

శ్రీ కృష్ణ పరమాత్మ

113. దీపం వెలిగించేప్పుడు ఏ శ్లోకం చదివితే శివునికి అత్యంత ప్రీతి అని మంత్రం శాస్త్రం చెబుతున్నది?

*భో దీప:! బ్రహ్మరూపేణ
సర్వేషాం హృది సంస్థిత
అతస్త్వాం స్థాపయామ్యద్య
మదజ్ఞానం అపాకురు !*

114. సాధారణంగా విష్ణు ఆలయం మరియు శివాలయం లో ఎన్ని ప్రదక్షిణలు చేస్తే మంచిదని శాస్త్రం?

శివునికి 3 సంఖ్యతోనూ, శ్రీ మహావిష్ణువుకు 4 సంఖ్య తో ప్రదక్షిణలు చేయాలని నియమం.

ఉదా|| శివాలయం లో 3,6,9,12.....విష్ణు ఆలయంలో 4,8,12,16.....అలా చేయడం మంచిదని శాస్త్రం.

115. శివ పురాణము లో ఎన్ని వేల శ్లోకాలు ఉంటాయి?

శివపురాణం లో 24000 శ్లోకాలు ఉన్నాయి

116. శివ పురాణలో ఎన్ని ఖండాలు ఉంటాయి? వాటి పేర్లు ఏమిటి?

శివ పురాణం 7 ఖండాలుగా విభజించారు

1) విద్యేశ్వర సంహిత 2000 శ్లోకాలు

2) రుద్ర సంహిత 12680 శ్లోకాలు

1. సృష్టి ఖండము 2. సతీ ఖండము 3. పార్వతీ ఖండము 4. కుమార ఖండము 5. యుద్ధ ఖండము

3) శతరుద్ర సంహిత 1120 శ్లోకాలు

4) కోటిరుద్ర సంహిత 1120 శ్లోకాలు

5) ఉమా సంహిత 1840 శ్లోకాలు

6) కైలాస సంహిత 1240 శ్లోకాలు

7)వాయవీయ సంహిత 4000 శ్లోకాలు

117. కార్తిక మాసం లో దేవతలు కూడా భూలోకంలో ఉన్న నదీనదములు, చెరువులు, కాలువలలో తప్పక స్నానము చేస్తారని కార్తిక పురాణం చెబుతున్నది. కార్తిక మాస స్నానం అంత పుణ్యప్రదం. ఇక్కడ నదికి, నదముకు గల తేడా ఏమిటి? వేటిని నది లేదా నదము అంటారు?

తూర్పు నుంచి పశ్చిమం వైపు ప్రవహించే వాటిని నదములు అని, పశ్చిమం వైపు నుండి తూర్పువైపు

ప్రవహించేవాటిని నదులని అంటారు.

118. నదీనదములకు కొన్ని ఉదాహరణలు ?
నదులు :- గంగ, యమున సరస్వతి మొ॥
నదములు :- నర్మద, తపతి, గోమతి మొ॥

119. నదీ స్నానము చేసేప్పుడు సంకల్పం చెప్పుకొని ఒడ్డు మీద ఉన్న చిటికెడు మట్టి ని నదిలో వేసి ఒక శ్లోకం చెప్పాలి అంటారు. సంకల్పం చెప్పుకుని ఆ శ్లోకం చెబితే కానీ సంపూర్ణ స్నాన ఫలితం రాదని శాస్త్రం. ఆ శ్లోకం ఏమిటి?

"పిప్పలాదాత్సముత్పన్నే
కృత్యేలోక భయంకరి
మృత్తికాంతే మయా దత్తమ్
ఆహారార్థం ప్రకల్పయ"

120. ఆ శ్లోకం ఎవరిని ఉద్దేశించి చదవాలి? ఎందుకు?
కృత్స్య గా పిలవబడే పిప్పలడు దధీచి పుత్రుడు. తండ్రి మరణానికి కారణమయిన ఇంద్రుని మీద ఆగ్రహంతో తపస్సు చేసి ఇంద్రుని జయించడానికి వెళితే నదులలో ఉండమని , నిన్ను తలచుకుంటేనే నదీ స్నాన ఫలితం ఇవ్వమని దేవతల వరం ఇచ్చారు.

121.చంద్రవంశపు రాజు నహుష చక్రవర్తి ఇప్పటికీ బ్రహ్మలోకంలో ఉన్నాడు( మహాభారతం- అనుశాసనిక పర్వం ). ఒకసారి ఇంద్రుడు గురువులను ధిక్కరించడం వల్ల రాజ్య భ్రష్టుడై సింహాసనం కోల్పోయాడు. అప్పుడు దేవతలు అందరూ భూలోకంలో ఉన్న నహుష చక్రవర్తి చాలా గొప్పవాడు, ధర్మాత్ముడు అని ఆయనకు ఇంద్ర సింహాసనాన్ని కట్టబెట్టారు. కానీ మాయ చేత నహుషుడు, పతివ్రత అయిన ఇంద్రపత్ని శచీదేవిని కామించడం, అగస్త్య మహర్షి వంటి వారిని కాలితో తన్నడం చేసాడు. ఇంత పాపం చేసిన నహుషుడు కేవలం కొద్ది కాలం మాత్రమే శాపానికి గురి అయ్యాడే కాని నరకానికి వెళ్ళలేదు. పైగా పరమ పవిత్రమైన బ్రహ్మలోకంలో శాశ్వతంగా ఎలా ఉండగలిగాడు? ఆయన చేసిన పుణ్య కర్మలు ఏమిటి? నహుషుడు చక్రవర్తిగా ఉన్నప్పుడు తను కార్తికమాసం లో దీప దానాలు, దీపము వెలిగించడం చేసాడు ప్రజల చేత చేయించాడు. కార్తిక మాసం లో దీప దానము వల్ల శాశ్వత బ్రహ్మలోకం వచ్చింది.

122. కార్తికమాసం లేదా కార్తీకమాసం ఈ రెండిట్లో ఏది సరియైన పదం?
కార్తిక మాసం .కృత్తిక నక్షత్రము పూర్ణిమ నాడు వస్తుంది కాబట్టి ఈ మాసమును కార్తిక మాసము అంటారు.వ్యాకరణం ప్రకారము కృత్తిక లో దీర్ఘము లేదు కాబట్టి కార్తికమాసం అవుతుంది కానీ కార్తీకము

అవదు.

123. సుబ్రహ్మణ్యం స్వామి శరవణ తటాకం లో ఆవిర్భవించినప్పుడు ఆకలితో ఉన్నస్వామి కి పాలు ఇచ్చిన వారు ఎవరు?

సప్తర్షుల భార్యలలో 6 మంది

124. సుబ్రహ్మణ్య స్వామిని షణ్ముఖుడు అని ఎందుకు అంటారు.

6 గురు కృత్తికలు స్కందునికి పాలు ఇచ్చారు. అందుకే షణ్ముఖుడు అయ్యాడు

125. సప్తర్షుల భార్యలు 7 మంది ఉంటే కేవలం 6 మంది మాత్రమే స్కందునికి పాలు ఎందుకు ఇచ్చారు?

ఒకప్పుడు అగ్ని దేవుడు సప్తర్షుల భార్యలను చూసి మోహితుడై శాప భయము తో భయపడగా, అగ్ని భార్య అయిన స్వాహా దేవి ఇది గ్రహించి వశిష్ఠుని భార్య యైన అరుంధతి రూపము తప్ప, మిగిలిన ఆరుగురి రూపములు ధరించి ప్రియము చేసెను. ఆ సమయాన శివ తేజస్సు అగ్ని యందున్నది. సుబ్రహ్మణ్యుడు పుట్టినపుడు ఈ ఆరుగురు ఋషి పత్నులకి (కృత్తికలు) మాతృత్వ సంకేతంగా స్తన్యం స్రవించగా పాలు యిచ్చారు.

126. జ్యోతిర్లింగాల పేర్లు మరియు అవి వెలిసిన ప్రాంతముల పేర్లు ఏమిటి?జ్యోతిర్లింగాల వైశిష్ట్యం మరియు చరిత్ర సంపూర్ణంగా ఏ పురాణము లో ఉంటుంది?

12 జ్యోతిర్లింగాలు

1. గుజరాత్ - సోమనాథుడు

2. శ్రీశైలం - మల్లికార్జునుడు

3. ఉజ్జయిని - మహాకాళుడు

4. మధ్యప్రదేశ్ లోని మాంధాతృ పురం-ఓంకారేశ్వరుడు

5. జార్ఖండ్ లోని దేవ్ ఘర్ శ్రీ - - -వైద్యనాథుడు( కల్ప భేధం వల్ల - మహారాష్ట్ర ,పార్లి లోని వైద్య నాథుడుని కూడా దర్శించాలి)

6. గుజరాత్ లోని ద్వారక దగ్గర -శ్రీ నాగనాథుడు

7. కేదార్ నాథ్ - కేదారేశ్వర లింగం

8. నాసిక్ - త్ర్యంబకేశ్వరుడు

9. మహారాష్ట్ర లోని భావ గిరి, సహ్య పర్వతాలలో ఒక కొండ ఢాకిని - భీమశంకరుడు

10. తమిళనాడు - రామేశ్వరం

11. కాశీ - విశ్వనాథుడు

12. మహారాష్ట్ర - ఘృష్ణేశ్వరుడు
శివమహా పురాణము లో జ్యోతిర్లింగాల వైశిష్ట్యం మరియు చరిత్ర ఉంటుంది

127. పుష్కరాలు, పుష్కరిణి నది ఏ తపస్వి తపః ఫలం
పుష్కరుడు

128. నదులకు పుష్కరాలు ఎప్పుడు ఏర్పడతాయి?
బృహస్పతి ఒక్కో రాశి లో ప్రవేశించినపుడు
129. కృష్ణా నది ఎవరి వల్ల/ఎక్కడ జన్మించింది?? భూలోకంలో ఎవరి తపస్సు వల్ల, ఎక్కడ ఆవిర్భవించింది? ఏ పుణ్యక్షేత్రం వద్ద సాగర సంగమం చేస్తోంది?
కృష్ణా నది, బ్రహ్మ గారి ప్రార్థన మేరకు, విష్ణు మూర్తి శరీరము నుండి పుట్టినది. సహ్యముని తపః ఫలంగా భూలోకంలో సహ్యాద్రి మీద ఆవిర్భవించింది.
కృష్ణా జిల్లా లోని హంసలదీవి వద్ద సముద్రములో కలుస్తోంది.

130.కృష్ణా నదికి ఎప్పుడు పుష్కరాలు వస్తాయి?
గురువు కన్యారాశి లో ప్రవేశించినపుడు

131. గంగ ఎక్కడ పుట్టింది? ఎవరికి కూతురుగా అనుగ్రహింప బడినది?
గంగ విష్ణుమూర్తి పాదాలనుంచి ఉద్భవించి హిమవంతునికి కుమార్తెగా విష్ణుమూర్తి ద్వారా అనుగ్రహింపబడినది .

132. గంగను దివి నుంచి భువికి తీసుకు రావడానికి ఎవరు ప్రయత్నించారు?? ఎందుకు?
సగర పుత్రులకు సద్గతులు కలగడాని మొదట అంశుమంతుడు ప్రయత్నం చేశారు. ఆ తర్వాత భగీరథుని కఠోర తప:ఫలితంగా భూమికి వచ్చి 60,000 మంది సగరపుత్రులకు ఉత్తమ లోకాలు అనుగ్రహించడానికి వచ్చింది.

133. గంగకు త్రిపథ అని అంటారు .ఎందుకు? గంగకు మరింత పవిత్రత ఏ కారణం చేత వచ్చింది?
స్వర్గ, మర్త్య, పాతాళాలంలో కూడా ప్రవహిస్తున్న కారణంగా గంగను త్రిపధ అంటారు. విష్ణు పాదోద్భవ యైన గంగ, శివుని జటాజూటంలో ఉండడం వల్ల గంగా జలం బహు పవిత్రమైనది.

134. స్వర్గంలో మందాకిని అనే పేరుతో గంగ ఉన్నప్పటికీ, దేవతలు సైతం భూమి పైన ఉన్న గంగలో స్నానం ఆచరించారు. ఎందువల్ల?

మను స్మృతి లో కూ డా ఆప శుద్ధా భూమి గతా అని ఉన్నది. అనగా నేల మీదకు వచ్చిన జలము నందు ఆచమించి పరిశుద్ధుడగును అని అర్ధం. దీని ప్రకారం భూమి మీదకు గంగ వచ్చిన తరువాత దేవతలు, ఋషులు స్నానం ఆచరించారు.

135.ఎవరి తపః ఫలంగా నర్మద భూమిపై ఆవిర్భవించింది?

పూర్వం చంద్రవంశపు రాజయిన పురూరవుని తపః ఫలంగా శివానుగ్రహం చేత నర్మద భూమిపై ఆవిర్భవించింది.

136. నర్మదా నదము ఎక్కడ ఉన్నది? నర్మదా ప్రత్యేకత ఏమిటి? ఉదయం లేవగానే నర్మదను తలచుకుంటే ఏ ఫలితం వస్తుంది?

నర్మద ఓంకార క్షేత్రం దగ్గర వుంది. సాధారణం గా నదులలో స్నానం చేస్తే పుణ్యం వస్తుంది. కానీ నర్మదను కేవలం దర్శించిన చాలు సర్వపాపాలు తొలగి మహాపుణ్యం లభిస్తుంది .ఉదయమే నర్మద ను స్మరిస్తే ఏడు జన్మలపాపలు తొలగి పుణ్యం లభిస్తుంది. నర్మద చాలా పుణ్య పవిత్ర నదము.

137. సరస్వతీ నది సర్వ శ్రేష్ఠ తీర్థం. స్నానం చేసిన వారికి సకల శాస్త్ర జ్ఞానము ప్రకాశించే దివ్య నది. సరస్వతీ నది ఎవరి ప్రార్థన మేరకు భూమిమీద ఎక్కడ ఆవిర్భవించింది?

విష్ణుమూర్తి బదరీ క్షేత్రం దగ్గర మానా అనే ప్రాంతం

138. సరస్వతీ నది ఎందువలన అంతర్వాహిని అయినది?

స్వర్గలోకం లోని బడబాగ్నిని తీసుకువెళ్ళి సముద్రము లో కలపడం వలన

139. గోదావరీ నది పుష్కర స్నాన ఫలితం ఏమిటి?

గంగానదిలో 12 సంవత్సరాలు నిత్యము స్నానము చేసిన ఫలితం తో సమానం. పుట్టినప్పటి నుండి చేసిన సకల పాపాలు పుష్కర కాలంలో గోదావరి నదీ స్నానం చేస్తే తొలగి పోతాయి.

140. శివానుగ్రహంతో గోదావరి నది ఎవరి తపః ఫలంగా ఎక్కడ ఆవిర్భవించింది? సముద్ర సంగమ ప్రదేశం ఎక్కడ?

గౌతమ మహర్షి; నాసికాత్ర్యంబకం; ధవళేశ్వరం దాటాక.

141. పరమానంద స్వరూపిణి యైన యమున ఎక్కడ పుట్టినది? ఎవరి ప్రార్థన మేరకు ఎవరి ఆదేశంతో భూమిపై ఆవిర్భవించింది??

గోలోకంలో శ్రీకృష్ణుని ఎడమ భాగం నుండి పుట్టింది. బ్రహ్మ గారు ప్రార్థించగా శ్రీకృష్ణుని ఆదేశంతో భూమి

మీదకు వచ్చింది.

142. యమున, నదిగా ఉంటూనే ఏ ఏ అవతారాలతో శ్రీకృష్ణుని చేరుకున్నది? యమునా కవచము, సహస్ర నామాలు ఏ పురాణములో ఉంటాయి?
కాళిందిగా అవతరించి శ్రీకృష్ణుని పట్టపు రాణి అయింది; విశాఖ అనే చెలికత్తెగా మారి ఆయనతో నృత్యం చేసింది.    గర్గ భాగవతం లో యమునా కవచం మరియు సహస్ర నామాలు ఉన్నాయి.
యమునా తీరంలో యమునా కవచం పఠిస్తే శ్రీకృష్ణుని సన్నిధి ప్రాప్తిస్తుంది.

143. కావేరీ నది ఎవరి తపః ఫలంగా ఏ దైవానుగ్రహంతో ప్రజలకు అందినది?
కావేరీ నది,కవేరుడు అనేముని తపః పలంగా, విఘ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజలకు అందినది.

144. కావేరీ పరీవాహక ప్రాంతంలో శ్రీమన్నారాయణుడు శేషసాయిగా కొలువైన క్షేత్రములు ఏవి? ఆదిరంగ, మధ్యరంగ, అంత్య రంగ క్షేత్రాలు ఎక్కడ ఉన్నాయి?
శ్రీరంగం,శ్రీరంగపట్టణం.శ్రీరంగం దగ్గర, కావేరి రెండు పాయలై మధ్యలో ఆదిరంగ, మధ్యరంగ, అంత్యరంగ ఏర్పడ్డాయి. ఈ అంత్యరంగే శ్రీరంగం. శ్రీరంగపట్టణం ఆది రంగం, మధ్య రంగం కూడా మైసూరు- మండ్య మధ్యలో ఉంటుంది.

145. ప్రాణహిత లేక ప్రణీతా నదికి ఆ పేరు ఎలా వచ్చింది??
యజ్ఞ దీక్షలో ఉన్న బ్రహ్మ, తన దగ్గర ఉన్న ప్రణీత పాత్ర, అనగా యజ్ఞ పాత్ర నుండి, జలాన్ని సృష్టించి నేల మీదకు వదలగా అది నదిగా మారింది. ప్రణీత పాత్ర నుండి పుట్టడం వలన ఆ నదికి ప్రణీత అని, ప్రాణుల హితం కోసం బ్రహ్మ సృష్టించడం వల్ల ప్రాణహిత అని పిలువబడింది.

146. ప్రాణహితా నది భూమిపైన ఎక్కడ పుట్టి ఏ రాష్ట్రంను పవిత్రం చేస్తున్నది??
ప్రాణహితా నది వింధ్య పర్వతము నుండి పుట్టి దక్షిణంగా ప్రవహించి, గోదావరిలో కలిసి ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ ను పవిత్రం చేస్తున్నది.

147.  తామ్రపర్ణి నదికి గల మరొక పేరు ఏమిటి?  ప్రధానంగా ఈ నదీ స్నానం ఎక్కడ ఆచరిస్తారు? ఈ నది యొక్క పుష్కర స్నాన ఫలమేమి?
భీమరథి. తమిళనాడులో అంబాసముద్రం స్టేషను కు దగ్గరగా ఉన్న బాణతీర్థం వద్ద. మృత్యుదోషాలు, గ్రహ బాధలు తొలగుతాయి.

148. భీమరథికి ఆ పేరు ఎలా వచ్చింది?

త్రిపురాసుర సంహార సమయంలో శివుని (భీముడు) రథ చక్రాలు భూమిని చీల్చిన చోట ఒక నది పుట్టింది. భయంకరంగా (భీమమై)నడిచిన శివుని (భీముడు) రథం వలన ఆవిర్భవించింది గాబట్టి తామ్రపర్ణి నదికి భీమరథి అని పేరు వచ్చింది.

149. తుంగభద్ర ఏ నది యొక్క మరో రూపం?? ఏ రెండు రాష్ట్రాలలో ప్రవహించి ఎక్కడ సంగమిస్తోంది??
తుంగభద్ర సరస్వతీ నదికి మరో రూపం.
కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ప్రవహించి తుంగభద్రా నది అలంపురం ప్రాంతంలో కృష్ణానదిలో సంగమం అవుతున్నది.

150. తుంగభద్రా నదీ తీరంలోని ప్రసిద్ధ పుణ్య,గురు క్షేత్రాలు, శక్తి పీఠం ఏవి?
రావణగిరి (నేటి దావణగెరె) దగ్గర హరిహరక్షేత్రం, శృంగేరి, మంత్రాలయము, అలంపురం జోగుళాంబ

151. పుష్పభద్ర అని మరియొక పేరు ఉన్న సింధు నది సాక్షాత్తు ఏ నదీ స్వరూపం?? సింధు నదికి అధిక శ్రేష్ఠత ఎలా వచ్చింది?
విష్ణు పాదాల నుండి పుట్టిన గంగలో ఒక భాగమైన సింధు జలాలు తిరిగి ఆ స్వామి పాదాలే కడిగి (మార్కండేయుని ద్వారా) సింధూ నదీ జలాలలో కలిసి పోయాయి. అందువల్లనే సింధు గంగ కంటే శ్రేష్ఠమైన నదిగా ప్రసిద్ధికెక్కింది.

152. దేశ విభజన వల్ల సింధు నది పాకిస్థాన్ లోకి వెళ్లి పోయింది. ఈ నది పుష్కర స్నానానికి పెద్దలు ఏ మార్గాంతరాన్ని సూచించారు? సింధు నది పుష్కరాలు ఎప్పుడు వస్తాయి?
కాశీకి గాని, హరిద్వార్ గాని వెళ్లి గంగా నదిలో, సింధు నదీ పుష్కర సంకల్పం చెప్పుకొని స్నానం చేస్తే, సింధు గూడ గంగ లోని ఒక పాయే గాబట్టి ఆ పుణ్యం వారికి లభిస్తుంది. గురుడు కుంభరాశిలో ప్రవేశించినపుడు.

153. పూర్వం ఒక ఆబోతు కార్తిక మాసంలో శివాలయనికి 9 ప్రదక్షిణలు చేసింది. తెలియకుండా చేసిన ఆ కొద్ది పుణ్యం వల్ల తరువాతి జన్మలో ఒక మనువుకి తల్లి అయింది. ఆ మనువు పేరు ఏమిటి?
14 మంది మనువులలో 6 వ వాడు చాక్షుషుడు.(మార్కండేయ పురాణం)

154. భూతాష్టమి అని ఏ తిథి ని అంటారు?
కార్తిక మాసం లో కృష్ణపక్ష అష్టమి తిథిని భూతాష్టమి అంటారు. ఆ రోజు కాలభైరవ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు , విభూతి తో అభిషేకం చేయడం మంచిది.

155. శ్రీమద్రామాయణాన్ని గానము చేస్తూ మొదట ప్రచారం చేసిందెవరు?
కుశలవులు.

156. అయోధ్యా నగరం ఏ నది ఒడ్డున ఉన్నది?
సరయూ నది.

157. దశరథ మహారాజుకు శాంత అనే కూతురు మరియు, రామలక్ష్మభరతశత్రుఘ్నులు కొడుకులు ఉన్నారు. శాంత అనే కూతురుని ఒక రాజుకు దత్తత ఇచ్చాడు? ఆ రాజు ఎవరు?
దశరథ మహారాజు స్నేహితుడు అంగరాజు కు శాంత ను దత్తత ఇచ్చాడు.

158. త్రేతాయుగంలో దశరథ మహారాజు కూడా పుత్రసంతానం కోసం తిరుమల, కాంచీపురం వంటి క్షేత్రాలను దర్శించుకున్నాడు. ముఖ్యంగా తిరుమల లో ఏ తీర్థం లో స్నానం ఆచరించారు?
తిరుమల పుష్కరిణి

159. రామునికి ఆదిత్యహృదయం స్తోత్రమును ఉపదేశించిన ముని ఎవరు?
అగస్త్యముని

160. హనుమంతుడు సముద్రమును లంఘించుటకు ఎక్కిన పర్వతం పేరేమిటి?
మహేంద్రగిరి

161. సీతాన్వేషణ కోసం సుగ్రీవుడు తూర్పు దిక్కుకు పంపిన వానర సేనకు నాయకుడెవరు?
వినతుడు.

162. సుగ్రీవునికి, సీతాన్వేషణ కోసం పశ్చిమ దిక్కుకు పంపబడిన సుషేణునికి బంధుత్వమేమిటి?
మామగారు, తార తండ్రి.

163. హనుమంతుడు మొదలైన వానరులు చిక్కుకున్న బిలం (లోయ)లో వున్న తాపసి పేరేమిటి?
స్వయంప్రభ.

164. సముద్రమవతల వున్న రావణునిని, సీతను చూడగల్గుతున్నానని వానరులకు చెప్పిన పక్షి పేరేమిటి?
సంపాతి.

165. లక్ష్మణుని భార్యయైన ఊర్మిళ తండ్రి ఎవరు?

జనకుడు

166. జనకుడి తమ్ముడి పేరు ఏమిటి?
కుశధ్వజుడు.

167.భరత శత్రుఘ్నుల భార్యల పేర్లు?
మాండవి, శృతకీర్తి
168. పరశురాముడు శ్రీరామునికి యిచ్చి ఎక్కుపెట్టమన్న ధనుస్సు పేరేమిటి?
వైష్ణవ ధనుస్సు.

169.శ్రీరాముని వనవాసమునకు చిత్రకూటము తగినదని సూచించిన ముని ఎవరు?
భరద్వాజ ముని.

170.భరతుడు రాముని పాదుకలనుంచిన పట్టణమేది?
నందిగ్రామము

171.సీతను తీసుకుపోతున్న రావణునితో యుద్ధము చేసిన పక్షి ఎవరు?
జటాయువు

172.సీతాన్వేషణలో వున్న రామలక్ష్మణులు ఏ రాక్షసుని హస్తములలో చిక్కుకొనెను?
కబంధుని

173. రామసుగ్రీవుల మైత్రి ఎవరి సాక్షిగా జరిగెను?
అగ్ని సాక్షిగా

174. వాలి విసిరిన దుందుభి కళేబరం ఎవరి ఆశ్రమంలో పడెను?
మతంగముని

175. మతంగ మహర్షి శిష్యురాలు ఎవరు?
శబరి

176. సుగ్రీవుని రాజ్యాభిషేకము తర్వాత రామలక్ష్మణులు ఎక్కడ నివసించెను?
ప్రశ్రవణపురి

177.హనుమంతుడు సముద్రం దాటుతున్నపుడు విశ్రమించమంటూ ఆతిధ్యమిచ్చిన పర్వతం ఎవరు?

మైనాకుడు

178. హనుమంతుని శక్తిని పరీక్షించుటకు దేవతలు సముద్రంలో నియమించిన నాగమాత పేరేమిటి?

సురస

179. హనుమంతుడు లంకలో ఎంతమంది రావణుని కింకరులను వధించెను?

ఎనబై వేలమంది

180. హనుమంతుడు ఎవరి అస్త్రముచే బంధింపబడి రావణుని వద్దకు పోయెను?

ఇంద్రజిత్తు సంధించిన బ్రహ్మాస్త్రం

181. సుందరకాండము లో ఎన్ని సర్గలు ఉన్నాయి?

68

182. రావణుడి తండ్రి, తాత ఎవరు?

విశ్రవసు , పులస్త్యుడు

183. సీతజాడ తెలుసుకుని వచ్చిన హనుమంతునికి రాముడిచ్చిన బహుమతి?

ఆలింగన సౌభాగ్యం

184.సముద్రం దాటుటకు నూరు యోజనములు సేతువు నిర్మించిన వానర ప్రముఖుడి పేరేమిటి?

నీలుడు

185. ఇంద్రజిత్‌ను ఎవరు చంపారు?

లక్ష్మణుడు

186.సీతాదేవి స్వయంవర వేడుకకు రాముడిని, లక్ష్మణులను ఎవరు తీసుకెళ్లారు?

విశ్వామిత్రుడు

187. హిమాలయ పర్వతాలపై హనుమంతుడు రచించిన రామాయణం పేరు ఏమిటి?

హనుమద్ రామాయణం

188. సీతాదేవి తన పిల్లలకు జన్మనిచ్చింది ఎవరి ఆశ్రమంలో?

వాల్మీకి ఆశ్రమం

189. అహల్య, గౌతమ కుమారుడు ఎవరు?

శతానంద మహర్షి

190.శ్రీ రామచంద్రుడి చేత చంపబడిన మొదటి వ్యక్తి ఎవరు?

తాటకి

191.కుంభకర్ణను ఎవరు చంపారు?

శ్రీ రాముడు

192. వాలి ఎవరి అంశతో జన్మించెను?

దేవేంద్రుడు

193. సుగ్రీవుడు ఎవరి అంశతో జన్మించెను?

సూర్యుని అంశ

194.సుగ్రీవాదులు ఏ పర్వత ప్రాంతంలో నివసించు చుండెను?

ఋష్యమూక పర్వతం

195. రామలక్ష్మణ భరత శత్రుఘ్నులలో కవలలు ఎవరు ? వారి తల్లి పేరేమిటి?

లక్ష్మణ, శత్రుఘ్నులు- తల్లి సుమిత్ర.

196. రామలక్ష్మణ భరత శత్రుఘ్నులకు నామకరణము చేసిన మహర్షి ఎవరు?

వసిష్ఠుడు

197. బ్రహ్మదేవుని ఆవలింత నుండి పుట్టిన వానరుడెవరు?

జాంబవంతుడు

198. విశ్వామిత్రుని యజ్ఞానికి విఘ్నాలను కల్పిస్తున్న రాక్షసులెవరు?

మారీచ, సుబాహులు

199. విశ్వామిత్రుని ఆశ్రమం పేరు?

సిద్ధాశ్రమం

200. తాటకను శపించిన మహర్షి ఎవరు?

అగస్త్యుడు

201. శివుడు తన ధనుస్సును ఏ మహారాజు వద్ద వుంచెను?

దేవరాతుడు

202. శివధనుస్సును తయారు చేసినదెవరు?

విశ్వకర్మ

203. భరతుని మేనమామ పేరు ఏమిటి?

యధాజిత్తు

204. రాముని మిత్రుడు గుహుడు వుండే ప్రాంతమేది?

శృంగిబేరపురం

205. దశరథ మహారాజు గారి తండ్రి ఎవరు?

అజ మహారాజు

206. అత్రి మహర్షి భార్య ఎవరు?

అనసూయ దేవి

207.పరశురాముడి తల్లిదండ్రులు ఎవరు?

జమదగ్ని, రేణుకాదేవి

208. గుహుడు నివసించే శృంగిబేరపురం ఏ నది ఒడ్డున ఉంది?

గంగా నది

209. సూర్యుడిని పట్టుకోవడానికి ప్రయత్నించినప్పుడు హనుమంతుడిని ఎవరు వజ్రాయుధంతో కొట్టారు?

ఇంద్రుడు.

210. మేఘనాధుడి కి ఇంద్రజిత్ అనే పేరు ఎలా వచ్చింది?

ఇంద్రుడిని జయించడం వలన

211. శ్రీ వేంకటేశ్వర స్వామి సుప్రభాతం లోని

"వినా వేంకటేశం న నాథో న నాథః

సదా వేంకటేశం స్మరామి స్మరామి

హరే వేంకటేశం ప్రసీద ప్రసీద

ప్రియం వేంకటేశం ప్రయచ్ఛ ప్రయచ్ఛ!!

అనే శ్లోకం ఎవరు వ్రాసారు?

శ్రీ మార్కండేయ మహర్షి

212. ఆ పై శ్లోకము ఎక్కడ వ్రాసారు?

తిరుమల శ్రీ స్వామి పుష్కరిణి తీర్థంలో ఆ" వినా వేంకటేశం న నాథో...." శ్లోకం వ్రాసారు.

213. తిరుమల క్షేత్రానికి క్షేత్ర పాలకుడు ఎవరు?

శివుడు

214.పురాణాలలో కూడ కపిల తీర్థం , అక్కడ ఉన్న నవగ్రహాల ప్రస్తావన ఉంటుంది.

కపిల తీర్థ క్షేత్రం లో ఉన్న నవగ్రహాల ప్రాముఖ్యం ఏమిటి?

కపిల తీర్థంలో ఉన్న నవగ్రహాలు రూపం ధరించి అక్కడ వెలిసారు. అందుకే అక్కడ నవగ్రహాలకు చేసే పూజ వల్ల విశేష ఫలితం వస్తుంది

215. అమ్మవారి పరిపూర్ణ అనుగ్రహం పొందడం కోసం పెద్దలు దేవీ భాగవతం వినమని చెబుతారు. ఈ శ్రీమద్దేవీ భాగవతమును ఎన్ని వేల శ్లోకాలలో వ్యాసుడు వర్ణించాడు?

18000

216. శ్రీ దేవీ మద్దేవీభాగవతం ఎన్ని స్కంధాలుగా ఉంటుంది?

12

217. ఏ శుభకార్యం జరిగినా ముఖ్యంగా గృహప్రవేశ మరియు శంఖుస్థాపన సమయం లో పెద్దలు తప్పక అమ్మవారికి సంబంధించిన ఒక పారాయణము చేయమని చెబుతారు. ఆ పారాయణము చేస్తే ఇంట్లో ఉన్న వాస్తు దోషాలు తొలగి సకల శుభాలను పొందుతాము. ఆ పారాయణము ఏమిటి?

అమ్మవారి నివాస స్థానం అయిన మణిద్వీప వర్ణనము పారాయణము చేయాలి

218. ఆ పారాయణము ఏ పురాణము లో ఉంటుంది?

శ్రీ దేవీ భాగవతం లో ఉంటుంది

219. మణిద్వీప వర్ణనము అనగా చాలా మంది తెలుగులో పాట లాగా చదువుతున్నారు. అసలు వ్యాస కృత సంస్కృత మణిద్వీప వర్ణన ఎన్ని శ్లోకాలలో ఉంటుంది.

వ్యాస విరచిత శ్రీ మద్దేవీ భాగవతము 18,000 శ్లోకాలు 12 స్కంధాలుగా ఉంటుంది. ప్రతి స్కంధము చిన్న అధ్యాయాలతో కూడి ఉంటుంది. మణిద్వీప వర్ణన 12 వ స్కంధంలో 10,11,12 అధ్యాయాలతో 283 శ్లోకాలుగా ఉంటుంది.

220.సంస్కృత శ్లోకాలు చదవడం కష్టమైన వారు ఏమి చేయచ్చు?

283సంస్కృత శ్లోకాలు పారాయణము చేయడం కష్టమైన వారు పెద్దల చేత పారాయణము చేయించుకోవచ్చు. అలా కూడా కుదరనప్పుడు 283శ్లోకాలు పారాయణము రికార్డ్ చేసినవి కూడా వినవచ్చును.

కార్యసిద్ధి కోసం పఠించవలసిన *శ్లోకం

"త్వమస్మిన్ కార్యనిర్యోగే ప్రమాణం హరిసత్తమ హనుమన్ యత్నమస్థాయ దుఃఖ క్షయకరోభవ".

221."శృంగిబేరపురే సూతం గంగాకూలే వ్యసర్జయత్ । గుహ మాసాద్య ధర్మాత్మా నిషాదాధిపతిం ప్రియమ్ " ।

(వాల్మీకి రామాయణం - బాలకాండ -1 వ సర్గ 29 వ శ్లోకం)

శ్రీరాముడు వనవాసానికి వెళుతూ శృంగిబేర పురము లో గుహుడిని దగ్గర కి సీతా లక్ష్మణ సమేతంగా వెళుతాడు.

శృంగిబేర పురము యొక్క ప్రస్తుత నామము మరియు అక్కడికి చేరు మార్గము?

శృంగిబేర పురము కాలాంతములో శింగరోర్ గ పిలువబడుచున్నది, ఇది ప్రయాగకి 40-45 km దూరంలో "లక్నో రోడ్" లో వుంది. ప్రయాగ/లక్నో నుండి by road చేరవచ్చు.

222. నందిగ్రామే కరోత్ రాజ్యం రామాగమనకాంక్షయా I గతే తు భరతే శ్రీమాన్ సత్యసంధో జితేంద్రియః I

(వాల్మీకి రామాయణం - బాలకాండ -1 వ సర్గ 39 వ శ్లోకం)

శ్రీరాముని వనవాస కాలంలో నందిగ్రామము అనే ఊరిలో భరతుడు నివసించి రాజ్యాన్ని పాలించాడు .

నందిగ్రామము ప్రస్తుత నామము మరియు అక్కడికి చేరు మార్గము?

నందిగ్రామము ప్రస్తుత నామము "రామ్ మిలాప్ మందిర్". ఇది కామాద్ గిరి ప్రదక్షిణ చేయు మార్గంలో వస్తుంది. చిత్రకూటం నుండి by road చేరవచ్చు. అలహాబాద్ నుండి చిత్రకూటం - రామ్ మిలాప్ మందిర్ చేరవచ్చు.

తీవ్ర అనారోగ్యము లేదా ఎముకలు విరిగినప్పుడు మరియు ప్రమాదాలు కలగకుండా ఉండుటకు. వాల్మీకి రామాయణం లోని ఈ శ్లోకం చదవాలని శాస్త్రం.

శ్లో॥

సర్వథా క్రియతాం యత్నః సీతామధిగమిష్యథ పక్షలాభో మమాయం వః సిద్ధిప్రత్యయకారకః

श्लोका-

सर्वथा क्रियताम् यत्नःसीतामधिगमिष्यधपक्षलाभो ममायम् वःसिद्दि प्रत्ययकारकः

223. చిత్రకూటము యొక్క ప్రస్తుత నామము మరియు అక్కడికి వెళ్ళు మార్గము.?

చిత్రకూటము యొక్క ప్రస్తుత నామము "చిత్రకూట్ ధామ్", అక్కడికి RTC బస్సులు అలహాబాద్, కాన్పూర్, సత్నా,ఝాన్సి నుండి వున్నాయి. చిత్రకూట్ కి దగ్గర రైల్వేస్టేషన్ కార్వి 8 km. దూరం.

By air :- Allahabad నుండి135 km దూరం, వారణాసి నుండి 275km.MP లోకి వస్తుంది, UP border.

224. దండకారణ్యం యొక్క ప్రస్తుత నామము మరియు అక్కడికి వెళ్ళు మార్గము?

దండకారణ్యం యొక్క ప్రస్తుత నామము "దండకారణ్యం" దండక అనే రాక్షసులు పరిపాలన క్రింద వుండే అరణ్యం. మధ్య- తూర్పు భారత్ దేశం లో200 miles(ఉత్తరం నుండి దక్షిణంకి, 300 miles పడమర నుండి తూర్పు కి వ్యాపించి వుండి, ఛత్తీస్గఢ్, ఒడిష్షా, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో వ్యాపించి యున్న పెద్ద అడవి ప్రాంతం.

225. జనస్థానము యొక్క ప్రస్తుత నామము మరియు అక్కడికి వెళ్ళు మార్గము.

జనస్థానము అనేది రామాయణం కాలంలో గోదావరి నది ఒడ్డున వుండేదండకారణ్యంలో ఒక  భాగం, అంటే ప్రస్తుతం నాసిక్ పట్టణమే. నాసిక్ లో పంచవటికూడ వుంది. ఇది నాగ్పూర్ - ముంబాయి రైలు మార్గం లో నాసిక్ రోడ్ స్టేషన్ దిగవలెను.కాలాంతరంలో నాసిక్ గ మారింది.

226 .పద్మసరస్సు యొక్క ప్రస్తుత నామము మరియు అక్కడికి వెళ్ళు మార్గము.?

పద్మసరస్సు రామాయణంలో లేదు. పంపా సరస్సు వుంది, దీని సమీపంలో ఋష్యమూక పర్వతం వుంది.కర్ణాటక లో కొప్పాల్ జిల్లా హంపి దగ్గర.హోస్పేట రైల్వేస్టేషన్ నుండి అనెగుంది కి బస్సు వున్నాయి,అనెగుంది నుండి షేర్ ఆటో ద్వారా పంపాసరస్సు చేర వచ్చు. హంపి నుండి కూడా అనెగుంది 3 km auto ద్వారా చేర వచ్చును.

227. 14 సం|| వనవాసం అయ్యాక శ్రీ రామ చంద్రుడు సీతా సమేతంగా పట్టాభిషిక్తుడై ఎన్ని సంవత్సరాలు రాజ్యాన్ని పాలించాడు?

దాదాపు 11,000సం|| శ్రీరాముడు  రాజ్యాన్ని పాలించారు. అంటే  దాదాపు 10,000 సం||  సీతామాత తో కలిసి శ్రీరామ చంద్రుడు ఉన్నాడు.దశ వర్ష సహస్రాణి దశవర్ష శాతానిచ (బాలకాండ-1 సర్గ)

228. ఎన్నో వేల సం|| రామరాజ్యము సుభిక్షముగా కరువు కాటకాలు లేకుండా సీతారాములు పాలించారు. భూలోకంలో  సీతారాముల అవతారం చాలించడానికి ఎన్ని సం|| ముందు వాల్మీకి ఆశ్రమంలో సీతామాత నివసించింది?

సీతామాత "రసాతలము " కెళ్ళేటప్పటికి, 10 వేల సంవత్సరములు పరిపాలన అయింది. కుశలవుల వయస్సు అప్పటికే 12 సం" పూర్తిఅయింది. అంటే 9087 సంవత్సరాల పరిపాలనా నంతరము  సీతామాత వాల్మీకి మహాముని ఆశ్రమంలో అడుగిడి యుండును అని తెలియుచున్నది.

229. కిష్కింధ యొక్క ప్రస్తుత నామము మరియు అక్కడికి వెళ్ళు మార్గము.

హంపి, తుంగభద్ర  నది పరిసర ప్రాంతాలే అప్పటి కిష్కింద. హోస్పేట రైల్వేస్టేషన్ - అచ్చటనుండి అనెగుంది - బస్సులో. అనెగుంది నుండి షేర్ ఆటో ద్వారా పంపాసరస్సు, ఋష్యమూక పర్వతం మొ" చూడవచ్చును. హంపి కొప్పాల్ జిల్లా కర్ణాటక రాష్ట్రంలో వుంది. హంపి పరిసర ప్రాంతములే ఆనాటి కిష్కంద.

230. లంక యొక్క ప్రస్తుత నామము మరియు అక్కడికి వెళ్ళు మార్గము.

నేటి శ్రీలంక ఆనాటి రావణలంక. రామాయణ టూర్ పేకేజస్ ద్వారా, శ్రీలంక టూర్ వెళితే అందులో 13 ముఖ్యమైన రామాయణంకి సంబంధించిన స్థలములను,( 7 రోజులు, 6 రాత్రులు) చూచిరావచ్చును.

231.భరద్వాజ ఆశ్రమం యొక్క ప్రస్తుత నామము మరియు అక్కడికి వెళ్ళు మార్గము.

భరద్వాజ ఆశ్రమం ప్రయాగలో వుంది. వారణాసి నుండి 120 km. బస్సు లో చేరుకోవచ్చు.

232.వాల్మీకి ముని ఆశ్రమం యొక్క ప్రస్తుత నామము మరియు అక్కడికి వెళ్ళు మార్గము.

వాల్మీకి ఆశ్రమం బ్రహ్మావర్తం లోని కోసల దేశంలో వుండేది. ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్ లోని బిత్తూరు. కాన్పూర్ నుండి 20

km ప్రయాణం. కొందరి ప్రకారం ఆశ్రమం భారత - నేపాల్ సరిహద్దు చిత్వన్  లో వుంది. బాల్మీకి నగర్, బీహార్ నుండి 6km చేరుకోవచ్చు

234. ఆంజనేయ స్వామి భవిష్యత్ బ్రహ్మ అవుతాడని ఎవరు వరం ఇచ్చారు?

శ్రీ రాముడు వరమిచ్చాడు

235. ఆ వరం ఏ సందర్భం లో ఇచ్చారు?

శ్రీ రామ ముద్రిక కోసం బ్రహ్మ లోకాన్ని దర్శించినప్పుడు

236. ఎన్నో వేల జన్మల తపస్సు, కోట్ల మంత్రజపం చేసిన వారు మాత్రమే శ్రీరామ చరితమును సంపూర్ణం గా వినగలరు అని ఫలశ్రుతి.  అంతటి గొప్ప ఆది కావ్యాన్ని అందించిన ఆదికవి ఎవరు?

ఆదికవి వాల్మీక మహర్షి

237. మొదట రామాయణమును ఎవరు ఎవరికి చెప్పారు?

బ్రహ్మ దేవుడు నారాదునికి, నారదుడు వాల్మీకి మహర్షికి

238. తులసీ దాసు రచించిన రామాయణము పేరు ఏమిటి?

శ్రీరామచరితమానస్

239. సంసార సాగరంలో మునిగి ఉన్న  తులసీ దాసుకు కనువిప్పు కలిపించిన అతని భార్య పేరు ఏమిటి?

రత్నావళి

240. వాల్మీకి మహర్షి తో ఉన్న శిష్యుని పేరు ఏమిటి?

బరధ్వాజ మునీంద్రులు

241. క్రౌంచ పక్షుల జంటని బోయవాడు బాణం వేసి చంపినపుడు వాల్మీకి మహర్షి నుండి వెలువడిన శ్లోకము ఏమిటి?

मा निषाद प्रतिष्ठां त्वमगमः शाश्वतीः समाः।यत्क्रौञ्चमिथुनादेकमवधीः काममोहितम्॥
మా నిషాధ ప్రతిష్ఠాంత్వ మగమః శాశ్వతీ సమాహః యత్రౌంచ మిధునాదేక మవధీః కామమోహితం!

242. పక్షిని చంపిన బోయవాడ్ని చూసి వాల్మీకిమహర్షి నుండి ఈ శ్లోకం వచ్చింది. రామాయణము ఈ శ్లోకం తో మొదలు అయింది అని కొందరు పెద్దలు అంటారు. ఈ శ్లోకము ప్రత్యేకత ఏమిటి?

మా నిషాధ ప్రతిష్ఠాంత్వ మగమః శాశ్వతీ సమాహః యత్రౌంచ మిధునాదేక మవధీః కామమోహితం!

మగ క్రౌంచ పక్షి చనిపోగానే ఆడపక్షి - జంటని ఎడబాయక బాధతో దానిచుట్టూ ప్రదక్షిణ చేస్తూ శోకిస్తుంది. ఆ దృశ్యం చూసి హృదయం ద్రవించిన వాల్మీకికి కరుణ, ఆక్రోశం హృదయంలో జనిస్తుంది. కొన్ని వాక్యాలు ఆయన ప్రమేయం

లేకుండానే వెలువడుతాయి. అవి 4 పాదాలు కలిగి, ఒక్కొక్క పాదంలో 8 అక్షరాలు వుండటం అది ఒక శ్లోక మవ్వడం విశేషం.

ఒక శ్లోకం లో 2 అర్థాలు ఉండటం మరింత విశేషం

1.ఓరీ బోయవాడా! జంట గా ఉన్న క్రౌంచ పక్షిని చూసి చంపిన నీవు ఎక్కువకాలం కీర్తితో జీవించలేవు .

2. మా నిషాధ ( మా - లక్ష్మి , నిషాధ - భర్త , క్రౌంచ మిథునం - కామం తో ఉన్న రాక్షస దంపతులలో ఒకరిని , అవధి - సంహరించిన నీ కీర్తి ఎక్కువ కాలం ఉండు గాక ) .

లక్ష్మి వల్లభుడైన ఓ శ్రీ మహావిష్ణు ప్రభో! కామంతో మెలుగుతున్న రాక్షస దంపతులలో ఒకరైన రావణుడిని సంహరించిన నీ కీర్తి శాశ్వతం గా ఉండుగాక..

243. ఈ శ్లోకం నిత్యం స్మరిస్తున్న వాల్మీకికి బ్రహ్మదేవుడు ఎందుకు కనిపించాడు?

విచారిస్తున్న వాల్మీకి మహర్షి చెంతకు బ్రహ్మ దేవు డరుదెంచి, ఇదంతా ఆయన లీలేనని, వాల్మీకి హృదయం లో కరుణ ఉప్పొంగడం, మానిషాధ ప్రతిష్టాంత్వ... శ్లోకం వెలువడటం కూడా ఆయన సంకల్పానుసరమే జరిగిందని, నీవు ఆ శ్లోకం యొక్క వ్యాకరణం, చందస్సు ననుసరించి రామాయణ కావ్యం రచన చెయ్యి అని, ఆకావ్యం లో నీవు వ్రాసే శ్లోకాలు యధాతథ మౌతాయని, నీకీర్తి రామాయణం వున్నంత వరకు బ్రహ్మలోకంలో విహరించ గలవని - అది తెలుపుటకే ఇచ్చటికి వచ్చానని తెలిపెను బ్రహ్మదేవుడు.

244. సప్త మోక్షపురములలో అయోధ్యా ఒక్కటి. అయోధ్య అంటే అర్థం ఏమిటి? ఎందుకు ఆ రాజ్యానికి ఆ పేరు వచ్చింది.

అయోధ్య- సూర్యుని కుమరుడైన వైవస్వత మనువు చేత నిర్మింపబడినది కాబట్టి అంత పవిత్రమైనది. శత్రువులెవరిచేతా ఓడింప బడని నగరం అని ఆ నగర చరిత్ర. అందుకే దాన్ని "అయోధ్యా" అన్నారు.

245. దశరథ మహారాజుకు దశరథ అని ఎందుకు పేరు వచ్చింది?

దశరథ మహారాజు యవ్వనంలో మంచి శౌర్య, పరాక్రమాలు కలిగిన మహారథుడట,యుద్ధంలో ఒకేసారి 10 రథాలలో తిరిగుతూ,తన రథ సారధిని, గుర్రాలను,ఏనుగులనూ కాపాడుతూ, శత్రువులతో యుద్ధం చేసేవారట. అందువలన ఆయనికి "దశరథ" అనేపేరు వచ్చింది.

246. విశ్వామిత్రుడు రామునికి మొదట ఇచ్చిన రెండు విద్యలు ఏమిటి? వాటి ప్రయోజనం ఏమిటి?

బల, అతిబల అనే రెండు విద్యలు, వీటివల్ల ఆకలి, దప్పికలు, అలసట మానవుల కున్నట్లుగ వుండవు. ఈ విద్యలను జపం జేసిన వారిని రాక్షసులు - రాత్రులందు నిద్రించు సమయంలో కూడా శరీరానికి హాని తలపెట్టలేరు. ఆ విద్యలు శరీరంలో వుంటూ రక్షణ కల్పిస్తాయి.

247. విశ్వామిత్రుడు రామలక్ష్మణులతో కలసి అడవిలో వెళుతూ అంగదేశం లో శివుడు తపస్సు చేసిన ఆశ్రమం గురించి చెబుతాడు. ఆ రాజ్యానికి అంగ దేశం అని ఎందుకు వచ్చింది? విశ్వామిత్రుడు తపస్సు చేసుకుని యాగాన్ని నిర్వహిస్తున్న ఆశ్రమం పేరు ఏమిటి? ఎందుకు ఆ పేరు వచ్చింది.

మన్మధునికి "అనంగుడు" అనే పేరు కూడా వున్నది. శివుని చేత భస్మం అయ్యేటపుడు అతని శరీరం భస్మమై అచ్చట పడుటవలన అది "అంగ" దేశమని పిలవబడుచున్నది. ఈ దేశాన్నే మహాభారతం లో దుర్యోధనుడు కర్ణునికి అంగ రాజ్యం ఇచ్చి పట్టాభిషిక్తునిగా జేస్తాడు.

సిద్ధాశ్రమం. గతంలో అచ్చట కశ్యపుడు, అదితి ఇద్దరూ మహావిష్ణువుగురించి- తనకుమారులైన ఇంద్రాది దేవతలును బలిచక్రవర్తి నుండి కాపాడుటకై, స్వయంగ విష్ణువే వారి గర్భమునందు ఉపేంద్రుడై జన్మించి, బలి నుండి విముక్తి కలగజేయాలనే సంకల్పంతో, అచ్చట తపమాచరించి సిద్ధి పొందారు. బలి యొక్క యజ్ఞ వాటిక, మహావిష్ణువు ఉపేంద్రుడై బలిని పాతాళానికి అణగ ద్రొక్కి కటాక్షించిన స్థలమగుట వలన మరియు శ్రీమహా విష్ణువే అక్కడ తపస్సు చేసి సిద్ధి పొందాడు కాబట్టే "సిద్ధాశ్రమము" అనే పేరువచ్చినది. అంటే అనుకున్న కోరికలు సిద్ధించుట, జ్ఞానమును కూడా సిద్ధించు స్థలముగా అయివున్నది.

248. విశ్వమిత్రునికి గాధేయుడు అని ఎందుకు పేరు వచ్చినది?

బ్రహ్మ మానస పుత్రుడు కుశుడు. అతనికి కుశాంబుడు,కుశనాభుడు, అదూర్తరజసుడు, వసువు అనే 4 గురు కుమారులు, వీరిలో కుశనాభుడికి గాధి, గాధి కుమారుడు విశ్వామిత్రుడు. గాధి కుమారుడు కాబట్టి గాధేయుడు అని పిలుస్తారు.

249. గరుత్మంతుని సోదరి మరియు 60,000 మంది సగరులకు తల్లి ఎవరు?

సగర చక్రవర్తికి - కేసిని, సుమతి అని ఇద్దరు భార్యలు. సుమతి గరత్మంతుని సోదరి. వీరు పుత్రసంతానమై హిమాలయం లోని బృగుప్రవణం లో తపమాచరిస్తారు. బృగు మహర్షి ఆశీర్వాద ఫలితంగ కేసినికి - అసమంజసుడు, సుమతికి- 60000 మంది సగరులు ఉధ్భవించిరి.

250. శివ ధనుస్సు ను ఏ సమయం లో శివుడు ఉపయోగించాడు? ఆ తరువాత దేవతలు ఏ మహా రాజు కు ఇచ్చారు?

దక్షయజ్ఞ ఆవిర్భాగము నాడు సతీదేవి మరణించిన కారణం చేత శివుడు "శివధనుస్సు" ను ధరించి దేవతల తలలను ఖండించాలనుకుంటాడు. దేవతలు ప్రార్థించగా, క్షమించి ధనుస్సును నిమి వంశంలోని "దేవరాతుడు" అనే రాజుదగ్గర వుంచాడు.

251. జనకుని సోదరుడు ఎవరు? ఆయన ఏ రాజ్యానికి రాజు. వారి పిల్లల పేర్లు ఏమిటి?

జనకుని సోదరుడు కుశధ్వజుడు , ఈయన సాంకాశ్యనగరమునకు రాజు.పిల్లల పేర్లు- ఊర్మిళ, మాండవి, శృతకీర్తిలు. వీరిని వరుసగా లక్ష్మణ, భరత, శత్రుఘ్ను ల కిచ్చి వివాహం జరిపించారు.

252. సీతారామ కళ్యాణములో భాగంగా ఇరు వంశ చరిత్ర చెప్పడం ఆరంభించారు. రామ వంశ వృక్షం ఎవరు చెప్పారు? ఆ అయోధ్యా రాజుల పేర్లు ఏమిటి?

వసిష్టుడు ఇక్ష్వాకు వంశ రాజుల పరంపర చెప్పాడు. - బ్రహ్మ-మరీచి -కశ్యపుడు-వివస్వంతుడు-వైవస్వతుడు-ఇక్ష్వాకు -కుక్షి- వికుక్షి- బాణుడు-అనరణ్యుడు-పృధువు- త్రిశంకువు - దుందుమారుడు-యువనాశ్వుడు-మాంధాత -సుసంధి- ధ్రువ సంధి - భరతుడు- అసితుడు- సగరుడు- అసమంజుడు -అంశు మంతుడు- దిలీపుడు-భగీరథుడు- కకుత్ స్థుడు -రఘువు- ప్రవృద్ధుడు (కల్మాష పాదుడు) - శంఖనుడు- సుదర్శనుడు- అగ్ని వర్ణుడు - శీఘ్రగుడు- మరువు - ప్రశుశుక్రుడు- అంబరీషుడు- నహుషుడు -- యయాతి - నాభాగుడు - అజుడు-దశరథుడు - రామలక్ష్మణ శత్రుఘ్నులు

253.సీతామాత వంశ వృక్షం ఎవరు చెప్పారు? ఆ మిథిలా నగర రాజుల పేర్లు ఏమిటి?

జనక వంశం గురించి జనకుడు తెలుపడం. మిథిలా నగర రాజులందరినీ జనకుడు అనడం ప్రతీతి. నిమి - మిథి - ఉదావసుడు- నందివర్థునుడు -సుకేతుడు- దేవరాతుడు- బృహద్రథుడు- మహావీరుడు- సుధృతి - దృష్టకేతువు-హర్యస్వుడు- పరువు- ప్రతింధకుడు - కీర్తి రథుడు- దేవమీడుడు - విభుదుడు- మహీధ్రకుడు - కీర్తిరాతుడు-మహారోముడు- స్వర్ణ రోముడు- హ్రస్వ రోముడు - జనకుడు, కుశధ్వజుడు.

254. సీతారాముల ఆదర్శ దాంపత్యానికి మెచ్చి పెద్దలు సీతారాముల కల్యాణ శ్లోకాన్ని పెళ్లి పత్రికలలో వేయడం సంప్రదాయంగా పెట్టుకున్నారు. అంతటి గోప్ప శ్లోకం ఏమిటి? అందులో ఉన్న విశేషం ఏమిటి?

జానక్యాః కమలామలాంజలి పుటే యాః పద్మరాగాయితాః
న్యస్తాః రాఘువ మస్తకే చ విలసత్ కుంద ప్రసూనాయి తాః
స్రస్తాఃశ్యామలకాయ కాంతికలితాఃయాః ఇంద్ర నీలాయితాః
ముక్తాఃతాఃశుభదాః భవంతు భవతాం శ్రీరామ వైవాహికా!!

ఇందులో వున్న విశేషం :- సీతారాముల కళ్యాణానికి మంచిముత్యాలు తలంబ్రాలు ఆనందోహాలతో ఒకరినెత్తిమీదఒకరు పోసుకుంటుంటే అవి సీతామాత దోసిల్లోఎర్రగాఉన్నాయట. రామునితలమీదపడగానే నల్లగామారుతున్నాయట. అవిరామునిశరీరంమీదికిజారగానే నీలిరంగులోకి మారుతున్నాయట. ఇది విచిత్రంగాలేదూ! కాని అలా మారడానికికారణం సీతామాత చేతులు ఎరుపుగనుక ఆముత్యాలు ఆమెచేతిలో ఎర్రగాఉన్నాయి.రామునిజుట్టు నలుపుగనుక తలమీదపడగానే నల్లగా కనిపించాయి. రాముడు నీలమేఘశరీరుడు

గనుక అతనిదేహంమీద పడగానే నీలంరంగులో కనిపిస్తున్నాయి. ఆపుణ్యమూర్తుల తలంబ్రాలు మనకు , నూతన వధూవరులను శుభము కలుగజేగాక అనే ఆశీస్సు బాహ్యార్థం

255. 60,000 సగర కుమారులు కపిల మహర్షి శాపం చేత దుర్మరణం పొందారు. వారికి సద్గతులు కలగలేదని వారికి ముక్తి పొందే మార్గం స్వర్గంలో ఉన్న గంగా(మందాకినీ) నదిని భూలోకానికి తీసుకురావడమే అని ఎవరు సలహా ఇచ్చారు?

అంశుమంతుడికి , 60,000 మంది సగరుల మేనమామ అయిన గరుత్మంతుడు గంగను భూలోకానికి తీసుకువస్తే గాని వారికి విముక్తి కలగదు అని చెబుతాడు.

256. భగీరతుని పితృభక్తికి మెచ్చిన శివుడు గంగా నదిని తన తలనుండి భూమి పైకి పడినప్పుడు 7 పాయలుగా చీలింది. ఆ చీలిన నదుల పేర్లు ఏమిటి?

హ్లాదినీ, పావనీ, నళినీ అనే 3 నదులు తూర్పుదిక్కుగా ప్రవహించాయి. సుచక్షువు, సీత, సింధు అనే మూడు నదులు పడమరగా ప్రవహించాయి. ఏడవది, ఆఖరిది అయిన ప్రవాహము భగీరథుని అనుసరించును.

257. గంగా నదికి జాహ్నవి అని ఎందుకు పేరు వచ్చింది?

ఏడవ ప్రవాహము అయిన గంగ భగీరథుని వెనుక పరవళ్ళుత్రొక్కుతూ, గొప్ప గొప్ప శబ్దము చేసుకుంటూ వస్తుండగా, జహ్నుముని ఆశ్రమం మీదుగా ప్రయాణం చేయవలసి వచ్చింది. ఆ సమయానికి జహ్ను ముని యాగం చేస్తున్నారు, దానికి కావలసిన ద్రవ్యము ఆశ్రమం బయట వుండగా, గంగా జలముతో ఆయన యజ్ఞవాటిక, ద్రవ్యము అంతా మునిగి పోతుంది. జహ్నుముని కోపంతో గంగ గర్వమును అణచదలచి, చేతిలోకి తీసుకుని ఒక్క ఆపోసనంలో మింగేస్తాడు. దాన్ని తిలకించిన భగీరథుడు, దేవతలు ఆశ్చర్యపోతారు. వారు ఆయన్ను భక్తితో వేడుకొనగా, మళ్ళీ చెవి ద్వారా గంగను వదులుతాడు. జహ్ను ముని చెవి నుండి ఉద్భవించినది కనుక అప్పటినుండి గంగని జాహ్నవి, జహ్నుసుత అనికూడా పిలుస్తారు.

258. దేవతలు 33 కోట్లు మంది అని అంటారు. ఆ సంఖ్య ఎందుకు పెరగదు?

దేవతల అందరికీ పార్వతీ దేవి శాపం ఇవ్వడం కారణం చేత వారికి సంతానం కలగదు. అందుకే దేవతల సంఖ్య పెరగదు.

259.గంగ, ఉమ హిమవంతునికి, మేనా దేవికి కూతుళ్లగా పుట్టారు. గంగ స్వర్గంలో నదిగా ఎలా అయింది?

గంగను దేవ లోకంలో నదిగా ప్రవహించేట్లు చేయమని హిమవంతుని దేవతలు కోరుతారు. వారి కోరిక మేరకు గంగ ఆకాశంలో మందాకిని అనే నదిగా మారి ప్రవహిస్తుంటుంది.

259. భోజనం చేసే ముందు ఆపోశన పట్టి ఉపనయనం అయినవారు గాయత్రీ మంత్రం తో ఉపనయనం కాని వారు భగవన్నామము చెప్పి భోజనం చేస్తారు . ఆపోసన అంటే అర్థము ఏమిటి?

ఆపః అనగా నీరు , అశన అనగా ఆహారం. .ఆపోశనము అనగా నీటిని మొదట ఆహారంగా స్వీకరించడం.

260. పాలు, కొబ్బరి నీళ్లు, పులిహోర మరియు ఇతర పులుపు పదార్థాలను ఏ పాత్రలలో ఉంచరాదు?

రాగిపాత్ర లో పాలు, పెరుగు, కొబ్బరి నీళ్లు, పులుపు వంటి మొ|| పదార్థాలు ఉంచడం వల్ల రసాయన చర్య జరిగి ఆహారం విషము గా తయారవుతుందని శాస్త్రం. అందుకే పాలతో అభిషేకానికి లేదా తీర్థం ఇవ్వడానికి కూడా రాగి పాత్రని వాడరు.

261. ఇక్ష్వాకు వంశస్తుల ధ్వజము ఏమిటి?

కోవిదార ధ్వజం (ఎర్ర చందనం చెట్టు)

262. భరతుని తాత పేరు ఏమిటి? వారిది ఏ రాజ్యం?

అశ్వపతి, కేకేయ దేశం

263.భరతుడు పెళ్లి అయ్యాక ఎన్ని రోజులు కేకేయ దేశం లో ఉన్నారు?

12 సంవత్సరాలు

264. భరతుని మేన మామ పేరు ఏమిటి?

యుధాజిత్

265. శ్రీ సీతారాముల కల్యాణం అయ్యాక అయోధ్యా నగరం లో ఎన్ని సం|| ఉన్నాక వనవాసముకు వెళ్లారు?

12 సంవత్సరములు

266. పాంచాలీ రాజ్యము ను పంజాబ్ గా ప్రస్తుతం పిలుస్తున్నాము. ఎందుకు ఆ పేరు వచ్చింది.?

సుధామ, హ్లాదిని (గంగ మాత ఒక పాయ), శతధృ ( నేటి సట్లేజ్), రావి, బియాస్

అనే పంచ నదుల మధ్య వున్న దేశము కాబట్టి దాన్ని పాంచాల (అప్పటి ) రాజ్యం అని పిలువబడినది.

267. శ్రీరాముని జన్మ నక్షత్రం, తిథి, లగ్నం ఏమిటి?

*పునర్వసు నక్షత్రం, నవమి,కర్కాటక లఘ్నం*.

268. భరత, లక్ష్మణ శత్రుఘ్నుల నక్షత్రం ఏమిటి?

భరతుడు :- పుష్యమిలక్ష్మణ, శత్రుఘ్నులు :- అశ్లేష

269. " సీత"అని పేరు సీతా దేవికి ఎందుకు జనకుడు పేరు పెట్టాడు?

నాగలితో భూమిని (యజ్ఞానికి) దున్నుతుండగా జనకునికి చిన్న పాప కనపడింది.. నాగలి అంచుకు తగిలి దొరికిన బాలకాబట్టి సీత అని పేరు పెట్టాడు జనకుడు.(సంస్కృతం లో నాగలి అంచుని సీత అంటారు)

270. శ్రీరాముడు వనవాసానికి వెళుతూ బంగారు ఆభరణాలు ఏవీ వేసుకోకుండా ముని లాగా వస్త్రాలు ధరించి వేళ్ళాడని మనకు తెలుసు. మరి భరతుడు కోరగా బంగారు పాదుకలు ఎలా ఇచ్చాడు? శ్రీరామునికి ఆ

పాదుకలుఎక్కడివి?

వశిష్ఠుడు బ్రహ్మజ్ఞాని. తనకి ముందు జరిగే విషయం తెలుసు కాబట్టి ముందు జాగ్రత్తగా  బంగారు పాదుకలను చేయించి తనతో కూడ తీసుకెళ్ళాడు. భరతుడు పాదుకాలైన ఇమ్మనగా వశిష్ఠుడు ఇచ్చిన బంగారు పాదుకలని శ్రీరాముడు ధరించి  భరతునకిచ్చెను. రాముని దగ్గర ఎటువంటి బంగారు పాదుకలు లేవు.

271. చిత్రకూటం లో  శ్రీరాముని దర్శించిన భరతుడు రాముని పాదకులు తీసుకుని ఒక భద్ర గజం మీద పెట్టి రాజ్యానికి తీసుకెళ్తాడు. ఆ గజానికి అయోధ్యా రాజ్యంలో చాలా విశేషమైన స్థానం ఉన్నది. ఆ గజము పేరు ఏమిటి?

ఆ గజము పేరు "శత్రుఞ్జయము". దశరథుడు కూడా ఆ ఏనుగు పైనే ఊరేగుతూ సింహాసనాన్ని అధిరోహించాడని అది దీర్ఘాయువు.

272. గుహుడి దగ్గర నుండి బయలు దేరుతూ సీతామాత ఒక నదికి నమస్కరించి తిరిగి 14 సం|| తరవాత క్షేమంగా రావాలని పూజ చేసింది. ఆ నది పేరు ఏమిటి?

గంగానదికి  శాస్త్రోక్తంగా పూజ చేసింది. ఆ తరువాత భరద్వాజాశ్రమం దాటిన తర్వాత యమునా నది దాటేటప్పుడు కూడా ప్రార్ధనచేసింది.

273. వనవాసానికి బయలుదేరుతున్న సీతారామలక్ష్మణులు ఉన్న రథం సుమంత్రుడునడుపుతుండుగా దశరథుడు రథాన్ని ఆపు ఇది నా ఆజ్ఞ అని సుమంత్రుణ్ణి ఆదేశిస్తాడు. కానీ సుమంత్రుడు ఎందుకు రథాన్ని ఆపలేదు?

దశరథుడు రథాన్ని ఆపు నా ఆజ్ఞ అని పలికినా రాముడు రథాన్ని పోనివ్వు అని అజ్ఞాపించడం వల్ల సుమంత్రుడు రథాన్ని ఆపలేదు.

274. అయోధ్యా రాజ్యంలో దశరథునికి ముఖ్యంగా 8 మంది మంత్రులు ఉన్నారు. అందులో ముఖ్యుడు సుమంత్రుడు. మరి దశరథ మహారాజు మాట ధిక్కరించిన దోషం సుమంత్రునికి రాదా?

సుమంత్రుడు ఎన్నడూ ధర్మము తప్పలేదు. రథాన్ని ఆపమన్న దశరథుని మాట నేను వినను అని రాముడు చెప్పడం వల్ల సుమంత్రుడు అలా చేయాల్సి వచ్చింది.

" నాశ్రౌషం ఇతి రాజానం ఉపాలబ్ధో అపి వక్ష్యసి | చిరం దు:ఖస్య పాపిష్ఠం ఇతి రామః తం అబ్రవీత్ "

(అయోధ్యాకాండ -40 వ సర్గ) _నాశ్రౌషం_ అంటే మాట వినను, ఎంత చెప్పినా వినిపించుకోనని అర్థం వస్తుంది. మాట వినపడలేదని రాముడు సుమంత్రునికి చెప్పలేదు. రాముడు , సుమంత్రుడు ఎక్కడా అసత్యం ఆడినట్లు లేదు కాబట్టి సుమంత్రుడు దశరథుని ధిక్కరించిన దోషం రాదు .

275. నదీ స్నానం ఎంతో పుణ్య ప్రదము. భక్తితో వేడుకుంటే కోరిన కోరికలు తప్పక తీరుస్తాయి. సీతామాత కూడా గంగానదిని పూజించింది. అసలు నదీనదములను ఏ విధంగా పూజించాలి? .

ఎద్దైనా కష్టం వస్తే గంగా లేదా ఇతర నదులను తలచుకోవడం,పూజించడం మన సంప్రదాయం. సీతా దేవి కూడా

గంగకు నమస్కరిస్తూ 14 ఏళ్ళ తరువాత మళ్ళీ మేము క్షేమంగా రావాలని ప్రార్థించింది.

- గంగా పుజా విధానం

1. నుదుటి మీద చేతులెత్తి నమస్కరించాలి 2. మూడు సార్లు గంగ,గంగ, గంగ అని స్మరించుకోవాలి. 3. ఎదైనా ఒక్క పుష్పం మాత్రమే వేయాలి (ఎక్కువ వేయ కూడదు) 4. ఆవు నేతితో ఉన్న ఒక్క ఒత్తిని వెలిగించి విడవాలి (ఆవు నేయి మాత్రమే). 5.శ్రేష్టమైన పసుపు, కుంకుమ ఒక్క చిటికెడు నదిలో విడవాలి 6. ధూప దీపము సూర్యునికి చుపించి గంగ కు హారతిలాగ ఇవ్వాలి 7. విష్ణు పాద గంగా నమస్కారం అని చెప్పాలి. ఇలా నదికి పూజ చేయాలి.

276. అమ్మవారికి పాటలీ కుసుమ ప్రియ అనే నామము ఉంది. పాటలీ పుష్పం అంటే ఏది?

పాటలీ పుష్పాన్ని గులాబిపువ్వు అని కూడా పిలుస్తారు.

277. ఎక్కడైనా విందు బాగుంటే భరద్వాజ విందు అన్న ఉపమానం తో పోలుస్తారు. అంత ప్రత్యేకత ఏమిటి?

లక్షలాది మంది సైనికులతో వచ్చిన భరతునికి భరద్వాజుడు ఏర్పాటు చేసిన విందు ఎవ్వరూ చేయలేరు అని ప్రశస్తి. అన్ని వసతులతో, అన్ని పదార్థాలతో, ఎవరికి ఎంత ఏ పదార్థాలు కావాలో, ఏ రకమైన దుస్తులు, వస్తువులు కావాలో అన్నీ ఏర్పాటు అయ్యాయి.

278. భరద్వాజుడు పిలిచిన వెంటనే దేవతలు కూడా ప్రత్యక్షమవుతారట. అంతటి గొప్ప శక్తి ఎలా వచ్చింది?

గురు సేవ చేసే వారు త్వరగా తరిస్తారని శాస్త్రం. భరద్వాజులవారు, గొప్ప గురుభక్తులు,తన గురువు అయిన వాల్మీకి మహర్షి కి ఎంతో గొప్ప సేవ చేసాడు. ఆ పుణ్యం చేత దేవతలకు కూడా భరద్వాజుడు అంటే అంత గౌరవం.

279. భరద్వాజుని విందు జరిగిన ఆశ్రమం ప్రస్తుతం ఎక్కడ ఉంది?

*భరధ్వాజాశ్రమం అలహాబాద్ లో సంగమం దగ్గర వస్తుంది. వారణాసి నుండి 120 కి.మీ, బస్సులో వెళ్ళవచ్చు.

280. శ్రీ రాముడ్ని వనవాసానికి పంపినప్పటి నుండి కైకను అందరూ దూషించారు. కానీ మొదటి సారి కైకను నిందించకని భరతునికి చెప్పినది ఎవరు? ఎందుకు?

కైకను నిందించవలదని, ఆమె శ్రీరాముని అడవులకు పంపి ఇంకా మేలే చేసిందనిభరధ్వాజుడు భరతునికి చెబుతాడు.ఆమె రాముని అడవులకు పంపడం వలన ఋషులంద రినీ పట్టి పీడిస్తున్న రాక్షసులను సమూలంగ అణిచివేసి, రాజ్య మంతా శాంతి భద్రతలను నెలకొల్పా లంటే రాముడు కేవలం అయోధ్యలో కూర్చుంటే సాధ్యం అవ్వదని, అదీగాక రాముడు దేవకార్య నిమిత్తమైఅవతరించిన అవతారం అని తన తపఃశక్తి ద్వారా ముందే గ్రహించిన భరధ్వాజుడు భరతునికి కైకను దూషించవద్దని హితవు పలుకుతాడు.

281.శ్రీమద్రామాయణం లోని బాలకాండము, అయోధ్యాకాండము లలో అయోధ్యానగర ప్రజల వైభవం , వారి గుణగణాలు, ధర్మనిరతి,ఆచారవ్యవహార శైలి గురించి చాలా గొప్పగా వర్ణించారు. దీనిని బట్టి ఎన్నో ఆచారాలు మనకు కనుమరుగు అయ్యాయని అర్థం అవుతుంది. అక్కడి ప్రజలు స్త్రీపురుష మరియు జాతివర్ణ భేదం లేకుండా అందరూ

తప్పక చెవికి పోగులు, వనమాలలు ధరించేవారట. మగవారికి శిఖ( పిలక) కూడా ఉండేదట. అందులో పువ్వు పెట్టుకొనేవారట. ఏదో ఒక ప్రయోజనం లేకుండా ఆచారం ఉండదు.మరి చెవికి పోగులు ఎందుకు ధరించాలని చెప్పేవారు?

చెవిపోగులు ధరించడంవల్ల జ్ఞాపకశక్తి, మేధాశక్తి పెరుగుతుంది. అందుకే ఈ సంస్కారం గల పెద్దలు వారి పిల్లల భవిష్యత్తు బాగుండాలని మగ ఆడ బేధం లేకుండా తప్పక చెవికి పొగులు కుట్టించేవారు.

282. రామాయణం, భాగవతం పరిశీలిస్తే రాముడు కృష్ణుడు మాత్రమే కాకుండా ప్రజలు కూడా ఎప్పుడూ పూల హారం ధరించి ఉండేవారని తెలుస్తోంది. ఎందుకు పూల మాల ధరించేవారు?

పూలమాల ధరించడంవల్ల ఐశ్వర్య౦,సిరిసంపదలు, విజయం లభిస్తాయి. పులలో లక్ష్మీ దేవి ఉంటుందని శాస్త్రం.

283. కైక దాసి ఒకరు భరతపట్టాభిషేకం చేయమని రాముడ్ని వనవాసం చేయించమని ఆదేశించింది. ఆవిడ పేరు ఏమిటి?

మంధర

284. ఆవిడ పూర్వ జన్మలో ఎవరు? మరియు ఆవిడని దాసి గా పుట్టమని ఎవరు శపించారు?

మంధర పూర్వజన్మలో, దేవలోకంలో ఒక గంధర్వకన్య, బృహస్పతి ని ధూషించిన కారణంగ ఆయన చేత భూలోకంలో దాసీగ పుట్టమని శపించబడినది, అపుడు బ్రహ్మదేవుడు ఆమె దాసిగ పుట్టినా, ఒక బృహత్తరమైన దేవకార్యమై నీవుపయోగ పడతావు అని శాపాన్ని సర్ది చెబుతాడు.

285. మారీచ సుబాహువులు మధ్య గల బంధం ఏమిటి? అ) సోదరులు ఆ) మిత్రులు ఇ) బావమరిది ఈ) మేనమామ

మిత్రులు

286. తాటక పుత్రుడు ఎవరు? మారీచసుబాహువులు ఎవరి ఆదేశానుసారం యజ్ఞాలకు అంతరాయం కలిపించేవారు?

తాటక పుత్రుడు మారీచుడు.

తాటక, తన పుత్రుడు మారీచుడుతో కలసి అగస్త్యులవారిని ఎదొర్కొన డానికి వెళుతారు. అగస్త్యులవారి శాపానికి గుర్రై కురీపి, భయంకరమైన నరమాంస భక్షకులైన రాక్షసులుగా మారుతారు. అప్పటినుండి మారీచునితో సుబాహు కూడా కలిసి ఋషులపై వారి పగని కోపాన్ని చూపిస్తూ మాలద, కరూష దేశాలను తాటక వనంగా మారుస్తారు. వారిని ఎదొర్కనడం ఎవరివల్లా కాదు. ఋషుల యజ్ఞాలను అపవిత్రంచేసేవారు. సుబాహుడు తాటక కుమారుడు కాడు. వీరు (ముగ్గురూ) కేవలం ఋషులపై పగతో, వారిని భయపెట్టి యజ్ఞధ్వంసం చేసేవారు.

287. తాటక భర్త ఎవరు?

సుందుడు

288.తాటక ముక్కుచెవులని కోసింది ఎవరు? ఎందుకు?

లక్ష్మణుడు

[తాటక ను ఆడదని దయచూపక వెంటనే చంపమని విశ్వామిత్రులవారు శ్రీరాముని ఆదేశిస్తారు. తాటక రాముడిని ఎదుర్కొంటూ రాళ్ళవర్షం కురుపిస్తుంది. రాముడు కోపంతో శరవర్షం కురుపిస్తాడు. అపుడు తాటక రాముడిని పట్టుకొనడానికి తన చేతులు చాపగా రాముడు వాటిని ఖండిస్తాడు, లక్ష్మణుడు ముక్కుచెవులు కోస్తాడు. అప్పటికీ రాముడు ఆడదాన్ని చంపక ఆలస్యం చేస్తుండగ, విశ్వా మిత్రులవారు రాత్రు లందు రాక్షసబలం అధిక మౌతుందని తాచ్చారం చేయక వధింపమని తెలపగ, రాముడు శబ్ధవేధి ప్రయోగింపగా అది తాటక ని గాయపరుస్తుంది, వెంటనే వేరొక బాణంతో సూటిగా గుండెల్ని ఛేదించగా తాటక క్రిందపడి మరణిస్తుంది].

289.జనకమహారాజు స్వయంవరం ఏర్పాటు చేసిన ఎన్ని రోజులకి విశ్వామిత్రుడు రామలక్ష్మణులతో మిథిలా నగరానికి వచ్చారు. ఆ మధ్యకాలంలో మిథిలా నగరంలో ఏమి జరిగింది? (వాల్మీకి రామాయణం)

ఇంచుమించు ఒక సంవత్సరం అయ్యాక స్వయంవరానికి రాముడు వచ్చాడు.

జనక మహారాజువారు శివధనుస్సు ఎక్కుపెట్టి సంధించాలి, అటువంటి వీరత్వం ఎవరైతే చూపుతారో వారికి సీతమ్మ నిచ్చి వివాహం జరిపించెదనని సీతా స్వయం వరం లో ప్రకటించగా, ఎందరో రాజులు తమ తమ బలం ప్రదర్శించి కనీసం విల్లును కూడా ఎక్కు పెట్టలేక పోతారు. సీతను ఎవ్వరికీ ఇవ్వలేదు.

పరాభవంచెందిన రాజులందరు ఒకటై జనకుని పై యుద్ధానికి వచ్చి మిధిలను ఆక్రమిస్తారు. జనకుడు తనకున్న సైన్యంతో వారిని ఓడించలేక పోతాడు.ఇలా ఒక సంవత్సర కాలం గడుస్తుంది.రాజ్యం లో అత్యవసర వస్తువులు అయిపోగా, జనకుడు తపస్సుచేసి, దేవసైన్యం పొంది, దాని సహాయంతో రాజులను తరిమి గొట్టుతాడు.

290. విశ్వామిత్రుడు తన యాగ సంరక్షణార్థం దశరథుని దగ్గరవచ్చి రాముడ్ని పంపమని అడిగాడు. మొదట ఈ చిన్నదానికి నేనే సైన్యాలతో వస్తాను కదా! రాముడు బాలుడు నేను పంపలేను అన్నాడు.విశ్వామిత్రుడు, రావణుని అనుచరులయిన మారీచ సుబాహువుల పేరు చెప్పగానే దశరథుడు ఏమన్నాడు? (-వాల్మీకి రామాయణం)?

ఓ మహర్షీ! మీరు చెప్పినదాన్ని బట్టి దేవ, దానవ, గంధర్వులే రావణుని బలమ్ముందు నిలవలేరు కదా, ఇక మానవులమైన మేమెంత, మారీచ సుబాహువులని నెదుర్కొనడం నావల్ల కూడా కాదని, మమ్ములను వదిలేయండి అని అన్నాడు.

291.పొరపాటున శ్రవణ కుమారుని చంపిన దశరథునికి బ్రహ్మహత్యా దోషం ఎందుకు రాలేదు?

మునిబాలకుడైన శ్రవణుని వేషధారణ చూసి దశరథుడు బ్రాహ్మణుడు అనుకుని మరింత కృంగిపోతాడు. శ్రవణ

కుమారుడు తను బ్రాహ్మణుడు కానని, తన తండ్రి వైశ్యుడు అని స్వయంగా దశరథ మహారాజులవారితో అంటాడు.

"రాజన్! నీకు బ్రహ్మహత్యా దోషమంటుకుందని నీవు దిగులు చెందకు నేను బ్రాహ్మణకుమారుడను కానని తెలుపుతాడు." అందువల్ల బ్రహ్మహత్యా దోషం రాలేదు కేవలం శ్రవణుని తండ్రి శాపము మాత్రమే కలిగింది.

292. కుమారుని మరణ వార్త దశరథుని ద్వారా వినిన శ్రవణ కుమారుని తల్లితండ్రులు ఏమన్నారు?

దాహంతో ఉన్న వృద్ధదంపతులకు శ్రవణ కుమారుని మరణ వార్త వినగానే వారు మూర్ఛపోయారు. తరువాత శ్రవణుని దగ్గర వెళ్లి అంత్య క్రియలకై, కాష్టంపేర్చి కుమారు ని చితికి నిప్పు పెడుతూ, పొంగుకొస్తున్న దుఃఖముతో, మాకున్న ఒక్కగానొక్క కుమారుడ్ని మాకు దూరంచేసి మాకు తీరని వ్యధ కలిగించిన కారణంగ "రాజన్! నీవు కూడ మాలాగే నీ కుమారునికై కుమారా! కుమారా! అంటూ తపించి, తపించి మరణించెదవు గాక" అని శపిస్తారు. శ్రవణుని మరణ వార్త నీవు మాకు తెలిపావు కాబట్టి ఈ చిన్న శాపంతో వదిలిపెడుతున్నాము లేకపోతే మీ ఇక్ష్వాకువంశాన్ని శపించే శక్తి మాకున్నది అని దశరథుని ధర్మ నిరతిని మెచ్చి వారు కూడా అగ్ని ప్రవేశం చేసి మరణిస్తారు.

293. శ్రవణ కుమారుని తల్లిదండ్రులు అంధులు, వృద్ధులు. వారికి ఇక్ష్వాకు వంశాన్ని శపించగలిగే తప:శక్తి ఎలా వచ్చింది?

వారు అంధులూ వృద్ధులూ అయినా వారికి అపారమైన తపఃశక్తి వుంది, ఆకాలంలో అన్ని వర్ణాల వారిలో కూడా భక్తితో , నియమ నిష్టలతో మనస్సుని నియంత్రించి తపమాచరించి తపోమహిమ కలిగివుండిరి. ఈ విషయం శ్రవణకుమారుడే స్వయంగా, దశరథునితో రాజన్! నీవు నీరు తీసుకెళ్ళి మా తల్లిదండ్రుల కివ్వు లేనిచో వారు " నన్ను ఎవరో హత్యచేసారని దివ్యదృష్టితో *తెలుసుకొని ఆహత్య చేసినవారి వంశం నాశనమగుగాక" అని శపించగలరు - అనిచెప్పి ప్రాణంవదులుతాడు..

294. తల్లితండ్రుల సేవ చేస్తూ మరణించిన శ్రవణ కుమారునికి ఎటువంటి గతులు వచ్చాయి? అసలు నిత్యం గురుసేవ, పెద్దల సేవ, దేశ రక్షణ చేసేవారికి, సైనికులకు, గోసంరక్షణ చేసేవారికి అంత్యకాలంలో మృతిచెందాక ఎటువంటి గతులు వస్తాయి?

శ్రవణకుమారునికి అతని తల్లిదండ్రులు జలతర్పణం వదలగానే, అతనిఆత్మ అత్యంత వెలగుతో, ఇంద్రుడే స్వయంగ వచ్చి వీర స్వర్గానికి తీసుకెళ్ళాడట, అతడు సూర్యమండలాన్ని ఛేదించుకొని స్వర్గారోహణ చేసాడట. శ్రవణకుమారుడు, వారితల్లిదండ్రులతో, ఆత్మస్వ రూపుడై, స్వర్గానికి వెళుతున్నా నని మాట్లాడాడట. మీరు కూడా త్వరగా స్వర్గానికి వస్తారని కూడా పలికాడట. ఆతని మాట నిజమై, ఆయన తల్లిదండ్రులుకూడా, అగ్ని ప్రవేశం చేసి

స్వర్గారోహణ చేసారు.

అలాగే, తల్లిదండ్రులకు సేవ చేసిన వారు, వారులేకుంటే పెద్దన్న వదినలకి సేవచేసిన వారు, గురుమాత గురుదేవు లకి సేవచేసినవారు, దేశరక్ష కులు వీరమరణం పొందిన వారు, దేశ ప్రభువుని సేవిస్తూ మరణించినవారు, పురాణ శ్రవణం చేసినవారు కూడా స్వర్గాన్ని అధిరోహించగలరు.

295. వాల్మీకి ముని ఏ వంశానికి చెందిన వాడు? ఆయన పూర్వులు ఎవరు? ఆయన ఎందుకు అడవిలో దారి దొంగగా మారాడు?

వాల్మీకిముని పూర్వా శ్రమంలో రత్నాకరుడనుపేరు కలిగి, వరుణదేవునికుమారుడై "ప్రచేతస" వంశంలో జన్మించాడు. కొంత దుఃస్సాంగత్యానికి లోనై దారితప్పి తప్పుడు *మార్గంలో సంచరిం చవలసి వచ్చింది. వివాహమై కుటుంబాన్ని పోషించుటకై దారి దోపిడి చేసేవాడు.

296. దారి దొంగగా ఉన్న వాల్మీకిమునికి జ్ఞాన బోధ చేసిన గురువు ఎవరు?

దారి దొంగగా, దారిలో వచ్చే పోయేవారిని దోచుకుంటూ తన కుటుంబాన్ని పోషించుచుండగా ఆదారిలో ఒకనాడు, నారదులు, భరధ్వాజులు ,విశ్వామిత్రులుమొదలైనవారు ఆదారిన పోతూ ఈయనకంటపడి, దోచుకోబడ్డారు. నారదుల వారు ఈయన్ను కొన్ని ప్రశ్నలడిగి - అతడు పశ్చాత్తాపుడైన పిదప భాగవన్నానాన్ని ఉపదేశిస్తారు. ఆ నామం జపిస్తూపోగా రత్నాకరుడు - వాల్మీక మహర్షిఅయ్యాడు.

297. భరద్వాజుడు వాల్మీకి మునికి మంత్రం ఉపదేశం ఇచ్చాడు అన్నారు. అదే రామాయణము లో భరద్వాజుడికి గురువు వాల్మీకి అంటున్నారు. దీని గురించి వివరణ ఇవ్వగలరు?

వాల్మీక మహర్షికి( అంటే రత్నాకరునికి) ఉపదేశం చేసింది, నారదులవారు. అంతేకాని వాల్మీక ముని శిష్యుడైన భరద్వాజులు కాదు.సప్తఋషులలో ఒక్కరైన భరద్వాజుల వారు రత్నా కరుడు చేత దోచకోబడినవారి లో ఆయన కూడా ఒకరు. ఆయన తోపాటు విశ్వా మిత్రుడు మొదలైనవారు కూడా వున్నారు. కానీ రత్నాకరునకు ఉపదేశం నారదులవారు చేసారని మనం గుర్తించాలి. వాల్మీకి శిష్యులలో ముఖ్యుడైన భరద్వాజుడు వేరు సప్తర్షులలో లోని భరద్వాజుడు వేరు.

298. రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులలో ఒక్కసారి కూడా కోపం తెచ్చుకొని వాడు ఎవరు? ఆ ప్రశంస ఏ సందర్భంలో ఎవరు ఎవరికి చెప్పారు?

రామలక్ష్మణ భరత శత్రుఘ్నులలో భరతుడు ఒక్క సారి కూడా కోపించి, కఠినంగా మాట్లాడి ఎరగడని, బహుసామ్యుడని, చిత్రకూటం పైన వున్నపుడు, రాముడు లక్ష్మణునితో అంటాడు.భరతుడు సైన్యంతో రాముడిని ఒప్పించి అయోధ్యకి తీసుకెళ్ళ డానికి వచ్చిన సందర్భంలో రాముడు లక్ష్మణునితో అన్నారు.

299.భరతుడు ఎంతో ప్రేమతో రాముడ్ని తిరిగి రాజ్యం స్వీకరించమని ప్రార్థిస్తాడు. రాముడు తండ్రి మాట తప్పనని

అంటాడు . అప్పుడు ఒక మహర్షి రాముడ్ని ప్రలోభ పెట్టడానికి  నాస్తిక బోధ చేస్తారు. ఆ మహర్షి ఎవరు? ఎందుకు అలా నాస్తిక బోధ చేయాల్సి వచ్చింది ?

దశరధుని ఆస్తానంలో ఎందరో మహర్షులు, ఆస్తాన పండితులు, రాజగురువు- కుల పురోహితుడు వున్నారు. వారిలో జాబాలి అనే ముని రామునితో దశరధుని తర్వాత సింహాసనాన్ని అధిష్టించే భాధ్యత రామునిదని, పోయినవారి మాటలు మనము పట్టించు కోకూడదని, ఊర్ధ్వలోకాలు లేవని వాదిస్తాడు. రాముడు జాబాలిమహర్షి తో నీలాంటి నాస్తిక వాదిని, మాతండ్రి పైగౌరవంతో ఈసారికి క్షమించుచున్నానని, ఇంకొకసారి అలా మాట్లాడితే శిక్షించగలననీ హెచ్చరించగా, వశిష్టులవారు కల్పించుకొని జాబాలి నాస్తికడు కాడని, అతనిని  నేనెరుగుదు నని కేవలం నిన్ను ఒప్పించడానకే అలా మాట్లాడాడని చెప్పగా రాముడు శాంతిస్తాడు.

300. దేవతలు, మునులు రామ భరతుల సంభాషణ వినడానికి అదృశ్య రూపంలో చిత్రకూటం వచ్చారట. ఎక్కడ భరతుని ప్రేమకు లొంగి తిరిగి అయోధ్య కు  రాముడు వెళ్లిపోతాడో అని భయపడ్డారు.  రామ భరత  ప్రతిజ్ఞలు విన్నాక  రాముడు అడవిలోనే ఉంటాడని తెలిసాక ఆనందం  తో పూల వర్షం కురిపించారట. అసలు ఈ దేవతలు, మునులు మన శ్రీరామచంద్రుడు అయోధ్య రాకూడదని  ఎందుకు కోరుకున్నారు? వారి వల్లే మన రాముడు అన్ని కష్టాలు పడ్డారేమో?

శ్రీమహావిష్ణువు 22 అవతారాలు ఎత్తినది దుష్ట శిక్షణ, ధర్మసంస్తాపన చేయడానికే కదా. ఎప్పుడెప్పుడు రాక్షసుల యొక్క శక్తి దేవతలకన్నా అధికమైనపుడు, అంతమేరకు రాక్షసులను దునియడానికి దేవతలను, గో బ్రాహ్మణులను రక్షించి సృష్టిని పాలించడానికి ఆ మూలశక్తి అనేక రూపాలతో ప్రకటమౌ తుంటుందని పురాణాలు తెలుపుతున్నాయి కదా.రాముడు అవతరించినది కూడా దేవకార్యార్ధమే. అటువంటపుడు ఆయన అయోధ్యకి తిరిగి వెళితే దండకారణ్యం, జనస్తానం లోని రాక్షసులను ఇంకెవరూ చంపలేరు రాముడు తప్ప. శబరి నిరీక్షణ, రామదర్శనం కొరకై ఆమె పడ్డ ష్టాలు ఎవరు తీరుస్తారు. రావణ కుంభ కర్ణాదులను, ఇంద్రజిత్ లను, మైరావణుని ఇంకెవ్వరూ సంహరించలేరు రామలక్ష్మణులు తప్ప. ఆ మూలశక్తికి అలసట తెలియదు కష్టమంటే ఏమిటో తెలియదు కదా. ఆ రావణుని సమూలంగా హతమార్చటానికి సీతామాత ఎంతగా శోకించిందో  మనమూహించ గలమా. వారి కష్టాలు కూడా మనకు గుణపాఠం చెప్పడానికే. శాంతి, సహనం, దైవభక్తి, ధర్మనిరతి పెంపొందించటానికే కదా.

301. ఏ దిక్కువైపు తలపెట్టి నిద్రించాలని శాస్త్రం? ఎందుకు?

◆ తూర్పు మరియు దక్షిణ దిక్కులవైపు తలపెట్టి నిద్రించితే ఆరోగ్యానికి మంచిది.
ఎందుకంటే, ఈ భూమి ఒక పెద్ద అయస్కాంత క్షేత్రమని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు, అది భూమికి ఉత్తర ధృవమున పాసిటివ్, దక్షిణ ధృవమున నెగెటివ్ శక్తులు పని చేస్తాయి.
అదేవిధంగ మనశరీరంలో కూడా తలపైకి పాసిటివ్, కాళ్ళ వైపు నెగెటివ్ ఆకర్షణ శక్తులు కలిగి వుంటాయి.
ఇప్పుడు తలని దక్షిణదిక్కుకేసి పెట్టడంవలన, శరీరంలోని పాసిటివ్, భూమియొక్క
నెగెటివ్ శక్తులు వికర్షింపబడి, శరీరం అరోగ్యంగ వుంటుంది. తూర్పు వైపు నుండి సూర్యుని లేతకిరణాలలోని అయస్కాంత తరంగాలు సూక్ష్మ
కిరణాలు ద్వారా, తూర్పువైపున తలపెట్టిన మన శరీరంపై ప్రభావం చూపి, తల వైపు చల్లగాను కాళ్ళు వైపు వేడిగాను అయిపోయి శరీరం ఆరోగ్యంగ వుండును.

302. ఏ దిక్కువైపు తల పెట్టి నిద్రించరాదు. ? ఎందుకు?

◆ఉత్తరదిక్కుకేసి తలపెట్టి నిద్రించరాదు. కారణం - మన శరీరం తలపైకి వున్న పాసిటివ్ శక్తులు - భూమికి ఉత్తర ధృవము వైపున్న పాసిటివ్ శక్తులు ఒకదానికొకటి ఆకర్షించబడి తల భారంగ తయారై, బి.పి. పెరుగుటకు దోహదం చేస్తుంది.
ఒక వేళ- పశ్చిమ దిక్కుగ తల పెట్టి తూర్పుకి కాళ్ళు పట్టిన - సూర్యుని అయస్కాంత తరంగాలు కాళ్ళవైపు చల్లగ జేసి, తలవైపు వేడి చేసి తల భారంగ అవుతుంది, మెదడు హుషారుగ వుండక జ్ఞాపక శక్తి లోపిస్తుంది.

*రామాయణంలో కూడ బాల, అరణ్యకాండలలో రాముడు దక్షిణంగ తలపెట్టి కుడిచేయి తలక్రింద పెట్టి నిద్రించినట్లువుంది*

303. రాత్రి పడుకునే ముందు తప్పక చేయాల్సిన పని?
అ) కాళ్ళు కడుక్కుని నిద్రించడం ఆ) కాళ్ళు కడుక్కోకుండా నిద్రించడం ఇ) కాళ్ళు కడుక్కున్నాక తుడిచుకుని నిద్రించడం.

◆ ఇ) రాత్రి పడుకునే ముందు కాళ్ళు కడుక్కుని, తుడుచు కుని. భాగవన్నామ స్మరణ చేస్తూ నిద్రించడం చేస్తే చెడు కలలు రావని శాస్త్రం..

304. గోళ్లు ఏ రోజులలో కత్తిరించరాదు. ఏ రోజులలో
మాత్రమే కత్తరించటం మంచిదని శాస్త్రం చెబుతుంది?

◆ గోళ్ళు మంగళ,శుక్ర ఆదివారములలో కత్తరించరాదు.

305. నిద్ర నుండి  ఏ దిక్కు వైపు తిరిగి లేస్తే మంచిదని శాస్త్రము?

◆ నిద్రించేప్పుడు తల తూర్పు లేదా దక్షిణం దిక్కు వైపు ఉండేట్లు మాత్రమే చూసుకోవాలి.  తూర్పు వైపు తల పెట్టినప్పుడు కుడివైపు అనగా ఉత్తరం వైపు, దక్షిణం వైపు తల పెట్టినప్పుడు తూర్పు వైపు తిరిగి లేవాలి.

306. దంత దావనం(పళ్ళు తోముకోవడం) నియమాలు ఏమిటి?

◆ ఉదయం నిద్రలేవగానే ముఖం కడుక్కోవాలి. పాచిముఖంతో ఎవరితో మాట్లాడరాదు. ముఖ్యంగా పెద్దలు, పూజ్యులు, గురువులకు ముఖం కడుక్కోకుండా కనపడరాడు. పళ్ళు తోముకుంటూ అటూ ఇటూ తిరగకూడదు. ముఖ్యంగా ఇంటిలో తిరగకూడదు. ఒకవేళ అలా తిరుగగా  నోటి నుండి పడే తుంపర వల్ల లక్ష్మీదేవి ఇంటి నుండి వెళ్లిపోతుంది. ఇంటికి దారిద్ర్యము పట్టుకుంటుంది. పడమర, ఉత్తరం వైపు దంత దావనం చేయాలని శాస్త్రం.

307. శాస్త్ర ప్రకారం  స్త్రీపురుషులు ఏ రోజులలో తల స్నానం చేయరాదు?

◆ మంగళవారం, శుక్రవారం, ఆదివారం తలస్నానం చేయరాదు. స్త్రీలకు కూడా ఇదే నియమం వర్తిస్తుందని మార్కండేయ పురాణం, దేవీ భాగవతం లో ఉన్నది. శుక్ర మంగళ వారం తల స్నానం చేయరాదు. పర్వదినాల్లో ఈ నియమం వర్తించదు.

308.ఏ రోజులలో మగవారు తలవెంట్రుకలు(Hair Cut) తీసుకోకూడదు?

◆ మంగళవారం, శుక్రవారం, ఆదివారం

309. స్నానం అయ్యాక బయటికి వచ్చేప్పుడు తలనుండి లేదా శరీరం నుండి నీళ్ళు పడకూడదు అంటారు. ఎందుకు?

◆స్నానం అయ్యాక శుభ్రంగా తుడుచుకోవాలి. వీపు మీద నుండి లేదా తలనుండి నీళ్లు కింద పడరాదు. అది అనాచారము.

310. స్నానం చేయకుండా అగ్ని దేవుడ్ని ముట్టుకోరాదు. వంట వండరాదు.  అలా స్నానం చెయకుండా ముట్టుకుంటే ఏమవుతుంది.

◆ స్నానం చేయకుండా విడిచిన వస్త్రాలు లతో అగ్ని ని వెలిగించడం,  వంట చేయడం వంటివి చేయరాదు. అగ్ని ప్రత్యక్ష

దేవుడు కనుక అశుచిగా చేస్తే చాలా దోషాలు *ఆరోగ్య సమస్యలు* వస్తాయి. ఒక వేళ తప్పని సరై ముట్టుకోవాల్సి వస్తే పసుపు నీళ్లు లేదా గోమయం చల్లి మాత్రమే ముట్టుకోవాలి.

311. నిద్ర నుండి లేవగానే మనం పొడుకున్న చాప లేదా దుప్పటి మడత పెట్టాలి. అలా చేయకపోతే ఏమవుతుంది?

◆ నిద్రనుండి లేవగానే దుప్పటి, మనం పడుకున్న చాప లేదా పరుపు మడత పెట్టాలని సదాచార నియమము. ఎక్కడ అశుభ్రత ఉంటే అక్కడ దారిద్ర్య లక్ష్మి ఆవహిస్తుంది. దారిద్ర్య లక్ష్మి ఉన్నచోట దేవతలు ఉండరు.

312.చేతులతో నూనె పెట్టుకుంటాం. అలా తలకు నూనె రాసుకోగా చేతిలో మిగిలిన నూనెను కాళ్ళకి, చేతులకు పూసుకోకూడదు అంటారు. ఎందుకు?

◆ చేతులతో తలకి నూనె వ్రాసుకుని మిగిలిన జిడ్డును కాళ్ళకి చేతులకు లేదా ఒంటికి పులుముకోవడం కూడా అనాచారము. ఇలా చేసినా దారిద్ర్యం ఆవహిస్తుందని శాస్త్రం

313. మనం తీసుకునే ఏ పదార్థమైనా దేవునికి నివేదించి తింటే అది ప్రసాదం అవుతుంది. ముఖ్యంగా పాతకాలంలో పెద్దలు ఇంటిలో చేసిన ఏ పిండివంటలనైనా తయారుచేసిన వెంటనే మొదట
దేవుడి దగ్గర నైవేద్యం లాగా పెట్టి మాత్రమే తీసుకునే వారు. ఇలానే చేయాలని శాస్త్రం. మిగిలినవి చేసినా చేయకపోయినా ఒక్క పదార్థము మాత్రం *తప్పక దేవునికి నైవేద్యంగా పెట్టి* మాత్రమే భుజించాలని కఠోర నియమం. అలా చేయకపోతే దోషం. ఆ పదార్థము ఏమిటి?

◆ పాయసం చేసుకున్నప్పుడు తప్పక నైవేద్యం పెట్టి మాత్రమే తినాలి.

314. గుడికి వెళ్లేప్పుడు లేదా ప్రత్యేక పూజలు, హోమం, అభిషేకాలు, వ్రతాలు చేస్తున్నప్పుడు పురుషులు తప్పక పంచ ఉత్తరీయము స్త్రీలు సంప్రదాయమైన దుస్తులు మాత్రమే ధరించాలని అంటారు. Pant, shirt ధరించవద్దు అని ఎందుకు అంటారు?

◆ పెద్దలు చెప్పిన వాటికి చాలా కారణాలు ఉంటాయి. చొక్కా, ప్యాంట్ లు వంటివి కుట్టుతో ఉంటాయి. అనగా రెండు మూడు వస్త్రాలు కలిపి కుట్టి మాత్రమే చేస్తారు. *కానీ పంచ, ఉత్తరీయములను గమనిస్తే వాటికి కుట్లు ఉండవు.. వాటి మొదలు, చివరి అంచులు కుట్టులేకుండానే ఉంటుంది.* అందుకే పంచ ఉత్తరీయము లు ధరించి చేసే పూజలు ఎక్కువ ఫలతములను ఇస్తాయి.

315. నీళ్లు తాగుటకు పెద్దలు చెప్పిన సదాచార నియమాలు ఏమిటి?

◆ 1.నీళ్లు కూర్చుని లేదా వంగి మాత్రమే త్రాగాలి.

2. నీళ్లను ఎత్తుకుని మాత్రమే తాగాలి

3. కుడి చేతితో మాత్రమే పట్టుకుని తాగాలి

316. మంచి నీళ్ళు తాగేప్పుడు చేయకూడనవి ఏమిటి?

◆ 1.నీళ్లు తాగుతున్నప్పుడు శబ్దం చేస్తూ తాగరాదు(జుర్రకూడదు)

2. నీళ్లు తాగుతున్నప్పుడు పెదవులకు తగిలించి తాగరాదు.

3. నిల్చుని లేదా ఎడమ చేతితో మంచి నీళ్లను తాగరాదు. ఒకవేళ భోజన సమయంలో తాగాల్సివస్తే ఎడమ చేతితో పట్టుకుని మరియు కుడి చేతి మణికట్టుతో పట్టుకుని తాగాలని పెద్దలు చెబుతారు.

317. భోజనము చేసేప్పుడు పాటించాల్సిన కనీస నియమాలు ఏమిటి?

318. భోజనం అయ్యాక తప్పక చేయాల్సిన పని ఏమిటి?

★భోజనం - సదాచార నియమాలు★

●బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి పురాణప్రవచనములనుండి సేకరణ●

1. భోజనానికి ముందు,తరువాత తప్పక కాళ్ళు, చేతులు కడుక్కోవాలి. తడికాళ్ళను తుడుచుకుని భోజనానికి కూర్చోవాలి.

2. తూర్పు, ఉత్తరం వైపు కూర్చుని భోజనం చేయడం మంచిది.

3. ఆహార పదార్థాలు(కూర, పప్పు, పచ్చళ్ళు, మొ.) తినే పళ్ళానికి తాకించరాదు. అలా చేస్తే అవి ఎంగిలి అవుతాయి. ఎంగిలి పదార్థాలు ఎవ్వరికీ పెట్టరాదు. చాలా దోషం.

4. అన్నపు పాత్రలో నేతి గిన్నెను పెట్టి కాచడం చేయరాదు. మెతుకులు నేతిలో పడరాదు.

5. భోజనం చేస్తున్నప్పుడు మధ్యలో లేవకూడదు.

6. ఎంగిలి చేతితో ఏ పదార్థాన్ని చూపించరాదు. తాకరాదు.

7. ఎడమచేతితో తినే కంచాన్ని ముట్టుకోకూడదు. ఒకవేళ కంచాన్ని ముట్టుకుంటే వెంటనే ఎడమచేతితో నీటిని ముట్టుకోవాలి.

8. సొట్టలు ఉన్న కంచం, విరిగిన కంచం భోజనానికి పనికిరాదు.

9. నిలబడి అన్నం తింటూ ఉంటే క్రమంగా దరిద్రులు అవుతారు.

10. ఉపనయనం అయినవారు తప్పక ఆపోశనము పట్టి గాయత్రీ మంత్రంతో ప్రోక్షణ చేసుకుని భోజనం చేయాలి. ఉపనయనం కాని వారు భగవన్నామము ఉచ్చరించి భోజనం చేయాలి.

11. అన్నం తింటున్నప్పుడు వంట బాగాలేదని దూషించడం, కోపముతో అన్నం పెట్టేవారిని తిట్టడం చేయరాదు.

12. ఆపోశనము అయ్యాక ఉప్పు వడ్డించుకోరాదు. ఏవైనా పదార్థాలలో ఉప్పు తక్కువైతే ఆ పదార్థాలు ఉన్న గిన్నెలలో ఉప్పు వేసుకుని వడ్డించుకోవాలి.

13. కంచం ఒడిలో పెట్టుకుని భోజనం చేయరాదు. పడుకునే మంచం మీద భోజనం చేయరాదు. (ఇది వృద్ధులకు, అనారోగ్యం ఉన్నవారికి వర్తించదు.)

14. మాడిన అన్నాన్ని నివేదించరాదు. అతిథులకు పెట్టరాదు.

15. భోజనం అయ్యాక క్షురకర్మ చేసుకోరాదు. (వెంట్రుకలు కత్తిరించడం)

16. గురువులు లేదా మహాత్ములు ఇంటికి వస్తే మనం తినగా మిగిలినవి పెట్టరాదు. మళ్ళీ ప్రత్యేకంగా వంటచేయాలి.

17. భోజనం వడ్డించేటప్పుడు పంక్తిబేధం చూపరాదు. అనగా ఒకరికి ఎక్కువ వడ్డించడం మరొకరికి తక్కువ వడ్డించడం చేయరాదు.

18. భోజనం చేస్తున్నప్పుడు తింటున్న పదార్థాలలో వెంట్రుకలు, పురుగులు వస్తే తక్షణం విడిచిపెట్టాలి.

19. వడ్డన పూర్తి అయ్యాక విస్తరిలో లేదా కంచంలో ఆవునెయ్యి వేసుకుంటే ఆహారం శుద్ధి అవుతుంది.

20. భగవన్నామము తలుచుకుంటూ లేదా భగవత్ కథలు వింటూ వంట వండడం, భోజనం చేయడం చాలా ఉత్తమం.

21. ఉపాసకులను, ఏదైనా దీక్షలో ఉన్నవారిని ఎక్కువ తినమని బలవంతపెట్టరాదు. ( అతిగా ఆహారం స్వీకరిచడం వారి అనుష్ఠానానికి ఇబ్బంది అవ్వచ్చు)

22. భోజనం చేస్తున్నవారు (అనగా భోజనం మధ్యలో తింటూ) వేదం చదువరాదు.

23. గిన్నె మొత్తం ఊడ్చుకుని తినరాదు . ఆహార పదార్థాలను కాళ్ళతో తాకరాదు.

24. భోజనం చేస్తున్నప్పుడు నీళ్ళ పాత్రను కుడివైపు ఉంచుకోవాలి.

25. స్త్రీలు బహిష్టు కాలంలో వంట వండరాదు, వడ్డించరాదు. వారు ఆ 4 రోజులు ఎవరినీ తాకరాదు. వడ్డన సమయంలో అక్కడ ఉండరాదు.

26. అరటిఆకుల వంటి వాటిలో   భోజనం చేసిన వ్యక్తి  వాటిని మడవకూడదు (తిన్న విస్తరిని మడవడం అనాచారం). తన ఇంటిలో ఒక్కడు ఉన్నప్పుడు ఈ నియమం వర్తించదు.

27. ఎంగిలి విస్తరాకులను తీసేవాడికి వచ్చే పుణ్యం అన్నదాత కు కూడా రాదని శాస్త్రం.(జగద్గురువైన శ్రీ కృష్ణుడు కూడా ధర్మరాజు చేసిన రాజసూయయాగం లో లక్షలాది మంది తిన్న ఎంగిలి ఆకులు ఎత్తాడని మహాభారతం చెబుతోంది.)

28.  భోజనం అయ్యాక రెండుచేతులూ,కాళ్ళూ కడుక్కోవాలి. అవకాశం లేనప్పుడు రెండు చేతులైనా తప్పక కడుక్కోవాలి. నోరు నీటితో పుక్కిలించుకోవాలి.

29.  భోజనం అయ్యాక నేలను లేదా బల్లను శుద్ధి(మెతుకులు తీసేసి,తిన్న చోట తడిగుడ్డతో శుభ్రం) చేసి   మాత్రమే అక్కడ వేరేవారికి భోజనం వడ్డించాలి.(ఇప్పటికీ సదాచారాలు పాటించే కొందరి ఇళ్ళల్లో గోమయం లేదా పసుపు నీళ్ళు చల్లి మరీ శుద్ధి చేస్తారు.)

30.  స్నానం చేసి మాత్రమే వంట వండాలని కఠోర నియమము.  పెద్దలు,సదాచారపరులు హోటళ్ళలో మరియు ఎక్కడంటే అక్కడ భోజనం  చేయకపోవడానికి ఇదే ముఖ్యకారణం.  అక్కడ వంట చేసే వారు స్నానం చేసారో లేదో తెలియదు,పాచిముఖంతో వంట చేసినా, రోడ్డు మీద తిరిగే చెప్పులు ధరించి వంటచేసినా దోషం. అవి తిన్న వారికి మెల్లగా వారి మనసుపై ప్రభావం చూపుతుంది. పుణ్యం క్షీణిస్తుంది.

31. ఒకసారి వండాక అన్నము, కూర, పప్పు వంటి ఇతర ఆహార పదార్థాలను మళ్ళీ వేడి చేసి తినరాదు. ద్విపాక దోషం వస్తుంది.

32. ఆడవారు గాజులు ధరించకుండా భోజనం చేయరాదు. వడ్డించరాదు

319. జపం ఎలా చేయాలి. నియమాలు ఏమిటి?

320. జపం చేసేటప్పుడు చాలామంది తెలియక చేసే తప్పులు ఏమిటి?

◆జపం సదాచార నియమాలు◆

●బ్రహ్మశ్రీ  వద్దిపర్తి పద్మాకర్ గారి పురాణప్రవచనములనుండి సేకరణ●

1. గురువుల ద్వారా మాత్రమే మంత్రం ఉపదేశంగా తీసుకోవాలి.

2.నామ జపానికి ఎక్కువ నియమాలు లేవు.

3.మంత్రజపమునకు సాధారణనియములు,మధ్యమనియమములు,
కఠోరనియమములు అని మూడురకముల నియమములు ఉంటాయి.

4.నియమములు అవసరములేని మంత్రములు కూడా ఉంటాయి.

5.గురువులు ఆయా వ్యక్తుల అర్హతలకు అనుగుణంగా మంత్రాలను ఉపదేశిస్తారు.

6.సకల పురాణేతిహాసములలో జ్ఞానం కలిగిన వారి దగ్గర మాత్రమే మంత్రోపదేశం తీసుకోవాలి.

7.మంత్రోపదేశం చేసిన గురువుల పాదాలకు నమస్కరించి జపం చేయాలి.

8.ఉపదేశం ఇచ్చిన గురువుపై భక్తి,చేస్తున్న మంత్రంపై పూర్తి విశ్వాసం ఉంటే మాత్రమే మంత్రం త్వరగా సిద్ధినిస్తుంది.

9.జపమాలను హారంగా మెడలో వేసుకోరాదు. మెడలో హారంగా ఉన్న మాలతో జపం చేయరాదు.

10. జపమాలను కుడిచేతి మధ్యలోనివేలుపై ఉంచి మాత్రమే జపం చేయాలి. చూపుడు వేలు మీద ఉంచరాదు.

11. జపం చేస్తున్నప్పుడు జపమాల అందరికీ కనపడకుండా చూసుకోవాలి.

12. కోరికలతో జపం చేస్తే మాలను బొటనవేలుతో తన వైపు తిప్పుకోవాలి. కోరికలు లేనివారు,కైవల్యం కోరుకునేవారు
జపమాలను బొటనవేలుతో తమకు వ్యతిరేక దిశలో తిప్పుకోవాలి.

13.  తూర్పుదిక్కు,ఉత్తరందిక్కు వైపు తిరిగి జపం చేయడం మంచిది. పడమరదిక్కుకేసి తిరిగి జపంచేస్తే వైరాగ్యం ,
దక్షిణం వైపు తిరిగిచేస్తే మోక్షం సిద్ధిస్తాయి.. అందుకే పెద్దలు ఎక్కడ చిన్న వయసులో వైరాగ్యం కలుగుతుందో అని
పడమర, దక్షిణ దిశలు వద్దంటారు.

14. నేలపై కాకుండా ఏదో ఒక ఆసనం(దర్భ, పీట, చాప) వేసుకుని జపంచేయడం ఉత్తమం.

15.జపం ఒకే చోట కూర్చుని చేయడం వల్ల త్వరగా ఫలిస్తుంది.అంటే ప్రతి రోజూ జపం చేసేటప్పుడు ఎక్కడ జపం చేస్తామో అక్కడే చేస్తే మంచిది.

16. ఉపదేశం పొందిన మంత్రం ఎట్టి పరిస్థితులలోనూ ఎవ్వరికీ చెప్పరాదు. రహస్యంగా ఉంచాలని శాస్త్రం.

17. గురువులు చెప్పిన విధంగా జపం చేయాలి( కొంతమందికి గట్టిగా ఉచ్చరించమని, మరికొందరికి మౌనంగా చేయమని గురువులు అర్హతను బట్టి ఆదేశిస్తారు)

18. భక్తితో గురుసేవ చేసేవారికి త్వరగా మంత్రంసిద్ధి కలుగుతుంది.

19. జపమాల నేలపై పెట్టకూడదు.

20.గురువుల ఆదేశానుసారం జపమాల తీసుకోవచ్చు( రుద్రాక్ష, స్ఫటిక, తులసి, తామర పూసలు మొ.)

21. జపం చేస్తున్నప్పుడు మధ్యలో ఎవరితో మాట్లాడరాదు. అలా మాట్లాడితే అప్పటి వరకు చేసిన జపఫలం ఎవరితో మాట్లాడతామో వారికి వెళ్ళిపోతుంది)

22.అత్యవసరం అయి జపం మధ్యలో మాట్లాడాల్సి వస్తే జపమాలను కుడిచెవికి తగిలించుకుని మాట్లాడాలి. తరువాత ఆచమనం చేసి తిరిగి జపం మొదలు పెట్టాలి.

23.ఆభరణాలు వేసుకుని మంత్రజపం చేస్తే త్వరగా సిద్ధిస్తుంది. అనగా బంగారం, వెండి గొలుసులు, ఉంగరాలు మొ. వేసుకుని జపం చేస్తే మంచిదని శాస్త్రం . (హనుమంతుడు జపం చేసుకునేప్పుడు రాముడు ఇచ్చిన కిరీటం వేసుకుని చేస్తాడని పరాశరసంహిత చెపుతున్నది.)

24.ఎవరైనా జపం చేసుకుంటుంటే వారి జపం అయ్యేంతవరకు నమస్కరించరాదు. అలాగే పారాయణము ,ప్రవచనం, పూజ, హోమం చేస్తున్నా వారికి నమస్కరించరాదు. వారికి ఆటంకం కలిగించిన పాపం వస్తుంది.

25.గురువు ఇచ్చిన మంత్రాన్ని శంకించరాదు. అనగా మంత్రం సరైనది ఇవ్వలేదని, మంత్రం గొప్పదికాదని వ్యాఖ్యానం చేయరాదు.

26.మంత్రోపదేశం చేసిన గురువును ఎన్నడూ మరువరాదు.

27.జపమాలలో ఉన్న మేరు పూస నుండి జపం మొదలు పెట్టి మళ్ళీ మేరు పూస వరకు జపం చేస్తే ఒక మాల పూర్తి అవుతుంది. రెండవ మాలకి మేరు పూసను వెనుకకు తిప్పి జపం చేసి కొనసాగించాలి.అంతేగాని మేరు పూసను దాటరాదు.ఒకవేళ దాటవలసి వస్తే జపం మొదటినుంచీ మొదలుపెట్టాలి.

28.సంప్రదాయాన్ని బట్టి విభూతి, కుంకుమ వంటివి ధరించి మాత్రమే జపం మొదలు పెట్టాలి.

29.గురుభక్తి, మంత్రంపై గాఢవిశ్వాసం ఎంత ఎక్కువగా ఉంటే చేసిన జపం అంత త్వరగా సిద్ధినిస్తుంది.( పరాశరసంహితలోని పుష్కరచరిత్రయే దీనికి ప్రమాణం. పుష్కరుడనేవాడు హనుమమంత్రాన్ని గురువుద్వారా పొంది ఒక సంవత్సర కాలం జపం చేసినా సిద్ధించలేదు, అదే గురువు దగ్గర కుష్టరోగి అయిన ఒక బోయవాడు,కేవలం 10 రోజులలో సిద్ధిపొందాడు.)

30. ఇంటిలో జపంచేస్తే వచ్చే ఫలితంకంటె గోశాలలలో,ఆలయాలలో, దేవతావృక్షాల వద్ద, నదీతీరములలో, కాశి వంటి క్షేత్రాలలో జపంచేస్తే వచ్చే ఫలితం అధికంగా ఉంటుంది . గురువుల సన్నిధిలో చేస్తే అనంతపుణ్యం కలుగుతుంది.

31. గురువుల ద్వారా పొందిన మంత్రం లేదా నామము గురువుగారు ఆదేశిస్తే ఎప్పుడైనా, ఎలాగైనా చేసుకోవచ్చును.

32. అనర్హుల వద్ద మంత్రోపదేశం పొందరాదు.అనర్హులు మంత్రోపదేశం చేయరాదు.

33. గురువులను ఫలాన మంత్రం ఇవ్వమని సాధ్యమైనంత వరకు అడగకూడదు.

34.మంత్రాలను భగవన్నామాల వలె ఎక్కడ పడితే అక్కడ రాయకూడదు.

◆బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురుదేవుల ప్రామాణికశాస్త్రవచనములు.◆

321. శాస్త్రం ప్రకారం వేటిని నేల మీద పెట్టరాదు?

◆ పువ్వులని , పండ్లని, శంఖం, పుస్తకాలు, గంట, దేవతా విగ్రహాలు, బంగారం, ముత్యం, మాణిక్యం, తులసి, జపమాల, దీపం, యంత్రం, పుస్తకం మొ॥ నేల మీద పెట్టిన చాలా పాపం. భూమి భరించలేదు.

322. ఎవరికి నమస్కరించారాదు?

◆ జపము, పారాయణము, యజ్ఞం చేస్తున్న వారికి, పూజ, వ్రతం చేస్తున్న వారికి నమస్కరించారాదు. వారి పూజ

లేదా జపం అయ్యాకే నమస్కరించాలి. మన నమస్కారం వల్ల వారికి అంతరాయం కలగడమే కాకుండా వారి పాపాలను మనం తీసుకుని మన పుణ్యం వారికి ఇచ్చినవాళ్ళం అవుతాము.

నాస్తికులకి, వ్యసనపరులకు, మన హైందవ సంస్కృతిని విమర్శించే వారికి కూడా నమస్కరించరాదని శాస్త్రం.

323. ఒకరు పెంచిన మొక్కలోని పూలను, పత్రాలను తెలియకుండా కోసుకుని మన ఇంటిలో పూజకు వినియోగిస్తే వారికి ఎటువంటి ఫలితం కలుగుతుంది?

◆

ఇతరులు పెంచిన మొక్కల నుండి పూలు, పత్రము వారికి తెలియకుండా కోసి పూజకు ఉపయోగించిన వారి పూజాఫలం మొక్కలు పెంచినవారికి పోతుంది. మరియు ఇలా దొంగతనం చేసినందుకు అసిపత్ర అనే నరకం కూడా వస్తుంది. అందుకే వారికి చెప్పి మాత్రమే కోసుకెళ్లాలి.

324. మంచి పూల మొక్కలు లేదా చెట్లను నాటడము. లేదా వాటిని పరిరక్షించడం చేసిన వారికి ఎటువంటి ఫలితం కలుగుతుంది??

◆ మారేడు, నేరేడు, మామిడి, వేప, మర్రి, రావి, ఔదుంబరం - ఈ చెట్లన్నీ దేవతా వృక్షములంటారు. వీటిని నాటి, పరిరక్షించినవారికి

సాక్షాత్తూ శివసాయుజ్యాన్ని ప్రసాదించును. శివలోకం ప్రాప్తించును.

అగస్త్యమహర్షి కాశిలో బిల్వవృక్షాలను నాటి

శివుని పూజకై బిల్వపత్రాలను

ఉపయోగించి, శివునిచేత కొనియాడబడ్డాడు.

అశ్వత్థ , ఔదుంబర వృక్షాలను నాటి పూజించిన వారికి అనంతపుణ్య ఫలము కలుగును, కర్మలన్నీ ధ్వంసం అగును.

వటవృక్షం విష్ణుసాయుజ్యాన్ని కలుగ జేయును. వీటిని సేవించిన వారికి ఇహ పర సౌఖ్యాలు కలుగును

325. మనిషి జన్మ ఎత్తి సంధ్యావందనం చేయని వాడు పశువుతో సమానం అని శాస్త్రం. ఎన్ని పుణ్య కార్యాలు చేసినా, ఎన్ని స్తోత్రాలు చదివినా సంధ్యావందనం చేయనివాడికి ఫలితం రాదు అంటారు. సంధ్యావందనం ఉపనయనం అయినవారు ఒక విధంగా, స్త్రీలు, ఉపనయనం కానివారు సూర్యునికి నమస్కరించి తూర్పువైపు తిరిగి నీళ్లు విడిచి(అర్ఘ్యం) చేస్తారు.. అసలు ఈ సంధ్యావందనం ఎందుకు చేయాలి?

◆ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రము సంధ్యా సమయంలో

కొందరు రాక్షసులు సూర్యుని రథానికి అడ్డుపడుతారు. వారి నుండి తప్పుకోవడానికి సూర్యుడు యుద్ధం చేస్తాడు. మనం

సూర్యుడ్ని ఉద్దేశించి  మంత్రం లేదా నామముతో భూలోకంలో విడిచే నీళ్లు(అర్ఘ్యం-చేతితో నీళ్లు విడవడం) సూర్యునికి ఆయుధంగా ఉపయోగపడి వారిని  ఓడిస్తుంది.. అంటే సంధ్యావందనం ద్వారా మనం రాక్షసుల నుండి సూర్యునికి సహాయం చేసి తద్వారా సూర్యుని మరియు సకల దేవతల అనుగ్రహం పొందుతున్నాం. అందుకే కొందరికి ఎన్ని పూజలు , జపాలు, యాత్రలు చేసినా సరైన ఫలితం రాకపోవడానికి కారణం సంధ్యావందనం చేయకపోవడమే.

326. అన్ని వర్ణాల వారు మరియు స్త్రీలు, రాక్షసులు కూడా ఈ సంధ్యావందనం చేసేవారు.  అనడానికి నిదర్శనం మన పురాణములలో ఎక్కడ ఉంది?

◆ 1.శివపురాణం లో రావణుడు శివుని నుండి ఆత్మలింగం పొంది వస్తుండగా,  సంధ్యాసమయం ఆసన్నమైనదని అత్మలింగాన్ని మారురూపం లోనున్న వినాయకునికి ఇచ్చి  *సంధ్యవార్చుటకై* వెళ్ళినట్లుగ
పురాణాలలో నిదర్శనం వుంది.

2. రామలక్ష్మణులు సంధ్యావందనం చేసేటపుడు
సీతామాత కూడా చేసినట్టు
అరణ్యకాండ, సుందరకాండలో
ఋజువున్నది.

3. నారదుడు బృందావనములో కృష్ణుడు దగ్గరికి వెళితే  సంధ్యావందనం చేస్తున్నాడని కాస్త సమయం వేచిఉన్నాడు.దీనిని బట్టి జగద్గురువు అయిన కృష్ణుడు కూడా సంధ్యావందనం చేసేవాడు. *-భాగవతం* .

4.హనుమంతుడు సంధ్యావందనం కోసం ఇప్పటికీ   రోజూ రామేశ్వరం లోని సముద్రానికి  వస్తాడు. అంటే హనుమంతుడు కూడా సంధ్యావందనం చేస్తాడు.
- *పరాశర సంహిత*

327. సూర్య రథానికి అడ్డుపడే రాక్షసులు ఎవరు?

◆ మందేహులు అనే రాక్షసులు

328.ప్రత్యక్ష నారాయణుడు సూర్యభగవానుడు. ఆయన రథానికి రాక్షసులు అడ్డుపడితే   వారిని సూర్యుడు సంహరించలేడా? మనం సంధ్యావందనం లో ఇచ్చే  అర్ఘ్య జలానికి ఎందుకంత ప్రాధాన్యత?

◆మందేహులు గొప్పతపస్సు చేసి బ్రహ్మద్వారా వరం  పొందారు. వారినెదుర్కునే శక్తి కేవలం అర్ఘ్య జలంతోనే ఉంటుంది.

329. మందేహులు అనే రాక్షసులు సూర్యునికి అడ్డు వచ్చి పగలు రాత్రి జరగకుండా ఆపడానికి ప్రయత్నిస్తారు. బ్రహ్మ వరం వల్ల వాళ్ళు కేవలం అర్ఘ్యము వల్ల నశించిపోతారు. మరి ప్రతి రోజు ఎందుకు సంధ్యావందనం చేయాలి? వాళ్ళు ఒక్కసారి అర్ఘ్యం ఇస్తేనే మరణిస్తారు కదా?

◆ మందేహులు సూర్యోదయం తో మళ్ళీ పుడుతూ ఉంటారు. అందుకని రోజూ ఆర్ఘ్యము ఇవ్వాలి [మందేహులకు బ్రహ్మ దేవుని వాగ్దానం ప్రకారం వారు అర్ఘ్య ప్రదానం చేత సంధ్యల యందు మరణించి తిరిగి బ్రతుకుతారు. కాబట్టి ప్రతీ రోజు త్రి సంధ్యలు అర్ఘ్యం ఇచ్చుకోవాలి]

330. సూర్యుని రథ సారథి పేరు ఏమిటి? ఆయన రథసారథిగా రావడానికి ఎక్కడ తపస్సు చేశాడు?

◆ సూర్య దేవుని రథ సారథి అనూరుడు లేదా అరుణ దేవుడు. ఆయన సూర్య దేవుని సారథి అవ్వడం కోసం అరుణాచలం లేదా తిరువన్నమలై లో తపస్సు చేశారు.

331. పరమ శివుడు మొట్టమొదట లింగాకారం లో ఎక్కడ ఆవిర్భవించాడు.

◆ శివుడు మొట్టమొదట అగ్ని లింగాకారంలో అరుణాచలగిరి (ప్రస్తుతం తిరువన్నామలై) యందు ఆవిర్భవించాడు.

332. ఎప్పుడు ఆవిర్భవించాడు?

◆ ఒకప్పుడు బ్రహ్మ- విష్ణువుల మధ్య వివాదము వచ్చెను, ఇద్దరి మధ్యలో తానుగొప్ప అని బ్రహ్మ, కాదు నేనే గొప్ప అనీ విష్ణువు, తమ తమ అస్త్రములు ప్రయోగించి యుద్ధమునకు తలపడిరి. దేవతలు శివుని వేడుకొనగా, శివుడు అగ్నిలింగ స్వరూపుడై భూమ్యాకాశములు ఆవరించి వారిమధ్య ఆవిర్భవించెను. అపుడు బ్రహ్మ- విష్ణు ప్రయో గించిన అస్త్ర శస్త్రములన్నియు ఆలింగములో మాయ మాయెను. కాలాంతరంలో అది అరుణాచల గిరిగ ప్రసిద్ధి చెందెను. [మాఘ బహుళ చతుర్దశి రోజు]

333.నందీశ్వరునికి శివునికి మధ్య నడవరాదు అని అంటారు. అది ఖచ్చితంగా ఏ సందర్భాల్లో వర్తిస్తుంది.

◆శివలింగానికి అభిషేకం లేదా అర్చన చేస్తున్నప్పుడు నందీశ్వరునికి శివునికి మధ్యలో నడవరాదని మహాభారతం చెబుతోంది.ఆలయ అర్చక స్వామి కి, మరికొందరికి మినహాయింపు ఉంది.

334. కొన్ని శివాలయాల్లో శివుని దర్శించడానికి తప్పక నందీశ్వరుని దాటాల్సి వస్తుంది. అప్పుడు ఏమి చెయ్యాలి?

◆చాలా ఆలయాలలో శివ దర్శనము చేసుకోడానికి నందికి శివునికి మధ్యలో వెళ్లాల్సి వస్తుంది. అలాంటి సందర్భాలలో నందీశ్వరుని తాకి దాటితే ఏ దోషం రాదని శాస్త్రం. అంటే శివునికి నందికి మధ్యలో నడవాల్సి వస్తే తప్పక నందిని ఒకసారి తాకి, ప్రార్థించి వెళ్లవచ్చును. ఎటువంటి దోషం రాదని శాస్త్రము.

335. శివాలయంలో అర్చన అయ్యాక అర్చక స్వామి ఇచ్చిన పువ్వు లేదా పత్రి ఏమి చేయాలి?

◆శివాలయంలో ఇచ్చిన పువ్వు లేదా బిల్వ దళాలు భక్తితో స్వీకరించి, కనులకద్దుకొని, తల పైన తాకించి నందీశ్వరుని దగ్గర పెట్టాలి.

336. మనం ఉపవాసం ఉన్న రోజులలో అర్చక స్వామి ప్రసాదం ఇస్తే ఏమి చేయాలి?

◆ భగవంతుని అనుగ్రహం ప్రసాద రూపంలో వస్తుంది. గుడిలో అర్చక స్వామి ఇచ్చిన ప్రసాదం తిరస్కరించారాదు. ఒకవేళ ఏకాదశి లాంటి ఉపవాస నియమం ఉంటే ప్రసాదం లో ఒక్క మెతుకునైనా స్వీకరించి మిగిలనది ఇతరులకు ఇవ్వవచ్చును. దీనివల్ల ఏకాదశి ఉపవాసానికి భంగం రాదని శాస్త్రం.

337. ఆలయంలో ఆత్మ ప్రదక్షిణ చేయవచ్చునా? ఒకవేళ ఆత్మ ప్రదక్షిణ చేయాల్సి వస్తే ఎలా చేయాలి?

◆ ఆలయంలో ప్రదక్షిణ చేయడానికి వీలుగా ఉన్నప్పుడు ఆత్మ ప్రదక్షిణ చేయరాదని శాస్త్రం. పూజ ఇంటిలో చేస్తే ఆత్మ ప్రదక్షిణ చేయవచ్చును.

338.ఆలయంలో సాష్టాంగ నమస్కారం చేయచ్చునా? చేస్తే ఎక్కడ చేయాలి?

◆ ధ్వజస్తంభం దగ్గర మాత్రమే సాష్టాంగ నమస్కారం చేయాలి. మనం గర్భాలయం ఎదురుగా సాష్టాంగం చేస్తే కాళ్ళు వెనుక ఉన్న దేవతా మూర్తులకు లేదా భక్తులకు తాకచ్చు .

339. తీర్థం తీసుకునేప్పుడు పాటించాల్సిన నియమాలు ఏమిటి?

◆ తీర్థం వంగి మాత్రమే తీసుకోవాలి.

◆ తీర్థం తీసుకునేప్పుడు పెదవులతో శబ్దం
(జుర్రటం) చేయరాదు.

◆పెదవులు తగలకుండా తీసుకోవాలి

◆తీర్థం కింద పడకుండా జాగ్రత్తగా తీసుకోవాలి.

◆తీర్థం అరచేతిలో తీసుకునేటప్పుడు గోముద్ర
(బొటనవేలును మధ్యవేళ్ళకు తాకించి) పెట్టుకోవటం మంచిది.
ఐదువేళ్లు కలుపకూడదు

◆తీర్థం తీసుకున్నాక చేతిని తలకు పులమరాదు. ఏదైనా గుడ్డకు తుడవటం లేక కడుక్కోవటం చేయాలి

◆తీర్థం తీసుకున్నాక చేతిని శుభ్రపరచకుండా కుంకుమ, విభూది, విగ్రహమూర్తులు వంటివి తాకరాదు

◆స్త్రీలు గాజులు వేసుకోకుండా లేక జుట్టుముడి వేసుకోకుండా తీర్థం తీసుకోకూడదు, ఆలయంలోకి రాకూడదు

340. శివ ఆలయంలో శివలింగానికి బయట ఉత్తర దిశలో ఉండే మూర్తి పేరు ఏమిటి?

◆చండీశ్వరుడు

341. ప్రదక్షిణ నియమాలు ఏమిటి?

342. ప్రదక్షిణలు చేస్తున్నపుడు చేయకూడని పనులు ఏమిటి?

◆

1.ప్రదక్షిణలు చేస్తున్నప్పుడు ఎవరితో మాట్లాడ రాదు.

2. శివాలయం లేదా శివ పరివారమునకు చేసే ప్రదక్షిణలు 3 సంఖ్యలో ఉండాలి. ఉదా|| 3, 6, 9...

3. విష్ణు ఆలయం లేదా విష్ణు పరివారమునకు చేసే ప్రదక్షిణలు 4 సంఖ్య లో ఉండాలి. ఉదా|| 4,8,12,16...

4. ప్రదక్షిణలు చేసాక కాళ్లు కడగకూడదు.

5. కోరికలను బట్టి ప్రదక్షిణలు ఎలా చేయాలో మన శాస్త్రాలు తెలిపాయి. ఉదా|| లౌకిక పరమైన కోరికలు లేకుండా మోక్షము

కోసం ప్రదక్షణలు చేయాలంటే మెల్లగా చేయమని మరియు లౌకిక పరమైన కోరికల కోసం పరిగెడుతూ చేయమని *యమశ్రుతి*

వాక్యము

343. నందీశ్వరుని శృంగముల (కొమ్ముల) నుండి శివుని దర్శిస్తే మంచిదని శాస్త్రం. అలా చేస్తే ఎందుకు మంచిది అవుతుంది?

◆ నందీశ్వరుని శృంగముల నుండి శివుని దర్శిస్తే కైలాసం లో శివ దర్శనం చేసిన ఫలితం వస్తుందని వరం.

344. నందీశ్వరుని శృంగములని కుడిచేత్తో పట్టుకోవాలా? లేదా ఎడమవైపు పట్టుకుని శివ దర్శనం చేయాలి?

◆రెండు శృంగములను(కొమ్ములను) ఎడమ చేతి వేళ్ళతో పట్టుకుని కుడి చేతితో నందీశ్వరుని వెనుక భాగం స్పృశించి, ఎడమ చేతి వేళ్ళ సంధుల్లో శివ దర్శనం చేసుకోవాలని శాస్త్రం. శ్రీశైలం లో శిఖర దర్శనం అలానే చేస్తాము.

345. నందీశ్వరుని తండ్రి ఎవరు?

◆ నందీశ్వరుని తండ్రి శిలాదుడు. శిలాదుడు శివుని ప్రమద గణాలలో ఒకరై కైలాసం లో ఉన్నాడు.

346. శివపార్వతుల కళ్యాణ వేదికను నిర్మించింది ఎవరు?

◆ విశ్వకర్మ

347 .శివ మహా పురాణాన్ని బ్రహ్మ దేవుడు మొదట ఎవరికి వినిపించాడు?

◆ నారదమహర్షి.

348. బ్రహ్మ మనః సంకల్పం నుండి  సృష్టించిన మొట్టమొదటి స్త్రీ ఎవరు?

◆ సంధ్యా దేవి.

349. సంధ్య వద్దకు వచ్చి శివ దీక్ష ఇచ్చింది ఎవరు?   ఏ నది వద్ద తపస్సు చేసింది?

◆ వశిష్ఠుడు,  చంద్రభాగా నది

350. రతీ దేవి ఎలా జన్మించింది. రతీ మన్మథుల వివాహం ఎవరు చేసారు?

◆దక్షుని చెమట నుండి రతీదేవి జనించింది

రతీ మన్మథుల వివాహం దేవతలు, ఋషులు చేసారు

351.దక్షుని కుమార్తె గా వచ్చిన అమ్మకు  ఉన్న పేర్లు ఏమిటి?

◆  ఉమ, సతీ, దాక్షాయణి

352.సతీదేవి చేసిన వ్రతం ఏమిటి? అది ఎంత కాలం చేయాలి? ఆ వ్రతం వల్ల ఏమి లభిస్తుంది?

◆నందావ్రతం, 1సం . స్త్రీ, పురుషులు చేయవచ్చు.  అన్యోన్య దాంపత్యం లభిస్తుంది

353. శివుడు నవవిధ భక్తి మార్గం ల గురించి ఎవరికీ వివరించారు? వాటి పేర్లు ఏమిటి?

◆ సతీ దేవి కి శ్రవణం,కీర్తనం, స్మరణం, సేవనం,దాస్యం, అర్చనం, వందనం,సఖ్యం, ఆత్మ నివేదన

354. సతీదేవి శివుని మానసిక వియోగం ఎందుకు పొందినది?

◆ శివుని మాట వినక  శ్రీరాముడి నీ పరీక్షించిన దోషం కారణంగా

355. శివుని శపథం ఏమిటి?

◆ విష్ణువు శంకిస్తే ఎవరినైనా విడిచేస్తాననీ శపథం .

356.కాశీలో చక్రతీర్థం ఎలా వచ్చింది?

◆విష్ణువు తన సుదర్శన చక్రం తో తవ్వి, స్వేదం జలంతో  తీర్థం అయిన కారణంగా  అది చక్రతీర్థం అయింది

357.కాలసూత్రం నరకం లో ఎవరు పడతారు?

◆ శివ కేశవుల మధ్య భేదం చూసినవారు

358. నారద, తుంబురుల వీణల పేర్లు ఏమిటి?

◆నారదుని వీణ - మహతి

తుంబురుని వీణ- కళావతి.

359.పితృదేవతల భార్య, కుమార్తెల పేర్లు ఏమిటి?

◆ స్వధా దేవి, కుమార్తెల పేర్లు  మేనా, ధన్యా, కళావతి

360. సనకసనందాల  ఆగ్రహానికి గురి అయి శాపం పొందినది ఎవరు?

◆ మేనా,ధన్యా, కళావతీ

361.సతీదేవి దక్షయజ్ఞం సమాచారం ఎవరి ద్వారా తెలుసుకున్నది?

◆ రోహిణి, చంద్రుడు

362. దక్షయజ్ఞం లో సతీ దేవి ఆహుతి అయిన విషయం శివుడు ఎవరి ద్వారా తెలుసుకున్నాడు?

◆నారదమహర్షి

363. తారకాసురుడు ఎవరి కోసం తపస్సు చేశాడు? , ఏమి ఏమి వరాలు కోరాడు?

◆ బ్రహ్మ దేవుడు కోసం,

సృష్టి లో ఎవరు తనకంటే సాటిలేని వీరుడు ఉండరాదని శివ పుత్రుడని వల్లే  తాను సంహరింపబడాలని

364.శివుని స్వేదాన్ని స్వీకరించి  పుత్రునికి జన్మను ఇచ్చింది ఎవరు? అతనికి గల పేర్లు ఏమిటి?

◆ భూదేవి,

భౌముడు, కుజుడు, అంగారకుడు, మంగళాకారుడు

365.మండలదీక్షతో కుజుడ్ని అర్చన చేస్తే ఏమి పొందుతారు?

◆ ఇల్లు, స్థలం, పొలం, భూమి కి సంబంధించినవి పొందుతారు

366.తారకాసురుని తల్లిదండ్రులు పేర్లు ఏమిటి?

◆ వజ్రాంగుడు, వరాంగి

367. శివునితో పార్వతి వివాహం ఇష్టం లేదని చెప్పిన మేనా దేవి కి సప్తర్షులు, అరుంధతి ఏ మహారాజు కథ చెప్పారు?

◆ అనరణ్యుడు అనే మహరాజు కథ చెప్పారు.

(ఇతడు 14వ మనువు ఇంద్రసావర్ణి కాలము వాడు).

368. పద్మ ఎవరి భార్య? ఆమె పాతివ్రత్యం తో ఎవరిని బ్రతికించుకుంది?

◆ పిప్పలాదుడు, తన తల్లిదండ్రులను తన పాతివ్రత్యం తో బ్రతికించుకుంది .

369. ఇంద్రుడు శివుని మోహింపజేయమని ఎవరిని పంపాడు? ద్వాపర యుగంలో ఎవరికి పుత్రుడు గా జన్మిస్తాడు? అతని పేరు ఏమిటి?

◆ మన్మధుడు రుక్మిణి, కృష్ణులకు పుత్రుడు , ప్రద్యుమ్నుడు

370.రుద్రుని నేత్రాగ్ని నుంచి ఏమి ఉద్భవించింది,? ఎవరు స్వీకరించారు ? దాని వల్ల ఏమి వస్తాయి?

◆ బడబాగ్ని

సముద్రుడు

తుఫాన్లు , సునామీ లు వస్తాయి

371. పాతీవ్రత్య మహిమతో ధర్మ దేవతనే శపించిన పద్మకు ధర్మ దేవత ఇచ్చిన వరం ఏమిటి?

◆ పద్మను, పిప్పలాదుడికి 30 సంవత్సరాల వయసు గా ఉంటూ జలాది దేవతలు గా చేసాడు

పద్మ తన పతివ్రత్య మహిమతో తన తల్లిదండ్రులను బ్రతికించుకుంది

372. హిమవంతుని కుల పురోహితుడు ఎవరు?

◆గర్గుడు

373.హిమవంతుని కుల పురోహితుడు ఎవరు? వివాహ లగ్నపత్రిక హిమవంతుడు ఎవరితో పంపాడు?

◆ గర్గాచార్యులు

374.ఎవరుఎవరు ఆకారాలు ధరించి , దివ్య అలంకరణ తో  పార్వతి పరమేశ్వరుల వివాహానికి వచ్చారు?

◆ పర్వతాలు, నదులు, వృక్షాలు, మునులు

375. ఏదైనా శుభకార్యానికి వాహనంలో  వెళుతుంటే ఆ వాహనానికి 3 ప్రదక్షిణలు చేయాలని శాస్త్రం.

శివుడు పెళ్లి మండపానికి వెళ్తూ ఎవరికి ప్రదక్షిణ చేసాడు?

◆నందీశ్వరునికి

376.కుమార స్వామి కి ఉపనయనం ఎవరు చేశారు?

◆విశ్వామిత్రుడు

377. దేవతల సంఖ్య ఎందుకు పెరగదు? దేవతలకు సంతానం ఎందుకు కలగదు?

◆పార్వతి శాపం దేవతలు కారణంగా తనకు గర్భధారణకు ఆటంకం ఏర్పడింది

దేవతలకు సంతానం లేదు

అందుకే వారి సంఖ్య పెరగదు

378.  సప్తర్షుల భార్యల నుండి కుమారస్వామిని కైలాసానికి ఎవరు తీసుకొచ్చారు?

◆నందీశ్వరుడు

379. గణేశునికి ఎవరితో వివాహం అయింది?

◆ గణేశునికి సిద్ధి బుద్ధి లతో వివాహం జరిగింది

380. వారు ఎవరి కుమార్తెలు?

◆ సిద్ధి, బుద్ధి లు విశ్వ రూపుని కుమార్తెలు

381. వల్లీ దేవి ఎవరి కూతురు? శ్రీశైల అరణ్యంలో ఎందుకు ఉంది?

◆ కుముదుడు.ఆదిశేషుడు కిరాతరాజుకు దత్తత ఇస్తాడు

382. కుమారస్వామితో వివాహానికి వల్లీ దేవి పెట్టిన షరతు ఏమిటి?

◆సర్ప రూపములో ఉండాలని

383. సౌరాష్ట్ర సోమనాథ స్వామి వారిని  ఏ పర్వ దినాలలో దర్శించుకుంటే అధిక పుణ్యము?

◆ పూర్ణిమ, కార్తీకమాసం, సోమ వారం లేదా గ్రహణం సమయాలలో విశేష ఫలితం.

384. చంద్ర కుండం యొక్క విశిష్టత ఏమిటి?

◆

చంద్ర గుండం లో స్నానము చేయటం వలన సకల పాపాలు, తీవ్ర వ్యాధులు నయం అవుతాయని శివుని వరం.

385. ఉజ్జయినిని పరిపాలించిన  ఏ మాహారాజు  శివభక్తి గురించి,  నారదుడు శివునితో

చెప్పాడు?

◆చంద్రసేనుడు

386. ఎవరు మాహారాజుకు ఒక దివ్య మణిని ఇచ్చారు? దాని ప్రత్యేకత ఏమిటి?

◆ మణిభద్రుడు.  మణిని తాకిన వస్తువు బంగారం అవుతుంది.

387. ఢాకినీ భీమశంకర జ్యోతిర్లింగం ఏ మహారాజు, మహారాణి వల్ల వచ్చింది?

◆సుదక్షిణమహారాజు

388.  నర నారాయణులు   ఎక్కడ తపస్సు చేశారు?

◆ బదరీ క్షేత్రంలో 5000సంవత్సరాలు

కేదారక్షేత్రంలో 5000 సంవత్సరాలు

389. కాశీ క్షేత్ర పాలకుడు మరియు  పోషకుడు ఎవరు?

◆ క్షేత్రపాలకుడు కాలభైరవుడు, క్షేత్ర పోషకుడు - బిందు మాధావుడు( విష్ణువు)

390. కేదారము వెళ్లినవారు తప్పక ఏమి దానం చేయాలి?

◆ కంకణము

391. భీముడు ఏకాదశి ఉపవాసం ఎక్కడ చేసాడు? శివుడు ఎందుకు ప్రత్యక్షమయ్యాడు?
శివుడు కలియుగ వాసులకు ఏకాదశి ఉపవాసానికి ఇచ్చిన మినహాయింపు ఏమిటి?

◆ భీముడు కేదారనాధ్ లో నిర్జల ఏకాదశి నాడు ఉపవాసం తలపెట్టు
తాడు, కానీ ఆకలకి ఉండలేక శివుని ప్రార్థింపగా, శివుడు రెండుసార్లు ప్రత్యక్షమై పాలు, పండ్లు తీసుకోవచ్చని చెబుతాడు.
మూడవ సారి మళ్ళీ భీముడు ఆకలికి తట్టుకోలేక శివుడ్ని ప్రార్థించగా అన్నం భిన్నం చేసుకొని తినమని వరం
ఇచ్చాడు.
ఆ విధంగా శివుడు కలియుగ వాసులకు ఏకాదశీ ఉపవాసమునకు కొద్ది మినహాయింపు ఇచ్చాడు.

392. మహిష రూపంలో మారిన ఈశ్వరుని తల, తోక ఎక్కడుంది?

◆ తల నేపాల్ (ప్రస్తుతం)లో పశుపతినాధుని మందిరంలోని శివలింగం లో
తోక కేదారనాధ్ జ్యోతిర్లింగంలో కలిసిపోతుంది.
ఈ రెండూ శివ లింగాలను దర్శించిన వారికి పునర్జన్మ ఉండదు.

393. ఎంత ప్రయత్నించినా కాశీ ప్రవేశం లేదా ఎక్కువ కాలం అక్కడ ఉండలేక పోవడం , పరీక్షలకు గురి చేయడం ఎవరు చేస్తారు?

◆ ధాత, సంభ్రముడు.

394. పరమేశ్వరుని తాండవ నృత్యానికి పాతాళం నుంచి ఆవిర్భవించినది ఏమిటి?

◆ జ్ఞానవాపి

395. నాగేశ్వర జ్యోతిర్లింగానికి ఏమి సమర్పిస్తే పునర్జన్మ ఉండదు?

◆ఒక కొత్త వస్త్రం సమర్పిస్తే

396. నాగేశ్వర జ్యోతిర్లింగానికి ఆ పేరు ఎలా వచ్చింది?

◆ సుప్రియుని చిన్న కుమారుడు పేరు మీదుగా నాగేశ్వర లింగం గా వెలసినాడు

397.రావణాసురుని కి వైద్యనాద్ జ్యోతిర్లింగం ఇచ్చినప్పుడు పరమేశ్వరుడు పెట్టిన షరతులు ఏమిటి?

◆ నేలమీద పెట్టరాదు, ఆకాశగమనం చేయరాదు అని

398.దుర్వాస మహర్షి రుక్మిణీ కృష్ణులను పరీక్షించినదానికి పరిహారం గా ఏ ఆలయం కట్టించాడు? ఆ ఆలయ దర్శనం వల్ల
ఏఏ పాపాలు పోతాయి?

◆రుక్మిణి దేవి ఆలయం మహాత్ములను దూషించిన పాపం.కృష్ణుని దూషించిన పాపాలు పోతాయి.

399. దారుక, పార్వతిదేవిని అడిగిన వరం ఏమిటి?

◆ దేవతలు, శివుని వల్ల గండాలువస్తే రక్షించమని

400.వీరసేన మహారాజు కుమారుడు ఎవరు? ఏ దేశానికి రాజు అయ్యాడు. అతని భార్య పేరు ఏమిటి?

◆ నల చక్రవర్తి, నిషధ రాజ్యం దమయంతి

401. కాశీ, రామేశ్వరం యాత్ర సంపూర్ణ ఫలం ఎలా లభిస్తుంది?

◆ కాశీ నుంచి గంగను తెచ్చి, రామేశ్వరాలయ ప్రాంగణంలో ఉన్న లింగంనకు అభిషేకించి,ఆజలాన్ని సముద్రం లో కలిపితే సంపూర్ణ యాత్రా ఫలం లభిస్తుందని శివపురాణము.

402. బాలారిష్టాలు పోవాలంటే ఏ జ్యోతిర్లింగం దర్శనం చేయాలి?

◆ ఘృశ్నేశ్వర్ జ్యోతిర్లింగం. ఈ జ్యోతిర్లింగ దర్శనం చేసుకున్న వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. పిల్లల భవిష్యత్తు బాగుంటుంది. దర్శనం చేసుకున్న వారి ఇంటిలో 101 తరాల వరకు వంశం నిలవకుండా కొనసాగుతుందని శివుడు వరం ఇచ్చాడు.

403. రావణాసురుడు ఆకాశ గమనం చేయగలడు. శివుడు ఇచ్చిన లింగాన్ని ఆకాశంలో ప్రయాణించి లంక కు వెళ్ళవచ్చు కదా? మధ్యలో ఎందుకు ఆగాడు?

◆ శివుడు పెట్టిన నియమం ప్రకారం ఆత్మ లింగముతో ఆకాశ గమనం చేయరాదు. నేలపై నడిచి మాత్రమే వెళ్ళాలి. అందువల్ల ఆకాశం లో వెళ్ళలేదు.

404. రావణాసురుని పేరు చెబితేనే సకల దేవతలు, దిక్పాలకులు వణికి పోతారు. మరి అంతటి క్రూరుడు కూడా సంధ్యావందనం కోసం ఎందుకు ఆగాల్సివచ్చింది?

◆ రావణాసురునికి సూర్యుడు అంటే భయం లేకపోయినా ఉపనయనము అయినవారు సకాలంలో సంధ్యావందనం, గాయత్రీ జపం చేయక పోతే వారికి అసౌచం అంటుకుంటుంది. వారు చేసే ఏ పూజ సత్ఫలితాన్ని ఇవ్వవు. అందుకే ఎన్ని ముఖ్యపనులు ఉన్నా సంధ్యావందనం తప్పక చేయాలి. సంధ్యా సమయంలో ప్రయాణాలలో ఉన్నా, ఇంటిలో లేకపోయినా కనీసం అర్ఘ్యము( సూర్యునికి 3 సార్లు నీళ్లు) ఇచ్చి గాయత్రిని జపించాలి. సంధ్యావందనం చేయకపోతే అసౌచం వస్తుందన్న భయంతో రావణుడు లింగాన్ని బాలకుడికి ఇచ్చాడు.

405. కలి బాధలు, నాగ దోషాలు తొలగాలంటే నిత్యం ఏ ఆదర్శ దంపతులను స్మరించుకోవాలి? వారికి సంబంధించిన శ్లోకం ఏమిటి?

◆ నలదమయంతులు.

"కర్కోటకస్య నాగస్య
దమయంత్యా నలస్య చ
ఋతుపర్ణస్య రాజర్షేః
కీర్తనం కలి నాశనం"

406. రావణుని వధ అయ్యాక లంక నుండి వస్తూ శివలింగ ప్రతిష్ఠ చేయాలని సంకల్పిస్తారు. హనుమంతుడ్ని కైలాసానికి వెళ్లి లింగం తీసుకురమ్మని రాముడు ఆదేశిస్తాడు. మరి ఎవరు తయారు చేసిన లింగమే రామేశ్వర జ్యోతిర్లింగముగా మారింది?హనుమంతుడు కైలాసం నుండి తెచ్చిన లింగం ఎక్కడ ఉంటుంది?

◆ సీతామాత ఇసుకతో చేసిన లింగమే జ్యోతిర్లింగం అవుతుంది.హనుమంతుడు తెచ్చిన లింగం జ్యోతిర్లింగానికి ఎదురుగా ఉంటుంది.

407. మేనా హిమవంతులకి ఎంతమంది పుత్రులు పుట్టాక పార్వతీ దేవి జన్మించింది?

◆ 100 మంది పుత్రులు

408. పార్వతీ దేవి మేనా, హిమవంతులకి ఏ మాసము ఏ తిథినాడు జన్మించింది? ఆ తిథి యొక్క మరో విశేషం ఏమిటి?

◆ చైత్ర మాసం, నవమి తిథి. శ్రీరాముడు అవతరించింది కూడా ఆ చైత్ర నవమి.

409. పర్వతము ఎవరి పుత్రుడు? గోవర్ధన పర్వత విశేషం ఏమిటి?

◆ హిమవంతుని పుత్రుడు. కృష్ణుడు బృందావన వాసులను గోవర్ధన పర్వతానికి పూజ చేయమన్నాడు. ఏకంగా 7 రోజులు కృష్ణుడు తన చేతితో ఎత్తి గొడుగు లా ఉంచి ప్రజలను రక్షించాడు.

410. గోవర్ధన పర్వతానికి రాముడికి గల సంబంధము ఏమిటి?

◆ రాముడు వారధి కట్టు టకు వానరవీరులందరినీ కొండలు తెమ్మని ఆదేశించగా ఆంజనేయుడు గోవర్ధన పర్వతం తెస్తుండగా వారధి పూర్తి అయినదని రాముడు సందేశం ఇచ్చి, ఎక్కడ కొండలు రాళ్లు అక్కడే వదలమనగా బృందావనం దగ్గర విడిచిపెట్టాడు. గోవర్ధనుడు స్వామి కార్యానికి ఉపయోగ పడలేదని బాధ పడగా ద్వాపరయుగంలో కృష్ణుడు నిన్ను అనుగ్రహిస్తాడని రాముడు వరం ఇచ్చారు.

411. గౌతముని తపస్సు ద్వారా వచ్చిన జ్యోతిర్లింగ మేమిటి? నది పేరు ఏమిటి?

◆ త్ర్యంబకేశ్వర జ్యోతిర్లింగం, గోదావరి నది.

412. నందికేశ్వర నోము ఎవరు చేస్తారు? నందికేశ్వరుడు లింగ రూపంలో ఎక్కడ ఉంటాడు?

◆ స్త్రీలు పాతివ్రత్యం సౌభాగ్యం కోసం చేసే నోము. స్వామి నర్మదా నదీ తీరంలో నందికేశ్వర లింగం గా వున్నారు.

413. ఏ మాసం లో తిథి నాడు నర్మదా నదీ స్నానం చాలా మంచిదని శాస్త్రం. ఆ రోజు సకల నదీ దేవతలు నర్మదలో ఉంటారని అంటారు. అది ఎప్పుడు?

◆ వైశాఖ శుద్ధ సప్తమి.

414. గంగా నది సంవత్సరములో నర్మదా నదికి ఎప్పుడు వస్తుంది.? ఆ రోజు నర్మదా స్నానం, నందికేశ్వర దర్శనం లేదా చితాభస్మాన్ని కలపడం వల్ల ఎటువంటి పుణ్యం కలుగుతుంది?

◆ వైశాఖ శుద్ధ సప్తమి.గంగా మాత నర్మదా నదిలో వచ్చివుంటుంది. ఈ రోజు నర్మదా స్నానం అనంతరం నందికేశ్వర లింగం ప్రదక్షిణం చేసిన, ధన ధాన్య సమృద్ధి కలుగును. చితాభస్మం కలపడం వలన శాశ్వత కైవల్యం లభించును.

415. నందికేశ్వర లింగం అని శివునికి ఎందుకు పేరు వచ్చింది?

◆ ఒకప్పుడు నంది ఈశ్వరుడిని తనకు ఆత్మలింగం కావాలని అడుగగా, శివుడు తన హృదయం నుంచి ఒక లింగం నందికి ప్రసాదిస్తాడు. ఆ లింగాన్ని నంది నర్మదా నది తీరంలో నందికేశ్వరలింగం గా ప్రతిష్టించాడు. అప్పటినుండి శివుడు అచ్చట నందికేశ్వర లింగం అను పేరిట వెలసియున్నాడు.

416. శుక్రాచార్యుని అసలు పేరు ఏమిటి? ఆయన ఎవరి పుత్రుడు?

◆ కావ్యుడు (శ్రీవత్స గోత్రం). భృగు మహర్షి పుత్రడు.

417. గోకర్ణ స్వామి ని ఏ రోజులు లేదా తిథులలో ఎవరు అర్చిస్తారు?

◆ అమావాస్య- బ్రహ్మ, విష్ణు, విశ్వే దేవతలు
పూర్ణిమ- యముడు, చిత్ర గుప్తుడు, అగ్ని, పితృదేవతలు
ఏకాదశి, చతుర్దశి- దేవతలు, గంధర్వులు
అష్టమి- సనక సనందులు, ఆది శేషుడు, రాక్షసులు
మొ|| సోమవారం- సకల నదులు, వరుణుడు, సముద్రుడు
శనివారం- వాయువు, కుబేరుడు.

418. శివ కవచం ఎవరు రచించారు? ఎందుకు అలా కవచ రూపంలో శివుడ్ని స్తుతించాల్సి వచ్చింది? శివ కవచము పారాయణము చేస్తే ఎటువంటి ఫలితాలు కలుగుతాయి?

◆ శుక్రాచార్యుడు శివుని కడుపులో వుండి రచించారు శివకవచపారయణ వలన అపమృత్యువులు అనారోగ్యం లు తొలగి సర్వ శుభములిచ్చును

419. గుహుడు శ్రీ రాముని బాల్య మిత్రుడు. శ్రీరాముడు అంతగా గుహుడ్ని గౌరవించడానికి కారణం ఏమిటి?

◆ గుహుడు పూర్వజన్మలో ఒక బోయవాడు, మహా శివరాత్రి పర్వదినాన తెలియక మూడు ఝాములందు శివలింగ అభిషేకము బిల్వార్చన చేయగాశివుడు సంతసించి ఆతనిని స్పృసించి, గంగాతీరమున సపరివారంగా నివసించమనీ శ్రీరాముని కార్యములో పాలుపంచు కుంటావని వరమిస్తాడు. శివుని స్పర్శ, వరాల ప్రభావం వలన గుహుడు శ్రీరాముని స్నేహితుడయ్యాడు.

420. గుహుని పూర్వ జన్మ వృత్తాన్తం ఏమిటి?

◆ పూర్వం అర్జున పర్వత ప్రాంతం లో ఒక బోయవాడు మహాశివరాత్రి రోజు వేటకు వెళ్లి దారితప్పి .బిల్వవృక్షం పై తలదాచుకొని కింద వున్న శివలింగం కు బిల్వపత్రం జలం సమర్పించారు (తెలియకుండా) దానికే పరమశివుడు వచ్చే

జన్మలో రామునికి మిత్రుడు గా రాముని గంగను దాటించిన పుణ్యం కీర్తి వచ్చునట్టి అమోఘమైన వరం పొందాడు.

421. పరీక్షిత్ మహారాజును తక్షకుడు అనే సర్పం కాటేస్తుందని శపించారు. ఆ భయంకర సర్ప విషము నుండి రాజును రక్షించడానికి కశ్యపుడు అనే బ్రాహ్మణుడు వస్తుండగా దారిలో తక్షకుడు కనపడి, వారి ఇరువురి విద్యలు ప్రదర్శించుకుంటారు. కశ్యపుని విద్య ను చూసి తక్షకుడు ఆశ్చర్యపోతాడు. తక్షకుని వంటి మహా సర్పాల యొక్క విషము మరియు చనిపోయిన వారిని కూడా బ్రతికించగలిగే ఆ మహా విద్య పేరు ఏమిటి?

◆ గారుడీ పరావిద్య

422. మొట్టమొదటి సారిగా ఆ విద్యను ఎవరు ఎవరికి ఇచ్చారు? ఆ విద్య గురించి ఏ పురాణము లో ఉంటుంది? కశ్యపుడు ఆ విద్యను ఎలా పొందాడు?

◆ విష్ణుమూర్తి గరుత్మంతునికి ఈ విద్యను ఇచ్చాడు. గరుత్మంతుని ద్వారా కశ్యపుడు పొంది, దీనిని 14 లక్షల జపం చేసి సిద్ధి పొందాడు.దీని గురించి గరుడ పురాణం లో ఉంది.

423. ఏకాదశులు ఎన్ని ఉంటాయి? చైత్ర శుద్ధ ఏకాదశి కి గల మరొక పేరు ఏమిటి? ఏకాదశీ వ్రత కథలు ఏ పురాణము లో ఉంటాయి?

◆ 24 ఏకాదశులు ; అధిక మాసంతో కలిపి 26 ఏకాదశులు. చైత్రశుద్ధ ఏకాదశి కి కామద ఏకాదశి అంటారు .ఏకాదశులు గురించి పద్మ పురాణం లో వున్న ది

424. చైత్ర శుద్ధ ఏకాదశీ వ్రత కథలో ఉన్న గంధర్వుడు మరియు అతన్ని శపించిన నాగరాజు పేరు ఏమిటి?

◆ పుండరీకుడు నాగరాజు, లలితుడు గంధర్వుడు

425. వ్యాస భగవానుడు రచించిన అష్టాదశ పురాణముల పేర్లు ఏమిటి?

◆ 1. మత్స్య పురాణము 2. మార్కండేయ పురాణము 3. భాగవత పురాణము
4. భవిష్య పురాణము 5. బ్రహ్మాండ పురాణము 6. బ్రహ్మ పురాణము
7. వరాహ పురాణము 8. వామన పురాణము 9. వాయు పురాణము
10. విష్ణు పురాణము 11. అగ్ని పురాణము 12. నారద పురాణము
13. స్కంద పురాణము 14. లింగ పురాణము 15. గరుడ పురాణము
16. కూర్మ పురాణము 17. పద్మ పురాణము 18. బ్రహ్మ వైవర్త పురాణము

426. పరమ పవిత్రమైన శ్రీ అగ్ని పురాణం ఎన్ని వేల శ్లోకాలతో ఉంటుంది? ఈ పురాణం ఎవరు ఎవరికి చెప్పారు?
అగ్ని పురాణంలో మొత్తం శ్లోకాలు 12,000, అగ్నిదేవుడు వశిష్టుడికి చెప్పారు, వశిష్ట మహర్షి వ్యాసుడికి చెప్పారు, సూత మహర్షి వ్యాసుడు చెప్పారు.

427. వాస్తు, జ్యోతిష్య శాస్త్రం, ఆలయ ప్రతిష్ఠ లగురించి, దేవతా అర్చన విధానాల గురించి ఏ పూరాణంలో విపులంగా ఉంటాయి?

◆ అగ్ని పురాణం లో ఉంటుంది

428. చనిపోయిన శవాన్ని గౌరవించి ఆశ్రయం ఇచ్చినా, శవంతో పాటు నడిచినా ఎటువంటి ఫలితం వస్తుందని అగ్నిపురాణం చెబుతోంది?

◆ వంద అశ్వమేధ యాగాలు చేసిన పుణ్యం వస్తుంది

429. నూతన ఆలయాల విగ్రహ ప్రతిష్ఠా సమయంలో లేదా కుంభాభిషేకం లో పాల్గొంటే వచ్చే పుణ్యం ఏమిటి? (అగ్ని

పురాణము).

◆ ఎన్నో జన్మల పుణ్యం ఉంటే గాని నూతన ఆలయాలు లేదా విగ్రహప్రతిష్ఠ సమయంలో పాల్గొనలేరు. ఎన్నో జన్మముల పాపాలు తొలగుతాయి. పితృదేవతలు తరిస్తారు. ఇంటిలోని వారికి సకల శుభాలు కలుగుతాయి.

430. ఆలయ నిర్మాణానికి ఇటుకలు సమర్పించడం, ఆలయానికి తగిన ధన సహాయం చేయడం లేదా ఏదో ఒక విధంగా ఆలయ నిర్మాణంలో పాల్గొనడం వల్ల ఎటువంటి పుణ్య లోకాలు పొందుతారు? (అగ్ని పురాణము)

◆ స్వర్గలోక ప్రాప్తి. ఎన్ని ఇటుకలు సమర్పించిన అన్ని మహాయుగాల కాలం (43,20,000 సం!! ఒక మహాయుగం) స్వర్గలోకంలో సుఖిస్తారు.

431. గయాసురుడు ఎవరు? ఆయన శ్రీ మహావిష్ణువు కోసం ఎందుకు తపస్సు చేసాడు? (శ్రీ అగ్ని పురాణం)

◆ గయాసురుడు ఒక భయంకర రాక్షసుడు, నాలుగు చేతులు కలిగి మహా బలాఢ్యుడు కూడాను. ఇతడు "మా రాక్షసు లందరూ బ్రహ్మ, శివుని కోసం తపమాచరించి విష్ణు ద్వేషులై మరణించారు, కాబట్టి నేను అలాగాక, శ్రీమహావిష్ణువు కోసం తప మాచరిస్తానని" తలచి తపస్సు చేస్తాడు.

432. గయాసురునికి శ్రీమహావిష్ణువు ఇచ్చిన వరం ఏమిటి? (శ్రీ అగ్ని పురాణం)

◆ గయాసురుడు తన శరీరం విశ్వంలోని సర్వ నదీతీర్థాలు, సర్వ క్షేత్రాల నిలయం అయి జనులు ఆతడి శరీరాన్ని చూచిన వెంటనే మోక్షం పొందాలని వరం కోరుకోగా, శ్రీహరి "తథాస్తు" అని పలికి ఆమోదించాడు.

433. పాద గయ ఎక్కడ ఉన్నది?

◆ గయ 3 చోట్ల ఉంటుంది. పీఠాపురం (ఆంధ్ర.ప్ర), పశ్చిమ గోదావరి లో ఉన్నది పాదగయ క్షేత్రం. ఇక్కడ కూడా శ్రాద్ధాది క్రియలు చేస్తారు. ఇక్కడే శ్రీ పురుహూతిక అమ్మవారు (శక్తి పీఠం), దత్తాత్రేయ అవతారమైన శ్రీపాద శ్రీవల్లభ స్వామి వారు జన్మించారు. శివుడు శ్రీ కుక్కుటేశ్వరునిగా వెలిసాడు. పరమ పవిత్రము ఈ పాదగయా క్షేత్రం.

434. దేవతలు గయుని శరీరం మీద ఎందుకు హోమము చేసారు?

◆ పృథ్వి పై జనులందరు గయాసురుని చూచినంతనే వైకుంఠం చేరుకుంటున్నారు,అందువలన భూమి సూన్యం అయిపోయింది. ఎవరు ఆలయాలు వెళ్లడం లేదు. యజ్ఞాలు చేయడం లేదు. దేవతలు ఈ విషయమై, విష్ణువుతో మొరపెట్టుకోగా, "మీరు భూలోకంలో గయాసురునితో - విష్ణుకొరకై యజ్ఞం చేస్తున్నా మని, ఆతని శరీరంపై చేయ డానికి అతనిని ఒప్పించండి." అని తెలుపు తాడు. మహా విష్ణు భక్తుడైన గయాసురుడందులకు ఒప్పుకుంటాడు. హోమము చేసి గయాసురుని అతనిని తప్పించాలని దేవతల ప్రయత్నం.

435. గయలో శ్రాద్ధం ఎందుకు తప్పక పెట్టి తీరాలని శాస్త్రము?

◆ గయాసురుని శరీరంపై దేవతలు చేసిన యజ్ఞంలో బ్రహ్మ స్వయంగా పూర్ణాహుతి ఇస్తాడు. అచ్చట పితృదేవ తలు, త్రిమూర్తులు, సర్వదేవీ దేవతలు ఆ పుణ్య శిలపై కొలువుంటారు. అది మహా పుణ్యక్షేత్రం అయినది. ఇచ్చట పెట్టిన శ్రాద్ధం వలన వారి వారి పితృదేవతలు ఊర్ధ్వ లోకాలను చేరు కుంటారు. బ్రహ్మచే విధించిన చతుర్విధ మోక్షములలో " గయాశ్రాద్ధం ఒకటి ", అందుచే గయలో శ్రాద్ధం తప్పక పెట్టాలని శాస్త్రం.

436. గయ లో ఉన్న విష్ణువు పేరు ఏమిటి?

◆ ఆదిగదా ధరుడు . ఈపేరు - "గదుడు" అనే రాక్షసుడు విష్ణువుపై దాడిచేయగా ఆపోరులో విష్ణువు ఆరాక్షసుని

వధించగా, వాని ఎముకతో విశ్వకర్మ ఒక గధని తయారు చేయగా, అది ధరించి విష్ణువు ఆదిగదాధరు డైయ్యాడు.

437. గయలో ఉన్న నది పేరు ఏమిటి? ఆ నది వైశిష్ట్యం ఏమిటి? (శ్రీ అగ్ని మహా పురాణం)

◆ ఫల్గు నది. ఇది బ్రహ్మ కమండలంనుండి వెలువ డినది, నూరుకోట్ల నదీజలా లతో నిండి ఉంటుంది. ఎప్పుడూ జలంతో నిండి యుంటుంది (ఇప్పుడు కేవలం వర్షాకాలంలోనే నీరు చూడగలం - బ్రహ్మ శాప ఫలం)

438. ఎన్ని పుణ్య కార్యాలు చేసినా చనిపోయిన వారికి గయా శ్రాద్ధం పెట్టక పోతే వారు అంత సులభంగా తరించరు. శ్రాద్ధం పెట్టని వారి పుత్రులు, వంశస్తులు కూడా వృద్ధి చెందరు. మరి గయలో శాస్త్రోక్తంగా శ్రాద్ధం చేసే అవకాశం లేకపోతే ఎలా? శ్రాద్ధం పెట్టినవారికి చెందుతుందా? పితృదేవతలు నిజంగా తరిస్తారా? (శ్రీ అగ్ని మహా పురాణం)

◆ గయలో పెట్టిన శ్రాద్ధం వలన పితృదేవతలు, నూరు తరాలవరకు ఊర్ధ్వ గతికి (స్వర్గంలో నున్న వారు బ్రహ్మలోక గతి చెందుట) పోతారని బ్రహ్మదేవుడే స్వయంగా చెప్పియున్నాడు.

అందువలన జీవితంలో ఒక్క సారైనా గయకు వెళ్ళి పిండప్రదానం చేయాలి.

అట్లు చేయలేనివారు పితృదేవతల మోక్షప్రాప్తికి భాగవత సప్తాహం పెట్టించాల్సిందే, వేరే దారిలేదు. గయలో శాస్త్రోక్తంగా బ్రాహ్మణులు శ్రాద్ధం పెట్టేవారు దొరకక పోయినా పర్లేదు. ఏ విధంగా పెట్టినా పుణ్యమే.

439. శాస్త్ర జ్ఞానం లేక చాలామంది స్త్రీలు మంగళ, శుక్ర వారాలు తలస్నానం చేస్తున్నారు. అగ్ని పురాణము ప్రకారము స్త్రీలు, పురుషులు తలస్నానము ఏ రోజులు చేయరాదు? -శ్రీ అగ్ని మహా పురాణము

◆ మగవారైనా స్త్రీలైనా మంగళవారం ,శుక్రవారం, ఆదివారం చేయరాదు.

440. మంగళ, శుక్ర, ఆదివారం తలస్నానం ఎందుకు చేయరాదని మన పురాణాలు చెబుతున్నాయి? ( పండుగలు, పర్వ దినాలలో ఈ నియమం వర్తించదు)

-శ్రీ అగ్ని మహా పురాణము

◆ అశుభం, లక్ష్మీ దేవి విడిచి పెడుతుందని శాస్త్రం.

441. కొత్త బట్టలు వారం లో ఏ రోజులలో మాత్రమే వేసుకోవాలని శాస్త్రం?

(శ్రీ అగ్ని మహాపురాణం)

◆ కొత్త వస్త్రాలు ధరించడానికి ముందు అంచులకు కొద్దిగా పసుపు అద్దాలి.

కొత్తబట్టలని వారంలో బుధ, గురు, శుక్ర వారాలు మాత్రమే వేసుకోవాలి. మిగిలిన నాలుగు రోజులు వేసుకోరాదు.

కానీపండుగలు వివాహ,ఉపనయన,గృహప్రవేశ, శ్రావణ మంగళవారాలలో, మినహాయింపు వుంది.

442. ఉద్యోగము లో చేరడానికి లేదా మారడానికి ఏ నక్షత్రాలలో చేరాలని శాస్త్రం?

◆ భరణి, పూర్వఫల్గుణి, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, ఆర్ద్ర, ఆశ్లేష, మఖ, స్వాతి, కృత్తిక, విశాఖ - ఈ నక్షత్రాలలో చేరరాదు. మిగిలిన 17 నక్షత్రాలలో చేరవచ్చును.

443. పిల్లలకు అక్షరాభ్యాసం ఎప్పుడు చేయాలి? ఏఏ తిథులు, వారాలు పనికిరావు? ఏ సంవత్సరంలో అక్షరాభ్యాసం నిషిద్ధం, కలిగే అనర్థాలు వివరణ

◆ అక్షరాభ్యాసము 5 వ సంవత్సరం లో మాత్రము పనికిరాదు. దసరా పాడ్యమి, షష్ఠి, సున్న తిథి పూర్ణిమ మంగళ

వారం కాకుండా ఇతర తిథులలో లక్ష్మీ నారాయణలను పూజించి బియ్యం లో  శివ నామము వ్రాయాలి.  దసరా నవరాత్రులలో అన్ని తిథులు పనికి వస్తాయి

444. ఉపనయనం ఏఏ మాసాలలో చేయొచ్చు తెలుపుట, యజ్ఞోపవేతం ఏ నిషిద్ధ తిథులలో మార్చరాదు?

◆ ఉత్తరాయణం లో చేయాలి.  అష్టమి, నవమి, దశమి, ఏకాదశి ద్వాదశి, త్రయోదశి, అమావాస్య ధరించకూడదు

445. క్షవరం (గడ్డం తీసుకోవడం, జుట్టు కత్తిరించడము) ఏఏ వారాలు పనికిరావు?

◆ ఆదివారం, మంగళవారం, శుక్రవారం పనికిరాదు.

446. క్షవరానికి గల నియమాలు ఏమిటి?

◆ క్షవరం అమావాస్య, పూర్ణిమ, అష్టమి, గ్రహణ సమయాలలో  చేయరాదు. మధ్యాహ్నం 12 దాటిన తరువాత లేదా అన్నం తిన్న తర్వాత చేయరాదు. ఈ నియమం కర్మ కాండ (చనిపోయినవారికి చేయు  కాండ) చేయునప్పుడు వర్తించదు.

447. కొత్త వస్తువులు, రత్నాలు, ఏఏ నక్షత్రాలలో కొన్నా లేదా అమ్మినా లాభం ఇస్తాయి?        (శ్రీ అగ్ని మహాపురాణం)

◆ క్రొత్త వస్తువులు :-భరణి, అశ్లేష,ధనిష్ట, పుబ్బ,పూర్వాభాద్ర, పూర్వాషాఢ,కృత్తిక నక్షత్రాలలో కొంటే హాని. మిగిలిన 20 నక్షత్రాలలో కొనవచ్చు/అమ్మవచ్చు.

రత్నాలు :- రేవతి, అశ్విని, ధనిష్ట,హస్త,చిత్త,స్వాతి, అనూరాధ, విశాఖ నక్షత్రాలలో  రత్నాలు ధరించడం చాలా మంచిది.

448. బుధాష్టమి పర్వదినం ఎప్పుడు జరుపుకోవాలి? ఈ వ్రతాన్ని ఆచరిస్తే వచ్చే ఫలితం ఏమిటి? (శ్రీ అగ్ని మహాపురాణం).

◆ బుధాష్టమి వ్రతం,     బుధవారం - అష్టమి కలిసివస్తే, ఆరోజు ఆచరించవచ్చు.  గృహస్తులకు ఐశ్వర్యం, మోక్షము సిద్ధించును. దేవతలను, మహాత్ములను నిదించిన పాపం నుండి తొలగి పోయెదరు.

449. భూలోకంలో ఉన్న దేవతా స్త్రీలకు బుధాష్టమి వ్రతం చేయమని ఎవరు చెప్పారు?

◆ శ్రీ మహావిష్ణువు బ్రాహ్మణ వేషంలో వచ్చి బుధాష్టమి వ్రతం గురించి వివరించి చెబుతాడు. ఆ వ్రతం ఆచరించిన పుణ్యం చేత మీరు తిరిగి దేవ లోకానికి వెళ్లగలరు అని చెబుతాడు.

450. దేవతా స్త్రీలు భూలోకంలో ఎందుకు పడ్డారు? వారు చేసిన తప్పు ఏమిటి?

◆ దేవతా స్త్రీలు మహాత్ములగు ఋషులను విమర్శించిన కారణంగా ఆకాశగమన శక్తి విహీనులై భూలోకంలో పడతారు. అందుకే మహాత్ములని, తప:శక్తి ఉన్న వారిని నిత్యం అనుష్టానం చేసుకునేవారిని, గురు సేవ చేసే వారిని , గురువులని విమర్శించరాదు. వారిని విమర్శించడం, నిందచేయడం వల్ల అంతవరకు మనం చేసిన పుణ్యము తరిగిపోతుంది.

451. వ్రతము లలో బుధాష్టమి వ్రతం చాలా సులభమైనది అని పెద్దలు చెబుతారు. ఈ వ్రతం ఎలా చేయాలి? ఈ వ్రతం గురించి ఏ పురాణంలో ఉన్నది?

◆ ఈ వ్రతమును ఆచరించ దలచిన వారు

రెండు వ్రేళ్ళు(చూపుడు వేలు, మధ్యవేలు ) విడచిన పిడికిలితో ఎనిమిది పిడికిళ్ళ బియ్యముతో అన్నము వండి దీనిని దర్భలు ఉంచిన మామిడాకుల దొన్నెలో  నైవేద్యం పెట్టవలెను..  ఇలా సమేతుడగు బుధుని పూజించి, బుధాష్టమీ వ్రత కథ విని భోజనము చేయవలెను పిదప బ్రాహ్మణులకు తండుల(బియ్యం)సహిత మగు కర్కటి(చెంబు) దానము చేసి, యథా శక్తిగా దక్షిణ ఇవ్వవలెను.

452. బుధాష్టమి వ్రతం చేసిన వారికి రాజయోగం,ఐశ్వర్యం కలుగుతుందని శాస్త్రం. మరి ఈ వ్రత కథలో శాప గ్రస్తులైన దేవతా స్త్రీలు బుధాష్టమి వ్రతం చేయగా చూసిన కౌశికునికి ఎటువంటి యోగం కలేగింది?

◆ బుధాష్టమీ వ్రతం దేవతలు చేస్తుండగా చూసిన పుణ్యం వలన అనుకోకుండా అయోధ్యా నగరానికి కౌశికుడు రాజుగా ఎన్నుకొన బడ్డాడు, రెండు బుధాష్టమి వ్రతాల పుణ్యం దారబోసి నరకంలో పడ్డ తన తండ్రిని స్వర్గం చేర్చ గలిగాడు.

453. ఆలయ నిర్మాణంలో పాల్గొన్న వారికి ఎటువంటి గతులు కలుగుతాయి?

(శ్రీ అగ్ని మహాపురాణం)

◆ ఆలయ నిర్మాణంలో ఎంత సాయం చేస్తే అన్ని వేల సంవత్సరములు మోక్షం లభిస్తుంది. ఒక బస్తా ఇసుక ఆలయనిర్మాణానికి దానం చేసిన వాడు, ఆ బస్తాలో లక్ష ఇసుక రేణువు లుంటే లక్ష వేల సంవత్స రములు మోక్షం లభిస్తుంది.

454. వ్యసన పరులు లేదా నిత్యం మాంసం తినేవారు దుర్గతులు పొందకుండా ఉండాలంటే ఏ ప్రాయశ్చిత్తం చేసుకోవాలి?

(శ్రీ అగ్ని మహాపురాణం)

◆ పురాణశ్రవణం చేయుట. సుగంధ ద్రవ్యాలతో/పుష్పాలతో విష్ణువుని పూజించుట. కార్తీక మాసంలో శివ దర్శనం, సోమవార వ్రతం ఆచరణ, అన్నదానం చేపించుట. కార్తీక శుద్ద ద్వాదశిన విష్ణువుని పూజించి బ్రాహ్మణులకు స్వయంపాకం ఇచ్చుట. మాఘ పంచ మాసాలు(మార్గశిర, పుష్యమి, మాఘ,ఫాల్గుణము,చైత్రము)లో విష్ణవుకి ఎంతో ప్రీతికరమైన మాసాలు : "అన్నదానం చేస్తే గోలోకంలో శాశ్వత నివాసం " అని అగస్త్యులవారు భూలోక సంచార సమయంలో చెప్పి యున్నారు. ఇక స్వయంగా అగ్ని దేవుడు చెప్పిన కౌముద వ్రతం :- అశ్వయుజ మాసం నుండి మళ్ళీ వచ్చే అశ్వయుజ మాసం వరకు ప్రతి ఏకాదశి తిథిన వెండి దీపంలో ఆవునెయ్యి వేసి, స్వయంపాకంతో, పాయసం వంటకాలతో సహా దీప దానం - ఒక బ్రాహ్మణునకు, "ఓం నమో భగవతే వాసుదేవాయ" అంటూ - దానం చేసిన సర్వ పాపములకు ప్రాయశ్చితం అవుతుంది.

455. అగ్ని పురాణము లో శీఘ్రముగా లక్ష్మీ కటాక్షం కోసం ఎలా పూజ చేయాలని ఉన్నది?

◆ మందార పూలు మరియు ఉమ్మెత్త పూల రసం సేకరించి అందులో పచ్చకర్పూరం కలిపి, మహా మృత్యుంజయ మంత్రంతో శివునికి అభిషేకం చేసిన లక్ష్మి కటాక్షం కలుగుతుంది.

456. భార్యాభర్తల మధ్య ఏ విధమైన చింతలు లేకుండా అన్యోన్యము గా ఉండడానికి లేదా గొడవలు కలగకుండా ఉండడానికి, విడిపోయినా కలవడానికి ఏ విధముగా పూజ చేయాలని అగ్నిపురాణములో చెప్పారు?

◆ పూజావిధానం :- మందార పూలు మరియు ఉమ్మెత్త పూల రసం సేకరించి అందులో ఆవు మూత్రం కలిపి కొంచం సేపు ఎండలో పెట్టాలి. తరువాత, 108 మందార ఆకులపై భార్య లేదా భర్త పేరు వ్రాసి పై రసంలో ముంచి ఆకులను ఎండ బెట్టాలి. వాటితో మహా మృత్యుంజయ మంత్రం జపిస్తూ 108 సార్లు ఎండబెట్టిన ఆకులు శివునికి సమర్పించాలి. అలా చేసినచో భార్యాభర్తలు గొడవలు పడకుండా అన్యోన్యంగా ఉంటారు.

457. చెరువులు, కాలువలను పూడ్చడం వల్ల ఎటువంటి పాపాలు కలుగుతాయి?

(శ్రీ మద్ అగ్ని మహా పురాణము)

◆ నరకానికి పోతారు. ఒకవేళ పూడ్చిన.స్తలములలో ఇల్లు కట్టు కుని అక్కడ వుండేవారికి కూడ ప్రమాదం దోషం

మంచిదికాదు

458. భగవద్ ఉపాసనలో దరిద్ర నారాయణ సేవ కూడా చాలా ఉత్తమం  అంటారు. దరిద్ర నారాయణ సేవ అంటే ఏమిటి?

(శ్రీ మద్ అగ్ని మహా పురాణము)

◆ పేదవారికి తగిన సహాయం చేయుట,  అన్నంపెట్టుట (నిజంగానే యేమిలేనివారికి ఆకలితో వున్న వారికి) దత్తత తీసుకుని చదువు చెప్పించుట మంచిసహాయం చేయుట చాలా చాలా పుణ్యం. దీనినే దరిద్ర నారాయణ సేవ అంటారు.

459. యాజ్ఞవల్క్యుడు ఎవరి శిష్యుడు? ఆయన చేసిన పొరపాటు ఏమిటి?

◆ యాజ్ఞవల్క్యుడు వైశంపాయనుని శిష్యుడు. గొప్ప గురు శుశ్రూష చేసి విద్యలన్నీ పొందాడు. కొన్నాళ్ళకి ఈతడు అహంకరించి తనను తాను గురువు కన్న అధికుడనని తలచి గురుమాత ఇచ్చే కందమూలాలను పారవైచి గురువు ఆశ్రమానికి కూడావెళ్ళడం మానివేశాడు. గురువు ఆగ్రహించి - ఆతడు నేర్చిన విద్యలన్నీ క్షణంలో కక్కించి, ఇతర శిష్యులకు ఆవిద్య లను అనుగ్రహిస్తాడు.

460. యాజ్ఞవల్క్యుడు, తను చేసిన తప్పును ఎలా సరిచేసుకోవాలని ప్రయత్నించాడు? ఆ తరువాత ఏమయ్యింది?

◆ ఒక్కసారి గురుశాపానికి గురి ఐతే ఇంకే దేవతను ఆశ్రయించినా తగినంత ఫలితం రాదు. మళ్ళీ దయార్ధహృదయుడైన గురువు దయచూపాల్సిందే.  యాజ్ఞవల్క్యుడు సూర్యోపాసన చేయగా, సూర్యుడు "సరస్వతీ కవచం" అనుష్టించమని ఇస్తాడు. సరస్వతీ మాత విద్యలన్నీ ఇవ్వదలుచు కుంటుంది కానీ, ఈతడు గురు ద్రోహి అగుట మూలాన జాప్యం జేస్తుంది. అపుడు యాజ్ఞవల్క్యుడు మళ్ళీ వైశంపాయనుని ఆశ్రయించి క్షమించ మని వేడుకోగా, దయా సాగరుడైన గురువు మన్నించి సరస్వతీ మాతను విద్యలిమ్మని ఆదేశింపగా అపుడు ఆమె "శుక్ల యజుర్వేదం" అను క్రొత్త వేదం ఇస్తుంది.దానిని బోధించి యాజ్ఞవల్క్యుడు "నక్షత్రమండలం" అను స్వర్గాన్ని అధిరోహిస్తాడు. తుదకు గురు కటాక్షం వలన యాజ్ఞవ ల్క్యుడు కారణజన్ము డయ్యాడు.

461.రుద్రాక్ష మాలలో సంఖ్య ఎలా ఉండాలి.గృహస్థులు ఎన్ని  ముఖాల రుద్రాక్షలు ధరించాలి? (శ్రీ అగ్ని పురాణం)

◆ రుద్రాక్షలు ఎప్పుడూ విషమ సంఖ్యలో వుండాలి అంటే 108 మధ్యలో ఒకటి కలిపి 109 వుండేటట్లుగా ధరించాలి. గృహస్థులు ఏక, త్రిముఖ, పంచముఖ రుద్రాక్షలు ధరించాలి. బ్రహ్మచర్య వ్రతంపాటించేవారు 2-4-6 ముఖములుగల రుద్రాక్షలు ధరించిడం మంచిది.

462. రుద్రాక్షలు ధరించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి? రుద్రాక్షలు గురువుల ద్వారా వేసుకొన్నాక ఎప్పుడు తీయొచ్చు?

(శ్రీ అగ్ని పురాణం)

◆ జాగ్రత్తలు:- రుద్రాక్షలు దృఢం గా వుండాలి. మేలిమి అయి ఉండాలి.  పూర్తిగా గుండ్రంగా వుండరాదు. కంటకంగా వుండి గుచ్చుకున్నట్లైతే చాలా మంచిది. గురువులద్వారా వేసుకున్నాక చచ్చేంతవరకు, ఎట్టి పరిస్తుల లోనూ తీయరాదు. అవి మన శరీరంలో ఒక భాగంగా పరిగణించాలి. ఇలా చేస్తే మోక్షప్రాప్తి సిద్దిస్తుంది.

463. శ్రీ ఆదిశంకరాచార్య స్వామి వారు ఎక్కడ, ఏ మాసం, ఏ తిథి నాడు జన్మించారు?  వారి తల్లిదండ్రుల పేర్లు ఏమిటి?

◆ శ్రీ ఆదిశంకరాచార్య స్వామి వారు వైశాఖ మాసం, శుక్ల పంచమి తిథి, మృగశిర నక్షత్రం లో  కేరళ రాష్ట్రం లోని - కాలడి అనే గ్రామంలో జన్మించారు. తల్లి దండ్రులు - ఆర్యాం బ , శివగురులు వీరిది కృష్ణయజుర్వేద శాఖ - నంబూద్రి బ్రాహ్మణులు.

464. సంతానం కోసం శంకరుల తల్లి తండ్రులు ఏ ఆలయం లో  దీక్షతో అనుష్టానం చేశారు? ఆ ఆలయం ఎక్కడ ఉన్నది?

◆ శ్రీ శంకరుల తల్లి దండ్రులు త్రిచూర్ లోని వృషాచల పర్వతంపై వున్న శివుని ఆలయంలో భక్తితో సంతానంకోసం అనుష్టానం చేసారు. ఈ ఆలయం కాలడికి సమీపం లో వుంది.

465. భగవద్ రామానుజాచార్య స్వామి ఏ మాసం, ఏ తిథినాడు, ఎక్కడ  జన్మించారు?

◆ భగవధ్ శ్రీ రామానుజా చార్య స్వామి వారు  వైశాఖ శుక్ల పంచమి ఆరుద్ర నక్షత్రం లో జన్మించారు.  - కాంచీపురం దగ్గర గల శ్రీపెరంబుదూర్ గ్రామంలో జన్మించారు.

466. శంకరాచార్య స్వామి వారు రచించిన మొదటి స్తోత్రం ఏమిటి? ఏ వయసులో ఎక్కడ చేశారు?

◆ శ్రీ శంకరులు బాల బ్రహ్మ చారిగా నున్నపుడు భిక్ష కోసం ఒక పేదరాలి ఇంటికెళ్ళి అడుగగా ఆమె ఇంటిలో ఏమీలేక ఒక ఉసిరికాయ స్వామికి దానంచేయగా ప్రీతిచెంది మెట్టమొదట కనకధారా స్తోత్రం ఆసువుగా పలుకగా లక్ష్మీదేవి బంగారు ఉసరికలు వర్షంగా కురిపిస్తుంది. ఇప్పటికీ ఆ ఇల్లు కాలాడి గ్రామం దగ్గరలో ఉన్నది. అప్పటి శంకరుల వయస్సు సుమారు 5 సం||".

467. శంకరాచార్య స్వామికి  అద్వైత అనుభూతి ఏ క్షేత్రానికి వెళ్ళాక వచ్చింది?

◆ శ్రీశైల క్షేత్రములో

468.సౌందర్య లహరి స్తోత్రాన్ని ఆది శంకరులు ఏ క్షేత్రంలో పూర్తిచేసారు?

◆ సౌందర్యలహరి స్తోత్రాన్ని శంకరులు శ్రీశైల క్షేత్రం లోని ఫాల ధార, పంచ ధార దగ్గర తపస్సు చేస్తూ పూర్తి చేశారు.

469. ఈ క్రింది పటం లో ఉన్న ఆది శంకరులు ఎక్కడికి వెళ్లారు?



◆ కైలాసం వెళ్లితే శివుడు స్పటికలింగాలని శంకరాచార్య స్వామివారికి ఇచ్చారు.

470. భగవత్ రామానుజులు  శిష్యుల కోరిక మేర  తమ పార్థివ దేహాన్ని ఒక క్షేత్రం లో మూలికలతో కప్పి భద్రపరిచారు. ధ్యాన ముద్రలో ఉన్న స్వామివారిని  ఇప్పటికీ అందరం దర్శించుకోవచ్చు. ఆ క్షేత్రం ఎక్కడ ఉన్నది?

◆ శ్రీ రంగం ,తిరుచ్చి, శ్రీరంగనాథస్వామి వారి ఆలయంలో ఇప్పటికీ స్వామి వారి ధ్యాన ముద్రలో ఉన్న దేహాన్ని

దర్శించవచ్చును.

471. ఆదిశంకరుల తో కూర్చుని ఉన్న ఆ నలుగురు ఎవరు? వారి పేర్లు ఏమిటి? వారిని శంకరులు ఏ ఏ పీఠాలకు అధిపతులుగా నియమించారు?




◆ నలుగురు శిష్యులు, పద్మపాదాచార్యులు - గోవర్ధన పీఠం - తూర్పున, సురేస్వరాచర్యులు - శృంగేరి శారదా పీఠం - దక్షిణాన, హస్తమలకాచర్యులు - ద్వారకా పీఠం - పడమరన, తోటకాచార్యులు - జ్యోతిర్మఠ పీఠం - ఉత్తరాన.

472. భగవద్ రామానుజల తో ఉన్న ఆ నలుగురు శిష్యులు ఎవరు?



◆ ఎంబర్, అరులలపెరుమాల్, కూరత్తాల్వార్, ముడలియందన్.

473. ఈ క్రిందిచిత్రం లోని సన్నివేశం ఏమిటి? శంకరులు ఎవరితో వాదిస్తున్నారు?



◆ చిత్రంలో మండనమిశ్రులు ఆయన భార్య ఉభయభారతి లతో శ్రీశంకరులు తర్కవాదన చేయుట. ఈ వాదనలో మండనమిశ్రులు ఓడిపోగా ఉదయభారతి, తనతోకూడ వాదించమని శ్రీ శంకరులను అడుగుట. ఆమె "మన్మధకళల" గురించి అడుగగా, బ్రహ్మచారియైన శంకరులు ఆమె ప్రశ్నల జవాబుకై కొంత సమయ మడుగుట.

474. ఈ క్రింది చిత్రం లో నదిలో పద్మాల మీద నడుస్తున్నది ఎవరు? ఎందుకు?




◆ పద్మాలమీద నడుస్తున్నది శ్రీశంకరుల శిష్యుడు సదానందుడు. నదికి ఆవలనున్న ఈయనను నదికి ఈవలనున్న శంకరులు వెంటనే రమ్మనగా గురు వుపై అపారభక్తితో ప్రవహిస్తున్న నది దాటి ఈవల పక్కకి వచ్చుట, చిత్రంగా ఆయన పాదాలక్రింద పద్మం వెలచుటచే ఆయనను పద్మపాదుడని పిలవసాగిరి.

475. హనుమంతుడి సంపూర్ణ చరిత్ర, హనుమంతుని భక్తుల కథలు ఏ పురాణం లో ఉంటాయి. ఎవరు రచించారు?

◆ పరాశర మహర్షులవారు రచించిన "పరాశర సంహిత" లో సంపూర్ణ మనుమంతుని చరిత్ర మరియు భక్తుల కథలు పొందు పరచబడివున్నాయి.

476. వ్యాసుడు ఎందుకు హనుమంతుని గురించి ఏ పురాణముల్లో ఎక్కువ చెప్పలేదు?

◆ హనుమంతుని కథలు సంధర్భానుసారం మాత్రమే వ్యాసుడు వివరించాడు. అందులకు కారణం వ్యాసుని తండ్రి అయిన శ్రీ పరాశరులవారు శ్రీవ్యాసులవారితో - సంపూర్ణ హనమంతుని చరిత్ర తాను రచన చేయదలుచుకున్నట్లు మనవి చేసాడు.

476. హనుమంతుని తల్లి ఎవరు? ఆవిడ ఎవరి పుత్రిక?

◆ హనుమంతుని తల్లి అంజనాదేవి, ఈమె అహల్య గౌతమ మహర్షుల సంతానము. కానీ పెరిగింది కుంజరుడు, వింధ్యావళి అను శివభక్తుల దగ్గర.

477. వాలి సుగ్రీవులు ఎవరి పుత్రులు?

◆ బ్రహ్మ మానస పుత్రుడు ఋక్షరజుని పుత్రులు. వాలి ఇంద్రుని అంశతో జన్మించగా, సుగ్రీవుడు సూర్యుని అంశతో జన్మించారు.

478. శ్రీ మహావిష్ణువు వృక నారాయణ అవతారం ఎందుకు ఎత్తాడు?

◆ గర్ధబేశ్వరుని ఆగడాలకు తాళలేక దేవతలందరూ- బ్రహ్మదేవుని ఆదేశంపై శ్రీ మహావిష్ణువుని వేడుకుంటారు. అపుడాయన వారందరినీ తీసుకొని శివుని దగ్గరకు వెళ్ళి గర్ధబేశ్వరుని మరణరహస్యం అడుగగా, అది నేను వాడికి వరం ఇచ్చాను కాబట్టి, నేను చెప్పనని శివుడుతెలుపగా, మహావిష్ణువు నేనే తెలుసుకొని వాడిని హతమారుస్తానని అంటాడు. అందుకు శివుడు అలా జరిగితే నేను నీకు నమ్మినబంటునై సేవచేస్తానని పలుకుతాడు. మహావిష్ణువు కూడా అలా నేను చేయలేనినాడు నీ సేవకుడనౌ తానని ఒకరికొకరు ప్రతిజ్ఞ పూనుతారు. గర్ధబేశ్వరుని మరణ రహస్యం వాడినోటినుండి రాబట్టు టకై శ్రీమహా విష్ణువు మోహినీ అవతారం దాల్చి, వాడిని ఆకట్టు కొని మరణరహస్యం తెలుసుకొని, వృకనారాయణ అవతారం (తల మాత్రం నక్కతల- మిగిలిన దేహం మానవుడుగా) దాల్చి గర్ధబేశ్వరుని శరీరాన్ని లోకశ్రేయస్సు కొరకు కొరికితినేస్తాడు.

478. హనుమంతుని గురువు ఎవరు? హనుమంతుడు లంకకు వెళ్ళబోతూ మొదట తూర్పువైపు తిరిగి ఎందుకు నమస్కరించాడు?

◆ హనుమంతుడు మొదట బృహస్పతి దగ్గర సర్వశాస్త్రాలు అభ్యసించి, తరువాత సూర్యదేవుని దగ్గర వేదవేదాంగాలు వ్యాకరణం అభ్యశించాడు. , శాస్త్ర ప్రకారం, దక్షిణ దిక్కుగా ప్రయాణం సాగించాలంటే ముందుగా తూర్పువైపు మూడడుగులు వేయాలి, అందకు ప్రతీకగా హనుమంతుడు తూర్పు వైపు తిరిగి సూర్యునికి మొదట నమస్కరించి, తరువాత ఇంద్రాది దేవతలకు, వాయు దేవునికి, అగ్ని దేవుని, బ్రహ్మదేవునికి నమస్కిరించి ఆకాశంలోనికి ఎగురుతాడు.

479. హనుమంతుని పంచముఖముల పేర్లు ఏమిటి?

◆ హనుమంతుని పంచముఖాలు

1. వానరము

2. గరుడ

3. వరాహం

4. నరసింహ

5. అశ్వము

480. అంజనాదేవి, కేసరి తనయుడుగు హనుమంతునికి, పార్వతీ గర్భసంభూత అని, అగ్ని పూత అని, వాయు పూత అని నామములు ఎందుకు వచ్చాయి?

◆ ఒకప్పుడు పార్వతీపరమే శ్వరులు వానరరూపులై వేంకటా చలంపై విహరిస్తుండగా, శివుని తేజస్సు పార్వతీమాత ధరించి ఆతేజస్సు యొక్క వేడిని తట్టుకో లేక, అగ్నిహోత్రునికి భరించమని ఇస్తుంది. మొదట అహంకరించి శివుని తేజస్సు భరించగలనని అనుకొని తీరా అగ్నిదేవుడు కూడా ఆతేజస్సును భరించలేక పోగా, వాయుదేవుడు ప్రార్థింపగా

ఆయన్ని తీసుకోమని శివపార్వ తులు తెలుపుతారు. వాయుదేవు డు వేయి దివ్య సంవత్సరాలు ఆ తేజస్సును భరించి సమయమొచ్చి న వెంటనే, అంజనీదేవి పుత్ర సంతానార్ధమై అంజనాద్రిపై  తపము చేయుచుండగా, ఆమె చేతిలో శివుని తేజస్సును పండు రూపంలో వాయుదేవుడు వదులు తాడు. వెంటనే ఆమే ఆ పండుతిని గర్భం ధరిస్తుంది. హనుమంతునికి జన్మనిస్తుంది. ఆ శివుని తేజస్సు, పార్వతి, అగ్ని దేవుడు, వాయు దేవుడు ధరించిన కారణంగా హను మంతుని పార్వతీ గర్భ సంభూత, ఆగ్ని పూత, వాయుపూత అను నామములు వచ్చాయి.

481. హనుమంతుడు పుట్టిన నక్షత్రం ఏమిటి? హనుమంతుడు పుట్టిన తిథి, మాసం ఏమిటి?

◆ పూర్వాబాధ్ర నక్షత్రం, వైశాఖ మాసం, కృష్ణపక్షం, దశమీ తిథి, శనివారం హనుమంతుడు జన్మించాడు.

482. హనుమంతుడు పుట్టిన ఎన్నో రోజు సూర్యుడిని తినాలని సూర్యమండలం వైపు ప్రయాణించాడు?

◆ హనుమంతుడు దశమి నాడు జన్మించిన తదుపరి 5వరోజున అంటే అమావాశ్య రోజున - (ఆరోజు సూర్యగ్రహణ పర్వదినం) ఉదయించేసూర్యడిని పండు అనుకొని పట్టి తినాలని ఆకాశం లోకి ఎగురుతాడు.

483. హనుమంతుడు పుట్టగానే అయన పాదముల పైన ఉన్న రేకలు ఏమిటి?

◆ హనుమంతుడు సాక్షాత్తు భగవత్స్వరూపుడు, ఆయన అరికాళ్ళలో శంఖం, చక్రం, ధ్వజం, తామరపువ్వు వంటి దివ్య చిహ్నలతో పుట్టాడు. వీటితో పాటు  బంగారు యజ్ఞో పవీతం, స్వర్ణ కటిసూత్రం, కౌపీనం, మెడలో స్పటికమాల, కాళ్ళకి గజ్జెలు, పెద్దతోక కలిగి, శరీరమంతా ఆకుపచ్చటిరంగులో గల వెంట్రుకలు కలిగి, కళ్ళుమాత్రం గోరోచనం రంగులో మెరుస్తూ వున్నా యట ఆయన పుట్టినపుడు.

484. హనుమ త్సదృశం దైవం - నాస్తి నాస్త్యేవ భూతలే॥

అనేనైవ ప్రమాణేన - జయసిద్ధికరం పరమ్॥

- శ్రీ పరాశర సంహిత

హనుమంతుడి ఒక్కడిని పూజించుటవలన అందరు దేవతలను పూజించినట్లే అని ఎందుకు అంటారు?

◆ హనుమంతుడు రుద్రవీర్య సంభూతుడు, ఆయనపుట్టక మునుపే సకల దేవతలు తమ తమ తేజస్సును రుద్రునిలో వుంచారు. రుద్రుడు పార్వతీమాత గర్భంలో వుంచగా, ఆమెనుంచి అగ్ని, అగ్ని నుండి వాయు దేవుడు, వాయుదేవుడు రుద్రతేజస్సును సుపుత్రసంతానంకోసం తపస్సు చేస్తున్న అంజనాదేవి చేతిలో పండురూపంలో వేస్తాడు. అందువలన ఆంజనేయుడు సకల దేవతా స్వరూపుడు, ఆదిపరాశక్తి ఆయన తోకలో వుంటుంది. ఆయన త్రిమూర్త్యాత్మకుడు. బ్రహ్మజ్ఞానులలో శ్రేష్టుడు. పుట్టుకతోనే ఆయన విష్ణుభక్తితో పుట్టాడు. ఒక్క హనుమంతుని పూజచేస్తే, ఆ పూజ సర్వదేవీ దేవతలకు చెందుతుంది ఎందు కంటే ఆయన పైన చెప్పినట్లు-  సకల దేవతా స్వరూపుడు కాబట్టి.

485. సోమదత్తుడు ఎవరు? సోమదత్తుని భార్య పేరు ఏమిటి? (శ్రీ పరాశర సంహిత)

◆ సోమదత్తుడు మహిస్మతి పురం కి మహారాజు. చంద్రవంశము నుండి ఆవిర్భవించినవాడు, హనుమంతుని భక్తుడు. సోమదత్తుని భార్య పేరు దేవకి.

486. ఈ క్రింది వాటిలో హనుమంతునికి అత్యంత ప్రీతికరమైనది ఏది? వాటి అర్థం ఏమిటి?

అ) సింధూరం ఆ) సింధురం ఇ) సిందూరం

◆ సమాధానం ఇ

సిందూరం – అనగా  ఒకవిధమైన ఎఱుపు రంగులో  ఉన్న కుంకుమ.

అమ్మవారి లలితా సహస్రం లో కూడా ""సిందూరరుణ విగ్రహాం"... అనే ధ్యాన శ్లోకముతో మొదలవుతుంది.

హనుమంతునికి ఇష్టమైనది సిందూరం .

సింధూరం

అన్న పదానికి అర్థం లేదు.

సింధురం అంటే ఏనుగు

487. హనుమంతుడి వాలమునకు (తోక) చేసే పూజ పేరు ఏంటి?

◆ వాలపూజ

488. హనుమంతుడి వాహనం ఏమిటి?

◆ ఒంటె

489. అష్టసిద్ధి నవనిధికే దాతా అని హనుమంతుడ్ని ఆశర్వదించింది ఎవరు?

◆ సీతాదేవి

490. భీమునకు, హనుమంతుడు తన విరాట్ స్వరూపాన్ని ఎక్కడ (ఏ ప్రదేశములో) చూపించాడు?

◆ భీముడు సౌగంధిక పుష్పములు తేవడానికై వెళ్ళుచూ గంధమాధన పర్వతం చేరుకుంటాడు. అచ్చట హనుమంతుడు వృద్ధవానర రూపంలో భీమునకు దర్శనమిచ్చి పరీక్షించి భీమునికోరిక మీరకు తన విరాట్ స్వరూపాన్ని చూపించాడు.

491. హనుమంతుడు తన విరాట్ స్వరూపాన్ని శ్రీమద్రామాయణం లో ఎవరి ఎవరికి చూపించారు?

◆ 1. సీతాన్వేషన కోసం దక్షిణ దిక్కుకు వచ్చిన వానరులకు, హనుమంతుడు తన విరాట్ స్వరూపం చుపించాడు.(సముద్ర లంగాననికి ముందు)

2. సీతదేవికి (లంకలో)

492. హనుమంతుడి భక్తుల జోలికి శనైశ్చరుడు రాడు అని అంటారు ఎందుకు?

◆ శనైశ్చరుడు హనుమంతుని చేతిలో రెండు సార్లు గర్వ భంగం పొంది, ఇక హనుమంతుడి జోలికి మరియు హనుమంతుడి భక్తుల జోలికి రాను అని చెపుతాడు. (ముఖ్యముగా శనివారం నాడు హనుమంతునికి సిందూర పూజ చేసిన వారిని అనుగ్రహిస్తానని శనైశ్చరుడు చెప్పాడు).

493. హనుమంతుడు, పాతాళ లోకం లో ఎవరిని హతమార్చి, రామలక్ష్మణులకు కనపడెను? (శ్రీ పరాశర సంహిత)

◆ హనుమంతుడు మైరావణుని చంపి రామ లక్ష్మణులకు కనపడెను.

494. హనుమంతుడు, మైనాకుడు ఇచ్చిన ఆతిథ్యం స్వీకరించనప్పటికీ, ఆతిథ్యం ఇవ్వడానికి ఆహ్వానించిన కారణం చేత మైనాకునికి కలిగిన ఫలితం ఏమిటి? (శ్రీమద్రామాయణం)

◆ ఇంద్రుడి అభయం

495. హనుమంతుడిని భవిష్యత్ బ్రహ్మ గా ఆశీర్వదించింది ఎవరు? (శ్రీ పరాశర సంహితా)

◆ శ్రీరాముడు

496 . హనుమంతుడికి అక్షహంత్రే అన్న నామం ఎందుకు సార్ధకం అయినది. (శ్రీ ఆంజనేయ అష్టోత్తర శత నామా వళి)

◆ అక్షయకుమారుని వదించడం వలన హనుమంతునికి అక్షహంత్రే నమః అన్నా నామము సార్ధకం అయినది.

497. హనుమంతుడికి మనోజవాయ అన్న నామం ఎందుకు సార్ధకం అయినది. (శ్రీ ఆంజనేయ అష్టోత్తర శత నామా వళి)

◆ మనస్సు కంటె వేగంగా, వాయు సమానంగా ప్రయాణం చేస్తాడు కాబట్టి హనుమంతుని మనోజవాయనమః అన్నారు.

498. సముద్రమును దాటే శక్తి హనుమంతునికి మాత్రమే ఉందని, తన జన్మ వృత్తాన్తాన్ని ఎవరు గుర్తుకు చేస్తారు ?(శ్రీమద్రామాయణం)

◆ జాంబవంతుడు

499. ఇప్పటికీ హనుమంతుడు గంధమాధన పర్వతం దగ్గర ఉంటూ రామజపం చేస్తుంటారని అంటారు. ఈ పర్వతము ఎక్కడ ఉన్నది. అధిదేవత ఎవరు?

◆ బద్రీనాథ్ లో ఉన్నది,

గంధమాధనుడు

500. ఏదైనా భయంకరమైన చెడు కలలు వస్తే సుందరాకాండము లోని ఏ ఘట్టాన్ని పారాయణము లేదా శ్రవణం చేస్తే ఆ దోషాలు తొలగుతాయి అని శాస్త్రము?

◆ త్రిజటా స్వప్న వృత్తాంతం.

http://srivaddipartipadmakar.org/